తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 138 పేజీలు : 10+4 వెల : 8.00




NO TOBACCO NICOTINE www.panbahar.in

CHEWING OF PAN MASALA IS INJURIOUS TO HEALTH. NOT FOR MINORS

## గ్రీన్ యాపిల్ అవార్డు

≫ గ్రీన్ యాపిల్ అవార్డులను ప్రధానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్‌కుమార్ అవార్డులు స్వీకరించారు. దేశంలోని పలు నిర్మాణాలు ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకోవడం ఇదే తొలిసారి. కాగా, ఒక్క తెలంగాణలోనే ఐదు విభాగాల్లో అవార్డులు తెలంగాణకు దక్కిన మరో ఘనతా చెప్పుకోవచ్చు. అవార్డులు రావడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. 9 ఏళ్లచరిత్ర గల రాష్ట్రం అతితక్కువ కాలంలోనేఇంతటి ఘనతను సాధించడం పట్ల సిఎంకెసిఆర్ హర్షంవ్యక్తం చేశారు.

## రూ.5.27 లక్షల కోట్లు

≫ సదుపాయాలు కల్పినకు కేంద్రం రూ.2250 కోట్లు ఇచ్చిందని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు రాష్ట్రాల వాటా 32 శాతం మాత్రమే ఉండేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పన్నుల వాటాను 32 నుంచి 42 శాతానికి పెంచినట్లు వివరించారు. బస్తీ దవాఖానాల కోసం తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు రూ.902 కోట్లు, 2014 నుంచి పన్నుల వాటా రూపంలో తెలంగాణకు అందిన మొత్తం రూ.1.60లక్షల కోట్లు అని వివరించారు. నేషనల్ హెల్త్‌మిషన్ ద్వారా కేంద్రం...తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు రూ.6,438కోట్లు, కరోనా టైంలో అత్యవసర ఎమర్జెన్సీ రెస్పాన్స్ ప్యాకేజీ కింద తెలంగాణకు రూ.685కోట్లు, రాష్ట్రంలో 7.8కోట్ల కరోనా డోసులు ఉచితంగా కేంద్రం ఇచ్చిందని, ఇందుకోసం కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన నిధులు రూ.1800కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు. రీజనల్ రింగ్ రోడ్డు కోసం రూ.21,201 కోట్లు కేంద్రం కేటాయించిందని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం రూ.715కోట్లు, చర్లపల్లి టర్మినల్ అభివృద్ధి కోసం రూ.221కోట్లు, ఎంఎంటిఎస్ సెకండ్‌ఫేస్ కోసం కేంద్రం రూ.1153కోట్లు ఖర్చు చేసినట్లు కిషన్‌రెడ్డి వివరించారు.

## టెక్నాలజీతోనే మనుగడ

≫ సమస్యలు ఉన్నాయని,వాటిని మనం దూరంగా పెట్టలేమని, వాటిని నిలువరించే ప్రయత్నం చేసినా అది ఫలించదన్నారు. బయోటెక్నాలజీని తాను ప్రమోట్ చేసినప్పుడు కూడా అనేక ప్రశ్నలు వేశారని, కానీ నాడు దాన్ని ప్రమోట్ చేయడం వల్లనే కోవిడ్‌కు వ్యాక్సిన్ తీసుకురాగలిగా రన్నారు. నేను విజనరీగా ఉండటం వల్ల సమాజానికి మంచి జరుగుతుందని, కానీ నన్ను అప్పుడు అర్థం చేసుకోక పోవడం వల్ల రాజకీయంగా నష్టం జరిగిందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) జిల్లా R&B కార్యాలయం, సూర్యాపేట జిల్లా ఇ-ప్రొక్యూర్‌మెంట్ నిట్ నం. 07/DB/PA to EE/SRPT/2023-24, తేది: 14.06.2023
1) సూర్యాపేట జిల్లాలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద 1 సంఖ్య పనులకు మొత్తం అంచనా కాంట్రాక్ట్ విలువ సుమారు రూ.16.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి.
2) టెండరుదారులు బిడ్ డాక్యుమెంట్లు ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నుండి 16.06.2023 మ.3.00 గం. ఆపైన 23.06.2023 మ.3.00 గం. వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. బిడ్స్ స్వీకరణకు చివరి తేది 23.06.2023న మ.3.30 గం.వరకు లేదా ముందుగా. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిల్లా (R&B) కార్యాలయం, సూర్యాపేట డివిజన్
PR.No.731-DP/CL/Advt/1/2023-24, తేది: 17.06.2023



శనివారం దుండిగల్‌లో ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో సైనికులకు అవార్డులు అందజేస్తున్న రాష్ట్రపతి ముర్ము




సైనికుల పెరేడ్ దృశ్యం

# మన వాయుసేన 'తేజో'మయం

≫ ప్రధానం చేశారు. 39 మంది మహిళలుతో ఇండియన్ నేవి, కోస్ట్‌గార్డ్, వియాత్నం ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన అధికారులు పరడ్‌లో పాలు పంచుకున్నారు. అంతకు ముందు ఫ్లైయింగ్ ఆఫీసర్ నితేష్ జజాకర్‌నాయకత్వంలో జరిగిన పరడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరడ్‌కు విశిష్ట అతిథిగా విచ్చేసిన రాష్ట్రపతి యువ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. భవిష్యత్తు సవాళ్లను ముందుగానే అంచనా వేయడం తద్వారా అందుకు తగిన విధంగా సిద్దంగా ఉండడం రక్షణ దళాలకుఅవసరమని స్పష్టం చేశారు. యువఅధికారులుగా దేశంతో పాటుగా వాయుసేన గౌరవ ప్రతిష్టలకు భంగం కలగనీయకుండా నడుచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వాయుసేన ఆధునికదిశగా వేగంగాఅడుగులు వేస్తోందని తెలిపారు. రాఫెల్, చినూక్, అపాచి, ఎల్‌సిహెచ్, తేజస్‌లు అందుబాటులోకి రావడం ఇందుకు నిదర్శనమని చెప్పారు. రక్షణ పరికరాలు కోసం విదేశాలుపై ఆధారపడే విధానాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో బాగంగా స్థానికంగా లభ్యం అవుతున్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మానవీయ సహాయంలో ఐఎఎఫ్ నిర్వహిస్తున్న పాత్రను ఆమె కొనియాడారు. టర్కీ, సిరియా భూకంపాలుతో పాటుగా ఉక్రెయిన్ నుంచి పౌరులను స్వదేశానికితరలించడంలో చూపినచొరవ ప్రశంసనీయమన్నారు. 211 కోర్సులో ఉత్తముడిగా నిలిచిన ఫ్లైయింగ్ ఆఫీసర్ నీతేష్ జాకర్ ప్రెసిడెంట్ ఫ్లాగ్‌ను, ఎయిర్ స్టాఫ్ స్వోర్డ్ ఆఫ్ హానర్‌ను ఫ్లైయింగ్ ఆఫీసర్ మనీష్ యాదవ్ అందుకున్నారు.

**ఆకట్టుకున్న వాయు విన్యాసాలు**

గ్రాడ్యుయేషన్ పరడ్ సందర్భంగా నిర్వహించిన వాయు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆకాశగంగ పారాట్రూపర్లు, ఎయిర్ వారియర్స్ డ్రిల్, సారంగ్ హెలికాప్టర్‌లు, సూర్యకిరణ్‌లు ఆఖరిగా సుఖోయ్ 30 ఎంకెఐ విన్యాసాలు అబ్బురపరిచాయి. చేతక్, పిలాటిస్, కిరణ్ విమానాలు ఫ్లైపాస్ట్‌ను నిర్వహించడం జరిగింది. 30 మంది సభ్యులు బృందంతో కూడిన ఎయిర్ వారియర్స్ 303 రైఫిల్‌తో చేసిన విన్యాసాలు ఆకట్టకున్నాయి. ప్రపంచంలోనే మొట్టమొదటి హెలికాప్టర్ డిస్‌ప్లే టీమ్‌గా పేరు ప్రఖ్యాతి గాంచిన సారంగ్ టీమ్ తన ప్రత్యేకతను చాటుకుంది. వాయుసేన కీర్తి ప్రతిష్టలకు నిలువుటద్దంలా నిలిచే సూర్యకిరణ్ ఎయిర్ డిస్‌ప్లే టీమ్ సంభ్రమాశ్చర్యాలకు సాక్ష్యంగా నిలిచింది. వింగ్ కమాండర్ కార్తీక్ నేతృత్వంలో 9 సూర్యకిరణ్‌లు ఆకాశంలో అద్బుతాలనే సృష్టించాయి. యాంకీ, డైమండ్, పెరలల్ క్రాస్‌లుతో పాటుగా ఆకాశంలో హృదయాకారాన్ని సృష్టించాయి. ఆఖరిగా భారతీయ వాయుసేనలో బాహుబలిగా అతి శక్తివంతమైన యుద్ద విమానంగా పిలిచే సుఖోయ్ 30 ఎంకెఐ తన రాజ ఠీవిని ప్రదర్శించింది. ఆధునిక సాంకేతికతకు యుద్దతంత్ర దిశను నిమిషాలులోనే మార్చే సుఖోయ్ గర్జన గ్రాడ్యుయేషన్ పరడ్‌కు హాజరైన ప్రతి ఒక్కరు చూడగలిగారు. వింగ్ కమాండర్ అతుల్ యాంకీ సుఖోయ్ ద్వారా నిర్వహించిన ప్రదర్శన హైలెట్‌గా చెప్పుకోవచ్చు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసాయ్ సౌందర రాజన్, మంత్రి సత్యవతి రాథోడ్, ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి, ట్రైనింగ్ కమాండ్ చీఫ్‌తో పాటుగా దుండిగల్ అకాడమి కమాండెంట్ ఎయిర్ మార్షల్ చంద్రశేఖర్ త్రివిధ దళాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జగన్నాథపురం సర్పంచ్‌కు జాతీయ జల అవార్డు

≫ పంచాయతీ సెక్రటరీ కలిసి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఉత్తమ జిల్లాల కేటగిరిలో ఆదిలాబాద్ జిల్లా మూడో స్థానంలో నిలిచింది. ఆ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అవార్డు అందుకున్నారు.
ఉత్తమ సంస్థల విభాగంలో హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం రెండో స్థానం దక్కించుకున్నది. యూనివర్సిటీ యాజమాన్యం కూడా ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ప్రశంసా పత్రం,ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేశారు. జల వనరులు,నదుల అభివృద్ధి,గంగా పునరుజ్జీవన శాఖ ఆధ్వర్యంలో 2018 నుంచి జల,నీటి వనరుల నిర్వహణ అవార్డులను అందజేస్తున్నారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:17/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 183295
2nd Prize Rs.7000/- 09104
3rd Prize Rs.3500/-
07574 12134 23431 29354 31701
50195 61623 69374 81760 84731
4th Prize Rs.200/-
0839 1646 2007 2166 3526 3728 6499
7275 9508 9625
5th Prize Rs.100/-
0653 0672 1789 2284 2317 2890 7604
8544 9605 9744
6th Prize Rs.50/-
0031 1146 2138 4096 5621 6889 9094
0100 1160 2242 4175 5676 7130 9267
0210 1303 2464 4372 5792 7215 9324
0212 1320 2576 4403 5817 7403 9450
0247 1562 2604 4459 5848 7977 9656
0304 1607 2656 4540 5878 8009 9787
0348 1621 2719 4648 5955 8344 9822
0367 1678 2870 4716 5977 8376 9841
0572 1680 2888 4756 6221 8390 9967
0580 1743 3316 5023 6261 8443 9990
0764 1746 3363 5192 6381 8786
0856 1752 3668 5379 6401 8989
0995 1861 3809 5438 6494 9030
1085 2016 3916 5511 6558 9035
1087 2085 4081 5572 6655 9062

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 149824
2nd Prize Rs.7000/- 49399
3rd Prize Rs.3500/-
04205 14612 17228 20450 67401
68436 81390 91214 94117 95012
4th Prize Rs.200/-
3388 4861 5257 5457 6184 6597 6958
8067 8214 9909
5th Prize Rs.100/-
0014 1384 2396 3308 4436 5324 7163
7290 7346 8489
6th Prize Rs.50/-
0061 1443 2686 4335 5827 7256 8862
0181 1446 2807 4423 5842 7264 8873
0307 1462 2908 4505 5850 7340 9134
0342 1533 3191 4588 6034 7407 9352
0380 1749 3224 4942 6198 7409 9353
0550 1770 3328 4974 6267 7572 9580
0606 2007 3350 5185 6310 7686 9583
0652 2047 3392 5522 6369 7719 9900
0673 2080 3468 5561 6498 7721 9968
0739 2125 3659 5572 6566 7764 9995
0837 2367 3749 5591 6649 7939
0974 2498 3858 5612 6714 8042
1093 2514 3918 5685 6773 8337
1128 2532 3923 5713 7086 8586
1315 2578 4254 5793 7114 8676

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:17/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 588683
2nd Prize Rs.7000/- 91133
3rd Prize Rs.3500/-
11468 28039 54728 59326 59728
65195 89396 93225 94602 96963
4th Prize Rs.200/-
0453 0697 0994 1392 1599 1920 3483
5917 7324 9186
5th Prize Rs.100/-
0466 0848 1603 2525 3120 3704 5048
5676 6261 7101
6th Prize Rs.50/-
0320 2804 3869 4535 6136 7632 8941
0414 2814 3875 4607 6244 7636 9070
0489 2867 3888 4618 6420 7776 9333
0537 2906 3980 4787 6471 7928 9381
0761 2940 3992 4904 6939 7965 9440
0782 2951 4097 4948 6955 7969 9485
1046 2974 4202 4977 6996 8037 9669
1370 3210 4245 5036 7207 8241 9852
1594 3319 4272 5260 7335 8387 9883
1794 3386 4286 5339 7512 8474 9899
1836 3427 4287 5512 7534 8486
1861 3671 4305 5622 7579 8534
1897 3787 4362 5811 7587 8741
2611 3825 4405 5997 7615 8749
2662 3867 4474 6077 7627 8853

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 178372
2nd Prize Rs.7000/- 31257
3rd Prize Rs.3500/-
13963 29831 36762 42951 49011
50503 70596 76235 82093 85738
4th Prize Rs.200/-
0111 1148 1434 1625 3086 5203 5959
6897 6973 8621
5th Prize Rs.100/-
1113 1602 2211 4606 4640 5343 5579
6450 7663 8443
6th Prize Rs.50/-
0143 1964 3917 4970 6296 8076 9251
0339 2169 3999 5021 6306 8307 9253
0531 2195 4060 5256 6321 8463 9310
0639 2276 4156 5380 6323 8589 9330
0709 2558 4244 5485 6705 8594 9699
0847 2753 4286 5610 6916 8640 9759
1117 2839 4287 5639 7136 8649 9846
1194 3027 4290 5658 7147 8658 9904
1213 3037 4335 5776 7342 8669 9918
1449 3313 4413 5792 7365 8850 9926
1490 3482 4654 6115 7503 8868
1537 3592 4716 6156 7967 8989
1621 3713 4725 6184 7974 9015
1698 3788 4726 6214 8011 9056
1720 3793 4749 6240 8065 9181

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:17/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 368159
2nd Prize Rs.7000/- 98218
3rd Prize Rs.3500/-
30856 33566 40791 58093 62309
65914 76743 79136 87166 97397
4th Prize Rs.200/-
1736 2432 2516 3003 3670 4543 5895
6210 6636 9620
5th Prize Rs.100/-
3574 4553 5594 5716 6494 6618 8694
8966 9652 9761
6th Prize Rs.50/-
0008 1705 2924 4637 5781 7359 9089
0046 1942 3069 4726 5870 7611 9096
0242 1979 3120 4737 5875 7853 9124
0628 2088 3147 4785 6088 8060 9152
0671 2089 3221 4850 6192 8114 9284
0683 2140 3451 4893 6301 8253 9485
0827 2265 3524 4896 6318 8463 9521
1026 2352 3570 5013 6581 8543 9567
1079 2454 3619 5136 6601 8566 9869
1162 2498 3746 5233 6611 8684 9924
1359 2663 4069 5306 6971 8719
1457 2669 4171 5628 6972 8793
1477 2717 4289 5696 7196 8817
1492 2719 4424 5699 7242 8948
1604 2726 4617 5712 7344 9068

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 432967
2nd Prize Rs.7000/- 72538
3rd Prize Rs.3500/-
06516 15576 16942 20453 33098
54446 64283 69118 70666 71096
4th Prize Rs.200/-
0547 0918 2195 2527 4261 4874 5090
5409 7675 9990
5th Prize Rs.100/-
0690 0738 1849 3456 4079 4248 5042
6621 8224 8602
6th Prize Rs.50/-
0029 1634 3021 4640 5775 7684 9237
0059 1727 3257 4684 5922 7707 9428
0073 1734 3603 4734 6116 7945 9513
0336 1861 3640 4794 6204 7970 9539
0388 1929 3648 4818 6216 7975 9598
0457 2191 3707 4838 6220 8001 9763
0649 2201 3730 4882 6334 8150 9773
0878 2382 3739 4914 6389 8174 9815
1120 2470 3754 4988 6637 8373 9824
1145 2472 4014 5057 6773 8451 9976
1289 2475 4131 5228 6838 8533
1300 2622 4265 5326 7130 8687
1387 2653 4373 5492 7242 8732
1578 2720 4382 5506 7255 8870
1585 3009 4562 5586 7543 8907

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:17/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 728437
2nd Prize Rs.7000/- 44954
3rd Prize Rs.3500/-
03406 12881 17692 17825 20617
26802 29406 83949 86169 94607
4th Prize Rs.200/-
1459 2300 2623 3110 4353 5914 6641
7395 9493 9815
5th Prize Rs.100/-
0110 0137 1219 1909 4341 5375 5405
6347 7879 8064
6th Prize Rs.50/-
0062 1067 2511 3900 5364 7409 8709
0095 1379 2599 4081 5442 7413 8711
0113 1395 2608 4234 5611 7427 9058
0196 1506 2772 4288 6047 7434 9083
0205 1660 2842 4600 6202 7628 9250
0285 1771 2948 4754 6358 7637 9310
0388 1924 2965 4841 6517 7738 9390
0429 2042 2980 4926 6647 7819 9549
0456 2046 2999 4950 6784 7834 9937
0505 2063 3111 5175 6840 8132 9944
0567 2193 3199 5192 6852 8181
0608 2203 3418 5246 6876 8235
0695 2298 3429 5260 7132 8361
0900 2311 3458 5301 7189 8670
0966 2473 3832 5342 7280 8697

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 234610
2nd Prize Rs.7000/- 42693
3rd Prize Rs.3500/-
01094 29346 32825 33324 35221
66492 73154 76721 82094 82191
4th Prize Rs.200/-
0323 0644 0846 0943 3234 6410 7039
8083 8095 8610
5th Prize Rs.100/-
1238 1827 2801 3105 4405 4792 5334
7181 8570 9998
6th Prize Rs.50/-
0083 1327 2458 4490 5739 7339 9334
0243 1475 2468 4520 5797 7365 9412
0288 1485 2552 4556 5902 7440 9424
0297 1607 2579 4643 6151 7465 9502
0310 1610 2800 4771 6183 7557 9525
0360 1674 2895 4817 6359 7631 9573
0547 1726 3371 4956 6412 7650 9602
0710 1916 3448 4977 6418 7849 9611
0745 1942 3473 5030 6480 7925 9615
0786 2028 3727 5045 6568 8252 9673
0849 2049 3841 5203 6793 8443
0974 2257 4093 5255 6950 8897
1144 2312 4187 5464 7030 8921
1251 2393 4190 5556 7222 9039
1256 2399 4384 5560 7315 9168

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:17/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 167534
2nd Prize Rs.7000/- 59827
3rd Prize Rs.3500/-
14755 31402 40086 58697 79411
84313 84618 87797 89379 93698
4th Prize Rs.200/-
0403 1116 1895 2522 4595 4771 7331
7892 9649 9892
5th Prize Rs.100/-
2216 3344 4221 5465 5511 6598 7956
8172 8317 9850
6th Prize Rs.50/-
0050 1668 2964 4668 6047 7530 9437
0085 1723 3155 4687 6075 7559 9461
0316 1791 3245 4810 6168 7590 9697
0424 1818 3744 4815 6210 7933 9706
0515 1854 3793 4817 6389 8124 9712
0554 1915 3911 4833 6443 8164 9745
0635 1932 4049 4850 6568 8388 9802
0732 1948 4104 4895 6748 8764 9822
0860 1954 4451 5479 6946 8884 9933
1271 1960 4512 5565 7189 8909 9941
1281 2321 4525 5839 7294 8938
1322 2550 4541 5935 7304 8964
1403 2610 4582 5936 7436 8977
1559 2741 4623 5963 7481 9314
1633 2791 4665 5967 7516 9371

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 956784
2nd Prize Rs.7000/- 43689
3rd Prize Rs.3500/-
09353 33634 40404 61802 61884
71053 74329 76542 90368 98420
4th Prize Rs.200/-
2560 2575 4012 4452 4809 5100 5167
5667 9355 9990
5th Prize Rs.100/-
0617 2406 2656 3312 4229 4399 4450
5235 8435 8603
6th Prize Rs.50/-
0019 1353 3230 4501 6041 7092 9013
0156 1419 3398 4519 6065 7179 9219
0180 1636 3469 4680 6097 7270 9324
0278 1686 3486 4744 6172 7668 9423
0328 1888 3512 4760 6248 7739 9497
0600 2145 3543 4898 6260 7893 9511
0638 2224 3594 5014 6263 7993 9544
0716 2389 3660 5433 6308 8117 9749
0860 2450 3990 5580 6328 8353 9786
0926 2692 4020 5585 6359 8579 9805
0932 2772 4116 5590 6458 8625
1082 2788 4132 5658 6656 8639
1091 2815 4156 5788 6897 8741
1233 2834 4183 5869 7022 8917
1346 3029 4226 6034 7041 8977

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:17/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 735709
2nd Prize Rs.7000/- 68117
3rd Prize Rs.3500/-
13351 24942 35499 46574 57490
68537 68959 79748 81334 92402
4th Prize Rs.200/-
0064 0140 0544 2098 5601 7286 7422
8424 8487 9363
5th Prize Rs.100/-
0321 2577 2982 3085 3262 4228 5574
7584 7764 9100
6th Prize Rs.50/-
0006 1004 2172 4141 6109 7836 9104
0070 1007 2279 4529 6205 7909 9410
0080 1101 2565 4615 6269 7985 9444
0087 1177 2584 4697 6359 8016 9497
0408 1192 3182 4769 6433 8056 9554
0411 1285 3265 4884 6468 8118 9660
0431 1522 3357 4901 6535 8338 9701
0515 1559 3596 5003 6928 8482 9750
0642 1655 3760 5036 7163 8709 9879
0791 1656 3863 5184 7174 8743 9990
0802 1719 3914 5284 7436 8822
0818 1738 3993 5696 7504 8862
0819 1764 4010 5759 7538 8922
0887 1844 4066 5889 7719 8950
0910 1974 4096 6098 7743 9067

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 612288
2nd Prize Rs.7000/- 45338
3rd Prize Rs.3500/-
12722 23646 34810 45790 56925
67332 67966 78774 89230 91448
4th Prize Rs.200/-
1398 1940 4759 5238 7330 8066 8731
8796 8880 9891
5th Prize Rs.100/-
0256 1603 2668 5154 6771 6965 8060
8491 9312 9629
6th Prize Rs.50/-
0004 1807 3069 5285 6680 8546 9190
0331 1942 3383 5422 6748 8568 9229
0392 1948 3437 5453 6812 8586 9332
0398 1966 3704 5554 6907 8666 9372
0401 2105 3786 5596 6993 8677 9472
0521 2140 3787 5785 7089 8827 9515
0636 2284 3993 5806 7196 8904 9709
0659 2308 4160 5890 7565 8953 9790
0693 2476 4372 5914 7764 8965 9862
0972 2520 4431 6080 7828 8985 9974
1007 2673 4587 6235 7847 8986
1157 2714 4630 6390 8159 8990
1362 2782 4742 6417 8247 9037
1567 2884 5040 6435 8259 9061
1803 2971 5160 6530 8316 9152

## ఎసిబి వలలో తెలంగాణ వర్సిటీ విసి

≫ అధికారులను పాలక మండలి అనుమతించకుండా వుండేది. ఈ క్రమంలో రెండు వర్గాలను సముదాయించేందుకు ఉన్నతవిద్య శాఖ ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకుండా పోయాయి. దీంతో ఈ వర్సిటీలో ఏం జరుగుతుందనే దానిపై విచారణకు సర్కారు విజిలెన్స్ విభాగానికి ఆదేశించింది. విజిలెన్స్ విభాగం జరిపిన విచారణలో వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ గుప్తా అవకతవకలకు పాల్పడినట్లు తేలడంతో ఆయనపై చర్యలకు సర్కారు రంగం సిద్ధం చేస్తున్న తరుణంలో శనివారం ఉదయం వైస్ ఛాన్స్‌లర్ అనూహ్యంగా తన ఇంట్లోనే లంచం తీసుకుని ఎసిబి అధికారులకు దొరికిపోయారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో వున్న శ్రీ షిరిడి సాయి ఎడ్యుకేషనల్ సొసైటీకి డిగ్రీ పరీక్షల కోసం పరీక్షా కేంద్రం కేటాయించేందుకు తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ గుప్తా ఏకంగా 50 వేల రూపాయలు లంచం అడిగారు. వాస్తవానికి గతంలో ఈ సంస్థకు పరీక్ష కేంద్రం వుండేది. అయితే తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ గుప్తా దానిని ఏడాది క్రితం దానిని రద్దు చేశా రు. దీనిపై సదరు సంస్థ నిర్వాహకుడు దాసరి శంకర్ వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ గుప్తాను కలిసి తమ సంస్థకు మళ్లీ పరీక్షా కేం ద్రాన్ని మంజూరు చేయాలని కోరగా అం దుకు మొదట ససేమిరా అన్న విసి ఆ తరువాత 50 వేల రూపాయలు ఇస్తే మంజూరు చేస్తానని చెప్పారు. దీంతో శ్రీ షిరిడి సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకుడు దాసరి శంకర్ ఈ విషయమై ఎసిబి అధికారులకు నేరుగా ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన ఎసిబి అధికారులు శనివారం ఉదయం పది గంటల 40 నిమిషాల ప్రాంతంలో తార్నాకలోని కిమ్‌తీ కాలనీలో వున్న వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ గుప్తా ఇంటి వద్ద కాపుకాశారు. ముందుగా అనుకున్న దాని ప్రకారం శ్రీ షిరిడి సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకుడు దాసరి శంకర్ 50 వేల రూపాయలను తీసుకుని వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ గుప్తా ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో రవీ ందర్ గుప్తా ఇంట్లోనే వున్నారు. దాసరి శంకర్ ఇచ్చిన 50 వేల రూపాయల లంచాన్ని రవీందర్ గుప్తా తీసుకుని ఆ డబ్బులను బీరువాలో దాచి పని అవుతుందని భ రోసా ఇచ్చి శంకర్‌ను పంపించాడు. శంకర్ బయటకు వస్తున్న వెంటనే అంటే 10.50 గంటల సమయంలో ఎసిబి అధికారులు ఒక్కసారిగా వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ గు ప్తా ఇంటిపై దాడిచేశారు. ఆయనను అదుపులోకి తీసుకుని, ఇంట్లోని బీరువాను తెరిచి అందులోని 50 వేల రూపాయల లంచం డబ్బులను జప్తు చేశారు. అనంతరం రవీందర్ గుప్తా చేతికి అంటుకున్న రంగును కడిగారు. దీని తరువాత రవీందర్ గుప్తాను ఎసిబి అధికారులు అరెస్టు చేసి ఆయన వద్ద నుంచి దాసరి శంకర్ ఇచ్చిన 50 వేల రూపాయల లంచం డబ్బులను జప్తు చేశారు. ఈ ఘటన తరువాత రవీందర్ గుప్తా ఇంటితో పాటు డిచ్‌పల్లిలోని తెలంగాణ వర్సిటీలో గల ఆయన కార్యాలయం లో ఎసిబి అధికారులు ఏకకాలంలో సోదాలు జరిపి పలు పత్రాలను జప్తు చేశారు. కాగా ఎసిబికి లంచం తీసుకుంటూ దొరికిపోయిన తెలంగాణ వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ గుప్తాపై సర్కారు నిబంధనల మేరకు సస్పెన్షన్ వేటు వేసే వీలుంది. ఈ ఘటనపై ఎసిబి అధికారులు సర్కారుకు శనివారం సాయంత్రం ఓ నివేదిక అందజే శారని సమాచారం. ఈ నివేదిక ఆధారంగా రవీందర్ గుప్తాపై సర్కారు వేటు వేసే వీలుంది.

## టెక్స్‌టైల్ పార్కు దేశంలోనే నం.1

≫ చైర్మన్ అల్లం నారాయణ పాల్గొన్నారు. వరంగల్ ప్రజల చిరకాల స్వప్నం ఆధునిక అంగులాలతో నిర్మించనున్న బస్టాండ్‌కు శంకుస్థాపన చేశారు. ఏఎన్ఎం కళాశాల వద్ద సోషల్‌మీడియా, మీడియా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వరంగల్ ఇన్నర్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.
పూర్వవరంగల్ జిల్లాలో పూర్తి స్థాయిలో గులాబి జెండాను ఎగురవేద్దం ప్రతి రంగంలో అభివృద్ధి సాధించాం 21 రోజుల పాటు ప్రతి రంగంలో ప్రగతి సాధించామనే సత్తాతో దశాబ్ధి ఉత్సవాలు జరుపుతున్నామన్నారు. తెలంగాణలో అతిపెద్ద ఆసుపత్రి 24 అంతస్తుల్లో 2వేల పడకలతో వరంగల్ జిల్లాలో నిర్మాణం చేపడుతున్నామన్నారు. వచ్చే దసరా పండుగ నాటికి ముఖ్యమంత్రిచే ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వాలు ఆలోచించని విధంగా పల్లె దావఖానాలు ఏర్పాటు చేశాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రి నిర్మాణం చేస్తున్నామన్నారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ గిరిజన బిడ్డలను పట్టించుకోలేదన్నారు. మా తండాల్లో మా రాజ్యాం ఉండాలని కోరుకోగానే 3416 తండాలను గ్రామపంచాయతీలుగా చేసి సంబురాలు చేసుకుంటున్నాం అందుకే గర్వంగా సంబురాలు చేసుకుంటున్నాం. 6 శాతం గిరిజర రిజర్వేషన్లను పదిశాతానికి పెంచామన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి మంచినీల్లు అందించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని సగౌరవంగా చెప్పుకుందామన్నారు. మూడు శాతం కంటే తక్కువ జనాభా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి 30 శాతం అవార్డులు సాధించుకున్నామని సంబరాలు చేసుకుంటున్నామన్నారు. విద్యలో 1001 గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో విద్యార్థిపై లక్ష రూపాయలకు పైగా ఏటా ఖర్చు చేశామన్నారు. కడుపు నిండా పేదింటి బిడ్డలకు సన్నబియ్యంతో అన్నంపెట్టి ఉన్నత చదువులు, అందిస్తున్నామన్నారు. అందుకే తెలంగాణబిడ్డలు ఐఐటి లాంటి ఉన్నత చదువుల్లో అధిక ర్యాంకులు సాధిస్తున్నారని చెప్పారు. ఇన్ని సాధించామనే ఘనంగా దశాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్నామని వివరించారు. తలసరి ఆదాయం మూడు లక్షలకు పెరిగిందన్నారు. 12లక్షల మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ అందించామన్నారు. 13లక్షల మందికి కేసిఆర్ కిట్లు అందించామన్నారు. ప్రతి రంగంలో అభివృద్ధి సాధించుకున్నాం. వికలాంగులకు నాలుగు వేల పెన్షన్ అందించామన్నారు. అజాంజాహిమిల్లుపోతే అంతకు మించిన టెక్స్‌టైల్ పార్కును గీసుగొండ మండలంలో ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు.

**బిజెపి కాంగ్రెస్‌పై ఘాటైన విమర్శలు....**

జన్‌ధన్‌ఖాతాలో రూపాయలు 15లక్షలు వేస్తామన్న ప్రధాని ఒక్క రూపాయి కూడా వేయలేదన్నారు. కాజీపేటకు కోచ్‌ఫ్యాక్టరీ బైపాస్ యూనివర్సిటి మామునూరు విమానాశ్రమం ఇస్తామన్న హామీలు నేటికి నెరవేర్చని నాయకులకు బిఆర్ఎస్ పాట్ల మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. అసమర్థ ప్రధాని కేవలం హిందు ముస్లిం మధ్య చిచ్చు పెట్టి పాకిస్థాన్, బంగాదేష్ దేశాల పట్ల దుమ్మెత్తి పోయడం తప్పా రాష్ట్రానికి చేసిన మేలేమి లేదన్నారు. పెద్దనోట్ల రద్దుతో దేశానికి ఒరిగింది ఏమిలేదన్నారు. ఎలాంటి ఆలోచన లేని పార్టీ బిజెపి అని ఆ పార్టీకి బుద్దిచెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాబందుల్లా పీక్కుతున్నారు. కేవలం భూతులు తిట్టడం తప్పా ఏం చేయని కాంగ్రెస్ పార్టీ ఈ 50 ఏండ్లలో ఏం చేసిందో చెప్పాలన్నారు. వరంగల్ జిల్లా శాంతి భద్రతలతో ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని కాంగ్రెస్ పాలనలో రౌడీ రాజ్యం రాజ్యమేలిందన్నారు. రాబోయే రోజుల్లో ఎలాంటి రాజ్యం కావాలో నిర్ణయించుకోవాలని ప్రజలు కోరారు. తొమ్మిదేండ్లు మీ కోసం పనిచేశాం అనేక సంక్షేమ పతకాలు అందుబాటులోకి తెచ్చాం రాబందుల చేతుల్లో రాష్ట్రం పడితో రౌడీ రాజ్యం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపిలు పసునూరి దయాకర్, మాలోతు కవిత, ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, శంకర్‌నాయక్, యాదగిరిరెడ్డి, ఆరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేటర్లు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

18-6-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
అమావాస్య ఉ.08-42; మృగశిర సా.05-15
వర్జ్యం రా.02-15 ల 03-57
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సంతోషంగా గడుస్తుంది. చర్చలు ఫలిస్తాయి. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మిథునం:** ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు. అకస్మిక ధన లాభ సూచన.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** గృహ లాభ సూచనలున్నాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** గృహ రుణాలు మంజూరవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**తుల:** ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి, సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కుంభం:** ఆరోగ్య సలహాలు పాటించండి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి. సమస్యలు పరిష్కారం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఐదుగురిపై 'ఉపా' ఎత్తివేత

≫ డిజిపి అంజనీ కుమార్‌ను శనివారం ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు డిజిపి అంజనీ కుమార్ ఉపా కేసులను ఎత్తి వేయాలని ములుగు జిల్లా ఎస్‌పి గౌస్ ఆలంకు ఆదేశించారు. దీంతో ప్రొఫెసర్ హరగోపాల్ సహా 152 మందిపై కేసులు నమోదవగా వీరితో హరగోపాల్, పద్మజ షా, న్యాయవాది రఘునాథ్, గడ్డం లక్ష్మణ్, గుంటి రవీంద్రలపై ఉపాకేసులు వేశారు. ఇదే విషయాన్ని ములుగు ఎస్‌పి గౌస్ ఆలం శనివారం సాయంత్రం ములుగులో మీడియాకు వెల్లడించారు.
రాష్ట్రంలో సంచలనం రేపిన ఉపా కేసుల వ్యవహారం ఎట్టకేలకు సుఖాంతమయ్యింది. గత ఆగస్టు 19వ తేదీన మావోయిస్టు రాష్ట్ర కమిటీ సమావేశాలు ములుగుజిల్లా తాడ్వాయి మండలం అన్నగూడ.. ఎల్లాపూర్ బీరెల్లి అటవీ ప్రాంతంలో జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు తాడ్వాయి పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ కొంత మంది సిబ్బందితో తనిఖీలు చేశారు. ఉదయం పది గంటల సమయంలో అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశమవుతున్న విషయం తెలుసుకుని లొంగిపోవాలని కోరగా వారు తప్పించుకున్నారు. ఘటనా స్థలంలో పోలీసులు సోదా చేయగా మావోయిస్టు సాహిత్యంతో పాటు తెలంగాణలో ఆ పార్టీకి చెందిన అజెండాకు అనుగుణంగా పనిచేస్తున్న ప్రజా సంఘాలు ప్రొఫెసర్ హరగోపాల్ సహా 152 మంది పేర్లు లభించాయి. వీరంతా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ మెంటర్ పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న ఆదేశాల మేరకు ప్రభుత్వ అధికారులపై దాడులు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం చేయడం, మారుమూల ప్రాంతాలలోని అమాయక గిరిజన, ఆది వాసి యువతను మావోయిస్టు పార్టీలో చేర్పించడానికి కృషి చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో తాడ్వాయి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్ ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో ప్రొఫెసర్ హరగోపాల్ సహా 152 మందిపై ఉపా చట్టం కింద అప్పట్లో కేసులు నమోదు చేశారు. ఉపా చట్టం కింద కేసులునమోదైన వారిలోహైకోర్టు న్యాయవాదులు, విశ్రాంత న్యాయమూర్తి తదితరులు వున్నారు. కాగా ఈ వ్యవహారం మూడు రోజుల క్రితం మీడియాలో రావడంతో సంచలనం రేపింది. దీంతో హరగోపాల్ సహా పలువురు పోలీసుల తీరుపై విమర్శలు గుప్పించారు. ఇదే సమయంలో రాజకీయ పార్టీలు కూడా పోలీసులపై విమర్శలు చేయడంతో సర్కారు స్పందించి కేసుల ఎత్తివేతకు నిర్ణయించింది. దీనిపై సిఎం కెసిఆర్ శనివారం ఉదయం కేసుల ఎత్తివేతకు డిజిపి అంజనీ కుమార్‌కు ఆదేశాలు జారీ చేయగా ఆయన వెంటనే ములుగు ఎస్‌పి గౌస్ ఆలంకు దీనిపై ఆదేశించారు. కాగా ఇదే విషయమై ములుగు జిల్లా ఎస్‌పి గౌస్ ఆలం శనివారం సాయంత్రం ములుగులో మీడియాతో మాట్లాడుతూ సర్కారు ఆదేశాలతో హరగోపాల్, పద్మజ షా, న్యాయవాది రఘునాథ్, గడ్డం లక్ష్మణ్, గుంటి రవీంద్రలపై ఉపా కేసులు వేసినట్లు తెలిపారు. దీనిపై కోర్టులో మెమో దాఖలు చేస్తామని ఆయన వెల్లడించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

భారీ వర్షాలతో అసోం అతలాకుతలం 5లో
ఒడిశా రైలు దుర్ఘటనలో 291కి పెరిగిన మృతులు

epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
18-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 138 పేజీలు : 10+4 వెల : 8.00



ప్రొ. హారగోపాల్ సహా ఐదుగురిపై

## 'ఉపా' ఎత్తివేత

**ములుగు జిల్లా ఎస్పీ ప్రకటన**

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** ములుగు జిల్లా తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో పౌర హక్కుల సంఘం నేత హరగోపాల్ సహా ఐదుగురిపై ములుగు జిల్లా తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో నమోదైన చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద నమోదు చేసిన కేసులను సర్కారు ఎత్తివేసింది. వీరిపై గత ఏడాది ఆగస్టులో నమోదైన కేసుల గురించి రెండు రోజుల క్రితం వెలుగు చూడడం తెలిసిందే. దీనిపై హక్కుల సంఘాలతో పాటు రాజకీయ పార్టీలు కూడా మండిపడడంతో సిఎంకెసిఆర్ స్పందించి ఈకేసులను ఎత్తివేయాలని ≫2

# మన వాయుసేన 'తేజో'మయం



శనివారం దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో సైనికుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

శనివారం దుండిగల్‌లో ఎయిర్ షో విన్యాసాలు

**దేశరక్షణ వ్యవస్థలో కీలకం**

**ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రతిబింబం**

**ఆధునిక దిశగా అడుగులు**

**ప్రశంసించిన రాష్ట్రపతి ముర్ము**

**దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడెమీ గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు ముఖ్యఅతిథిగా హాజరు**

ఆకట్టుకున్న ఎయిర్ షో విన్యాసాలు

**హైదరాబాద్ (అల్వాల్), జూన్ 17 ప్రభాతవార్త:** దేశ రక్షణ ప్రకృతి వైపరిత్యాలు సందర్భంగా భారతీయ వాయుసేన ప్రశంసనీయమైన పాత్రను పోషిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. 1948, 1965, 1971 యుద్ధాలుతో పాటుగా కార్గిల్ సంక్లిష్ట సమయంలో ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఇందుకు నిదర్శనమని కొనియాడారు. పైలట్‌లుగా గ్రౌండ్ డ్యూటీ ఆఫీసర్‌లుగా మహిళలు ఉన్నతమైన సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆధునీకరణ దిశగా అడుగులు వేయాలని ఆత్మనిర్భర్ భారత్‌కు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. శనివారం దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమిలో జరిగిన 197వ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు రాష్ట్రపతి ముఖ్య అతిధిగా విచ్చేసి గౌరవ వందనం స్వీరించారు. శిక్షణలోఉత్తీర్ణులుగా నిలిచిన 211 మంది ఫ్లైయింగ్ ఆఫీసర్‌లకు వింగ్స్‌ను ≫2

ఎసిబి వలలో తెలంగాణ వర్సిటీ

# విసి

రూ. 50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన రవీందర్ గుప్తా

ప్రైవేటు కాలేజీ పరీక్షా కేంద్రం అనుమతిలో విసి చేతివాటం



శనివారం హైదరాబాద్‌లో ఎసిబికి పట్టుబడిన తెలంగాణ వర్సిటీ విసి రవీందర్ గుప్తా

**హైదరాబాద్ (తార్నాక), జూన్ 17, ప్రభాతవార్త:** గత కొంతకాలంగా తరచూ వివాదాల్లో నిలుస్తున్న తెలంగాణ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ దాచేపల్లి రవీందర్ గుప్తా (59) అనూహ్యంగా శనివారం నాడు ఎసిబికి దొరికిపోయారు. ఓ ప్రైవేటు కాలేజికి పరీక్షా కేంద్రం కేటాయించేందుకు 50 వేల రూపాయలు లంచం తీసుకున్న విసిని ఎసిబి అధికారులు హైదరాబాద్‌లోని తార్నాకలో గల ఆయన ఇంట్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో గల తెలంగాణ యూనివర్సిటీకి దాచేపల్లి రవీందర్ గుప్తా రెండేళ్ల క్రితం వైస్ ఛాన్స్‌లర్‌గా నియమితులయ్యారు. అంతకు ముందు ఉస్మానియా యూనివర్సిటీలో భౌతికశాస్త్ర విభాగం ప్రొఫెసర్‌గా రవీందర్ గుప్తా పనిచేసే వారు. అయితే గడచిన కొన్ని నెలలుగా తెలంగాణ వర్సిటీలో తరచూ వివాదాలు తలెత్తుతుండడం సర్కారుకు తలపోటుగా మారడం తెలిసిందే. వర్సిటీ పాలక మండలికి, వైస్‌ఛాన్స్‌లర్‌కు పొసగక పోవడం, విద్యార్థి సంఘాలు సైతం వైస్ ఛాన్స్‌లర్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు దిగడంతో ఈ వర్సిటీలో నిత్యం ఏదో ఒక గొడవకు కేంద్రంగా మారింది. పాలక మండలి నియమించిన రిజిస్ట్రార్‌ను వైస్‌ఛాన్స్‌లర్ వ్యతిరేకిస్తే, వైస్ ఛాన్స్‌లర్ నియమించిన ≫2

90% ఉద్యోగాలు స్థానికులకే

వారిలో 80% మహిళలకే

రూ.900 కోట్లతో 261 ఎకరాల్లో 'యంగ్ వన్' ఏర్పాటు: మంత్రి కెటిఆర్

# వరంగల్ టెక్స్‌టైల్ పార్కు దేశంలోనే నం.1



శనివారం వరంగల్‌లో యంగ్ వన్ కంపెనీకి శంకుస్థాపన చేస్తున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి ఎర్రబెల్లి, కంపెనీ ప్రతినిధులు

**ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్:** ఓరుగల్లుకు పూర్వ వైభవం తీసుకొస్తామని పట్టిపట్టి మరి వరంగల్ జిల్లాలో కాకతీయ టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేశామన్నారు. ఓరుగల్లులో నైపుణ్యం ఉన్న నేతన్నలు ఉన్నారన్నారు. వరంగల్ జిల్లాలో నాణ్యమైన పత్తి పంట ఉందన్నారు. అందుకే పలు కంపెనీలు టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడి పెట్టడానికి ముందుకు వస్తున్నాయన్నారు. మేడ్ ఇన్ వరంగల్ దుస్తులు రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కొరియాకు చెందిన యంగ్ వన్ కంపెనికి భూమి పూజ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకతీయుల మెగా టెక్స్‌టైల్ పార్కుతో వస్త్ర రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రానున్నాయని వివరించారు. యంగ్‌వన్‌తో 21వేలు, కైటెక్స్‌తో 12వేలు, గణేష్‌కంపెనీతో 1000 మందికి ప్రత్యక్షంగా, మరో 60వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. 90 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇస్తామని పేర్కొన్నారు. 80 శాతం మహిళలకే ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. 261 ఎకరాల్లో రూపాయలు 900 కోట్లతో ఏర్పాటు చేసిన యంగ్‌వన్ కంపెనీలో ప్రపంచ స్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. టెక్స్‌టైల్ కంపెనీ ఏర్పాటుకు భూములు ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్స్‌టైల్ రంగంలో బంగ్లదేష్, శ్రీలంక దేశాలకు ఆదర్శంగా నిలిచేలా టెక్స్‌టైల్ పార్కు ముందుకు వెళుతుందని వివరించారు. టెక్స్‌టైల్ పార్కు కోసం భూములు ఇచ్చిన రైతులకు ఆగస్టు 15 లోగా పట్టాలు ఇస్తామన్నారు. పరకాలలో ఎమ్మెల్యేగా చల్లా దర్మారెడ్డిని మరోసారి ఆశీర్వదించాలన్నారు. గుండాయిజం పరకాలలో చల్లదని కేటిఆర్ వాఖ్యానించారు. పలు సంక్షేమ పథకాలతో రాష్ట్రం, దేశానికే మనిహారంగా మారిందన్నారు. దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ అభివృద్ధి వైపే చూస్తుందన్నారు.

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవం**

రూపాయలు 618 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల కోసం వరంగకు విచ్చేసిన మంత్రి కేటిఆర్ టెక్స్‌టైల్ పర్కులో భూమి పూజ అనంతరం తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయనతో పాటు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వరంగల్ జిల్లా ఐడివోసి నిర్మానానికి శంకుస్థాపన, అక్కడి నుంచి తెలంగాణ సర్కార్ వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయనతో పాటు ప్రెస్ అకాడమి ≫2



తొమ్మిదేళ్లలో తెలంగాణకు

# రూ.5.27 లక్షల కోట్లు

**కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిందన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 17 ప్రభాతవార్త:** తొమ్మిదేళ్లలో కేంద్ర నుంచి రాష్ట్రానికి రూ.5లక్షల 27వేల కోట్లు వచ్చాయని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులపై కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి 'రిపోర్ట్ పీపుల్' పేరుతో శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, లోకసభ సభ్యుడు బండి సంజయ్, బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి, మాజీ మంత్రులు మర్రి శశిధర్‌రెడ్డి, డికె.అరుణ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, గరికపాటి మోహారావు, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్.నరసింహారెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, ఎన్‌విఎస్‌ఎస్.ప్రభాకర్, సినీరచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గతంలో పోలిస్తే కేంద్ర నుంచి రాష్ట్రానికి వచ్చే పనుల వాటా శాతం పెరిగిందని, తెలంగాణ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎంతగానో సహకరించారని అనాన్నరు. రాష్ట్రానికి ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణకు ఎన్నో నిధులు, ప్రాజెక్టులిచ్చామని అన్నారు. 2017లో జీఎస్టీ ప్రవేశపెట్టినప్పటి నుంచి కేంద్రం తెలంగాణకు రూ.8,379కోట్లు ఇచ్చిందని అన్నారు. 2020 నుంచి 2022 కరోనా కాలంలో కూడా ఇచ్చిన రూ.6,950కోట్ల రుణాన్ని కూడా కేంద్రమే భరించిందని, జిఎస్టీ పరిహారం కింద మొత్తం రూ.15వేల 329 కోట్లు వ్యక్తిగత బకాయి కేంద్రం ఇచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా తెలంగాణలో రూ.5లక్షల 27వేల కోట్లు ఖర్చు చేసిందని, తెలంగాణలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుపై కేంద్రం కేటాయించిన నిధులు రూ.1.35లక్షల కోట్లు అని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల అభివృద్ధి నిధులు(ఎంపి లాడ్స్) కింద రూ.983కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలఅభివృద్ధికి, సామాజిక మౌలిక ≫2

## మణిపూర్‌లో ఆగని హింసాకాండ

**ఎమ్మెల్యే, కేంద్రమంత్రి, బిజెపి అధ్యక్షురాలి ఇళ్లపై దాడులు**

**ఇంఫాల్,జూన్ 17:** మణిపూర్‌లో ఓపక్క శాంతి ప్రక్రియకు చర్యలుచేపడుతుంటే మరోపక్క దాడులు కాల్పులతో గ్రామాలు దద్దరిల్లుతున్నాయి. ఆటోమేటిక్ ఆయుధాలతో కాల్పులు కూడా జరుపుతున్నారు. బిష్ణుపూర్‌జిల్లాలో పలు ప్రాంతాలు, చుర్‌చందాపూర్‌జిల్లాలోని కంగ్వాయి గ్రామాల్లో శనివారం కూడా సాయుధదళాలు మిలిటెంట్లమధ్య కాల్పులు మోతమోగింది. ఖాళీగా ఉన్న ఒక ఇంటిని కూడా అల్లరిమూకలుదగ్ధం చేసాయి. మణిపూర్‌లోని 11 జిల్లాలపరిధిలో భారీ ఎత్తున గాలింపు చర్యలు, బందోబస్తు చేపట్టినప్పటికీ రెండు తెగలమధ్య అరాచకం దాడులు హింస కొనసాగుతోంది. ఆర్మీ, అస్సాం రైఫిల్స్, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ రాష్ట్రపోలీసులు ఈ విధ్వంసం జరిగినప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఇంఫాల్ తూర్పుజిల్లాలోను, చురచందాపూర్‌జిల్లాలోను రెండుతెగలమధ్య ఆగనిపోరు సాగుతోంది. అడ్వాన్స్ ఆసుపత్రి సమీపంలోని పేలస్ కాంపౌండ్‌లో సుమారు వెయ్యిమందికిపైగా అల్లరిమూకలు అక్కడ గుమికూడి అల్లర్లు, విధ్వంసానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ టియర్‌గ్యాస్, రబ్బరు బుల్లెట్లను ప్రయోగించింది. మణిపూర్ యూనివర్సిటీప్రాంతంలోకూడా అల్లర్లు జరిగాయి. తోంగ్జు వద్ద సుమారు 300 మందివరకూ గుమికూడి వ్యూహాత్మకంగా హింసాత్మక చర్యలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటిని ధ్వంసంచేసేందుకు రావడంతో రాఫ్ బృందాలు వారిని చెదరగొట్టారు.



లండన్‌లో గ్రీన్‌యాపిల్ అవార్డు అందుకున్న అరవింద్‌కుమార్

## తెలంగాణకు గ్రీన్ యాపిల్ అవార్డు

**లండన్‌లో అందుకున్న అరవింద్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 17:** రాష్ట్ర ప్రభుత్వం తరపున తెలంగాణ మున్సిపల్ శాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్‌కుమార్ లండన్‌లో గ్రీన్ యాపిల్ అవార్డులను అందుకున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం,దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్, యాదగిరిగుట్ట దేవాలయం, మొజాంజాహీ మార్కెట్‌లకు గ్రీన్ యాపిల్ అవార్డులు వచ్చాయి. వివిధ కేటగిరీల కింద ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ బిల్డింగ్స్ కేటగిరిలో ఈ అవార్డులు లభించాయి. లండన్‌లోని సెయింట్‌పాల్స్ కేథడ్రిల్‌లో జరిగిన కార్యక్రమంలో ≫2

# టెక్నాలజీతోనే మనుగడ

హైదరాబాద్‌లో జిఎఫ్ఎస్‌టి సదస్సు.. ఛైర్మన్ హోదాలో హాజరైన చంద్రబాబు



శనివారం హైదరాబాద్‌లో జిఎఫ్ఎస్‌టి సదస్సులో ప్రసంగిస్తున్న చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్17:** విధానకర్తలు సంప్రదాయ పద్ధతిలో ఆలోచిస్తే ఏమీ సాధించలేరని టిడిపి అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. టెక్నాలజీ సమర్థంగా వినియోగించుకుంటే వ్యక్తులు, ప్రభుత్వాలు,సంస్థలు.... ఎవరైనా మంచి ఫలితాలు పొందుతారని పేర్కొన్నారు. తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయిన సమయంలో భవిష్యత్‌లో ఐటీలో ఉన్న అవకాశాలను గుర్తించానని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన జిఎఫ్ఎస్‌టీ(గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్) సదస్సుకు ఆయన హాజరయ్యారు. చంద్రబాబు జిఎఫ్ఎస్‌టీ ఛైర్మన్ హోదాలో ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో డీప్ టెక్నాలజీస్ అనే అంశంపై చర్చించారు. స్పాట్ ఫ్లోక్ సీఈఓ శ్రీధర్ శేషాద్రి, గో నార్త్ వెంచర్స్ సీఈఓ సంజయ్ జస్త్రాని,ఐ అండ్ వై డైరెక్టర్ శ్రీరాం అయ్యర్, ఐ అండ్ వై పార్టనర్ రాందేశ్ పాండే, విజ్ గ్లోబల్ హెడ్ సతీష్ లక్కరాజు ప్యానల్ చర్చలో పాల్గొన్నారు. మారిటైం గేట్ వే పబ్లిషర్ రాంప్రసాద్ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. టెక్నాలజీ సమర్థంగా వినియోగించుకుంటే వ్యక్తులు,ప్రభుత్వాలు, సంస్థలు... ఎవరైనా మంచి ఫలితాలు పందుతారని పేర్కొన్నారు. తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయిన సమయంలో భవిష్యత్‌లో ఐటీలో ఉన్న అవకాశాలను గుర్తించానని తెలిపారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ కట్టడంతో పాటు... ప్రపంచ వ్యాప్తంగా తిరిగి వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడానని, ఇండియన్స్‌కు ఉన్న సమర్థతల గురించి విస్తృతంగా ప్రచారం చేశానని, కంపెనీలకు ఇక్కడ ఉన్న మానవ వనరుల గురించి చెప్పానన్నారు. ఇండియన్స్‌కు ఇంగ్లీష్‌లో,మ్యాథ్స్‌లో ఉన్న సమర్థ గురించి వివరించానని, అదే సమయంలో ట్రిపుల్ ఐటీతో సహా పెద్ద సంఖ్యలో ఇంజనీరింగ్ కాలేజీలు ప్రారంభించానని తెలిపారు. తద్వారా పెద్ద ఎత్తున ఐటీ రంగ నిపుణులు అందుబాటులోకి వచ్చారని, పేర్కొన్నారు. బిల్‌గేట్స్‌తో మాట్లాడి మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలను తీసుకువచ్చానని తెలిపారు. ఎభారత దేశానికి ఉన్న అనేక బలాల కారణంగా 2047 నాటికి ప్రపంచలో నంబర్ వన్ ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందన్నారు. పాలసీ మేకర్స్ సంప్రదాయ పద్ధతుల్లో ఆలోచిస్తే మంచి ఫలితాలు రావని పేర్కొన్నారు. చాట్ జీపీటీ,ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి సంకేతికతను మనం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. మితిమీరిన టెక్నాలజీ వల్ల ఉద్యోగ భద్రతకు ప్రమాదం అనే వాదన తప్పు అని, ఉద్యోగ కల్పనలకు సాంకేతికత కొత్త మార్గాలను, అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఇటువంటి టెక్నాలజీ వల్ల కొన్ని ≫2

## జగన్నాథపురం సర్పంచ్‌కు జాతీయ జల అవార్డు

**ఢిల్లీలో ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా ప్రదానం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్17:** ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో శనివారం జాతీయ జల అవార్డు ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఉత్తమ నీటి విధానాలను అవలంబించడంతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించినందుకుగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాథపురం దేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికైంది. ఈసందర్భంగా జగన్నాథపురం గ్రామ సర్పంచ్, ≫2



శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ నుంచి అవార్డు అందుకుంటున్న జగన్నాథపురం సర్పంచ్

వచ్చే వారంలోనే తెలంగాణకు నైరుతి 7లో

రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటుస్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్‌పేరెంట్స్ ఆరోపించారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరిమితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతిరావు కమిటీ ఏర్పాటైన దగ్గర నుంచి కూడా ప్రైవేటుస్కూల్స్




ప్రతిఏడాది కనీసం10శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు. ఈఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూస్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్‌ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌లో వేయకతప్పడం లేదని కానీ ఇక్కడ సౌకర్యాలు లేకున్నప్పటికీ ఫీజులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సరైన మార్గదర్శకాలను జారీ చేసి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఫీజుల భారంతో అల్లాడుతున్న విద్యార్థులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కాగా.. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు కూడా ప్రారంభమయ్యాయి. అయితే విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే విద్యా సంస్థల యాజమాన్యాలు మొదటి అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు, స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలను కూడా చూశాము. ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేశాయి. దీంతో చేసేది లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులో కొంత మేరకు చెల్లించి మిగిలిన ఫీజు తరువాత చెల్లిస్తామని బ్రతిమిలాడుకుంటే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను కాలేజీలకు అనుమతిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన యాజమాన్యాలు అయితే ఏకంగా విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశాయి. అయితే విద్యార్థులు అయినా ఫీజులు చెల్లించాలని.. లేకపోతే ప్రభుత్వం నుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినా చేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. తమకు ఫీజుల రూపంలో డబ్బులు రాకపోతే వారికి ఇవ్వాల్సిన ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను ఇవ్వబోమని కేజీ టు పీజీ జేఏసీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 2020లో బకాయిలతోపాటు 2021 బకాయిలు అలాగే 2022 బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోతే విద్యార్థులు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకెళ్లాలని రీయింబర్స్‌మెంట్ వచ్చిన తరువాత వాటిని విద్యార్థులే తీసుకోవచ్చని చెబుతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఇంజనీరింగ్‌తోపాటు, ఇతర ప్రొఫెషనల్ విద్యార్థులకు ఇవ్వాల్సిన రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేదు. దీంతో డిగ్రీ నుంచి ఆపై స్థాయి వరకు ఉన్న విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌ను చెల్లించలేదు. గత ఏడాదిలో ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) నిర్ణయం తీసుకుంది. దీంతో గత ఏడాదితోపాటు ఈ ఏడాది. వచ్చే ఏడాది కూడా గత ఏడాదిలో పెంచిన ఫీజులను వసూలు చేస్తారు. ఇక ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీలకు సంబంధించిన ఫీజుల పెంపుపై టీఏఎఫ్ఆర్‌సీ నిర్ణయం తీసుకోవల్సి ఉంది. ఇప్పటికే రాష్ట్రంలోని 26



ప్రైవేటు మెడికల్ కాలేజీల నుంచి దరఖాస్తులు స్వీకరించిన ఏఎఫ్ఆర్‌సీ ఆయా కాలేజీల యాజమాన్యాలతో చర్చలు సైతం పూర్తి చేసింది. అయితే మెడికల్‌కు సంబంధించిన నీట్ ఫలితాలు వచ్చి వారం రోజులు కూడా కాలేదు. కాబట్టి మెడికల్ కౌన్సెలింగ్ ప్రారంభం నాటికి ఫీజులను నిర్ణయించనున్నారు. అయితే ఈ బ్లాక్ పిరియడ్‌లో అంటే 2023-24 నుంచి 2025-26 సంవత్సరాలకు సంబంధించిన మెడికల్ ఫీజులను భారీగా పెంచకపోయినా కొంతమేరకు పెంచే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఎక్కువలో ఎక్కువగా 5 శాతానికి మించి పెంచే అవకాశం లేనట్టు తెలుస్తోంది. ఇక ఎటొచ్చి విద్యార్థులు, తల్లిదండ్రులు బాగా ఇబ్బందిపడేది పాఠశాల స్థాయిలోనే. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాల పాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతారు. ఒకరికి ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉంటే వారి సంపాదనలో 90 శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు దేశంలో ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతం అయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్‌పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15 శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే ఫీజులు పెంచుకోవాలనుకుంటే యాజమాన్యాలు తమ ఇష్టంప్రకారం పెంచుకోవచ్చనేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరిమితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడు సార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటు అయిన దగ్గర నుంచి కూడా ప్రైవేటుస్కూల్స్ ప్రతిఏడాది కనీసం 10 శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూస్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్‌ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఫీజులను ప్రైవేటు స్కూల్స్ తమ ఇష్టానుసారం వసూలు చేస్తున్నప్పటికీ వాటిలో కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం అరకొరగానే ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌లో వేయకతప్పడం లేదని కానీ ఇక్కడ సౌకర్యాలు లేకున్నప్పటికీ ఫీజులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సరైన మార్గదర్శకాలను జారీ చేసి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల పరిస్థితి ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంత వసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీ లేవు. కానీ ట్యూషన్ ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ. 1940 ద్వితీయ సంవత్సరం వారికి రూ. 1980 వసూలు చేయాలని. ప్రతి ఏడాది ఈ ఫీజును 10 శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 10 శాతంపెంపును అమలు చేయడం లేదని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలసంఘం ఆరోపిస్తోంది. అయితే ఇంటర్ బోర్డు నుంచి కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.10,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. అయితే కార్పొరేట్ కాలేజీలు రెసిడెన్షియల్ పేరుతో రూ.లక్షనుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ రూ. 3650 కోట్లు ఉంటుందని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. వాటిలో రూ.600నుంచి రూ. 650 కోట్ల వరకు కేవలం డిగ్రీ, పీజీ విద్యార్థులకు సంబంధించినవి ఉన్నాయి. ప్రస్తుతం డిగ్రీ పూర్తయిన వారు అటు పీజీలోకి అలాగే ఇతర ఉన్నత విద్యలోకి వెళ్లాలంటే వారికి సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి. రీయింబర్స్‌మెంట్ బకాయి లతో గత మూడేళ్లనుంచి ఉన్నందున తాము విద్యార్థులు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్‌ను ఇస్తామని కాలేజీల యాజమాన్యాలు స్పష్టం చేశాయి. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ అన్నికలిపి సుమారు40వేల వరకు ఉంటాయి. వాటిలో 62లక్షల మంది విద్యార్థులున్నారు. ఇక ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీల్లో కలిపి సుమారు 9.60లక్షల మందివరకు ఉంటారు. రాష్ట్రంలో మొత్తంగా 1వ తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల విద్యార్థులు సుమారు 85 లక్షల నుంచి 90 లక్షల మంది వరకు ఉంటారు. ●

# పొత్తుకు విపత్తు!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

తుమ్మితే ఊడే ముక్కు.. అన్నట్లుగా ఉంది శివసేన షిండే- బిజెపి పొత్తు. శివసేన చీలిక గ్రూపుగా షిండే ఎప్పుడైతే కొత్తదారి తొక్కారో, అదిమొదటి నుంచీ తడబడుతూనే నడుస్తోంది. ఆ గ్రూపు ఏర్పడడానికి ఆయన కారణమా, లేక బిజెపినా? అనేది పక్కన పెడితే, ఆ రెండు కలిసి ఏర్పాటు చేసిన కొత్త ప్రభుత్వం మాత్రం తప్పటడుగులు వేస్తూనే ఉంది. కూటమి బీటలు వారడానికి సిద్ధంగా ఉన్నదా?అనే అనుమానం కూడా కలుగుతోంది. గత వారమంతా మహారాష్ట్రలో ముఖ్యంగా ముంబయిలో తలెత్తిన తాజా వివాదం పరిశీలిస్తే ఆ రెండు పార్టీల కూటమి ప్రభుత్వం ఇక ఎక్కువ కాలం మనజాలకపోవచ్చనే అభిప్రాయమే కలుగుతుంది. ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే ఉపముఖ్యమంత్రిగా ఉన్న దేవేంద్ర ఫడ్నవిస్ మధ్య 'ఎవరు ఎక్కువ -ఎవరు తక్కువ' అనే వివాదం మొదలయిందనీ, అది చినికి చినికి పోస్టర్ యుద్ధంగా మారిందనీ, అదే తర్వాత కూటమి విచ్ఛిన్నానికి దారి తీయవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు షిండే గ్రూపుతో కలిసి వెళ్లవద్దనీ, ఒంటరిగానే పోటీ చేయాలనీ బిజెపి సీనియర్లు భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. గతవారం సీనియర్ నేతలు కొందరు సమావేశం జరిపి, ఆ తీర్మానాన్ని బిజెపి అధిష్టానానికి పంపించారనీ, దానిలోని అంశాలను పార్టీ నేతలు పరిశీలిస్తున్నారనీ చెబుతున్నారు. ఆ తీర్మానంలోని అన్ని అంశాలు స్పష్టంగా తెలియకపోయినా షిండే-బిజెపి పొత్తుపట్ల వ్యతిరేకత మాత్రం ఎక్కువగానే వ్యక్తమయినట్లు తెలుస్తోంది. కల్యాణ్ - డొంబిల్లి రీజియన్ల బిజెపి నేతలు షిండే విధానాల పట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్నారనీ, షిండే తమకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని వారు సీరియస్‌గా పరిగణిస్తున్నారనీ తెలుస్తోంది. సరిగ్గా వారి తీర్మానం అధిష్టానానికి చేరిన సమయంలోనే పోస్టర్ల వివాదం కూడా మొదలయింది. అదీ, ఇదీ అన్నీ కలిసి షిండే మెడకు గట్టిగానే చుట్టుకొంటున్నట్లుగా కనిపిస్తోంది. సిఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడైన ఎంపి శ్రీకాంత్ షిండే వ్యవహారశైలి మీదకూడా పలువురు బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షిండే వారసత్వ రాజకీయాలు చేస్తున్నాడని బిజెపి నేతలు విమర్శిస్తుంటే బిజెపి వారు స్వార్థ రాజకీయాలు నెరపుతున్నారని షిండే అనుచరులు విమర్శిస్తున్నారు. 'మీరు మా మద్దతులేకుండా గెలవలేరు' అంటూ బిజెపి ఎమ్మెల్యే సంజయ్‌కేల్కర్ షిండే గ్రూపునకు సవాలు విసరడంతో శ్రీకాంత్ షిండే దానికి సమాధానమిస్తూ ఒంటరిగా పోటీ చేసే ధైర్యం మీకు అసలే లేదంటూ చురకలు అంటించారు. ఇది నడుస్తుండగానే ఒకసర్వే వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలో 26.1 శాతం మంది ఏక్‌నాథ్‌షిండేను తదుపరి సిఎంగా భావిస్తుండగా, 23.2శాతం మంది మాత్రమే దేవేంద్ర ఫడ్నవిస్‌కు మద్దతు ఇస్తున్నారన్నది ఆ సర్వే సారాంశం. ఆ వివరాలున్న పోస్టర్లు ముంబయిలో పలుచోట్ల ప్రత్యక్షం కావడంతో గతవారం కొత్తగా ఈ వివాదం మొదలయింది. దానిపై బిజెపి కూడా మరోరకం పోస్టర్లు విడుదల చేసింది. బిజెపికి 36.2 శాతం ప్రజల మద్దతు లభిస్తుంటే, షిండే గ్రూపునకు 16.2 శాతం మాత్రమే మద్దతు లభిస్తున్నదని ఆ ప్రకటన సారాంశం. ఇలా రెండు వర్గాలు వేర్వేరు ప్రకటనలతో పోస్టర్లు విడుదల చేయడంతో పొత్తు కూలినట్లే అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు మొదలయ్యాయి. శివసేన పోస్టర్లపై షిండే చిత్రం ప్రముఖంగా కనిపించగా, బిజెపి పోస్టర్లపై ఫడ్నవిస్ చిత్రం ప్రముఖంగా కనిపించింది. ఈ వివాదం గాలివానగా మారుతున్న దశలో బిజెపి అధిష్టానం జోక్యం చేసుకొని షిండే- ఫడ్నవిస్‌తో కలిసి ఒక సమావేశం నిర్వహించేలా చేసిందిగాని వారి అనుచరుల మధ్య విమర్శలు, ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి.



ఏక్‌నాథ్ షిండే


మనం మన బలాన్ని విపక్షాలకు చూపించాలి గాని, మనలో మనమే తగవులు పడితే ఎలా? అంటూ ఎమ్మెల్సీ ప్రవీణ్ దారేకర్ వంటి వారు రెండువర్గాలు శాంతించడానికి ప్రయత్నించినా భిన్నాభిప్రాయాలు వినిపిస్తూనే ఉన్నాయి. బిజెపితో పొత్తు లేకుండా షిండే శివసేన మనుగడ సాగించడం చాలాకష్టం. గత సంవత్సరం జూన్‌లో షిండే తిరుగుబాటు పర్వం ఎంత ఆసక్తి కలిగించిందో, ఇప్పుడు ఈ పోస్టర్ వార్ కూడా అంతే ఆసక్తిని కలిగిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్నా పర్వాలేదు కానీ, షిండే సిఎంగా కొనసాగరాదనే వర్గం కూడా ఎక్కువగానే కనిపిస్తోంది. బిజెపి, శివసేన ఉద్ధవ్ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే ఊహాగానాలు కూడా మొదలయ్యాయి. షిండే గ్రూపులోని 15 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం కూలిపోతుంది. అది జరగకుండా ఉద్ధవ్ గ్రూపుతో బిజెపి జతకడితే సమస్య తేలికగా పరిష్కారమవుతుందని వారు భావిస్తున్నారు. కానీ పవార్ ఎన్సీపి కూడా అవసరమైతే ముందుకు రావడానికి పావులు కదుపుతోంది. నెల రోజులక్రితం సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు షిండే వర్గానికి తాత్కాలిక ఊరట కలిగించినా, ఏదో ఒక రోజున బిజెపి తనకు తిలోదకాలు ఇవ్వొచ్చనే అనుమానం కూడా షిండేకు ఉంది. అందుకే దీపం ఉండగా ఇల్లు చక్కబెట్టుకొనే పనిలో ఆయన ఉన్నట్లు కనిపిస్తోంది. ఏదిఏమైనా కథ మళ్లీ మొదటికిరాక తప్పదనే అనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికలకు ఏవ్యూహం అనుసరించాలనే విషయంపై ప్రస్తుతం సమాలోచనలు జరుపుతున్న షిండే, ఫడ్నవిస్ వర్గాలు ఒక స్పష్టమైన అభిప్రాయానికి వస్తే పొత్తు భవిష్యత్తు కూడా తేలిపోతుంది. కాంగ్రెస్ కూడా దాని కోసమే ఎదురుచూస్తున్నట్లుగా ఉంది. ఎన్సీపి అగ్రనేత అజిత్ పవార్ కూడా బిజెపితో చేతులు కలపడానికి సిద్ధంగా ఉండడంతో కొత్త వ్యూహాలు రంగంపైకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మరో కొత్త కూటమి ఏర్పడితే తప్ప మహారాష్ట్రలో 'రాజకీయ శాంతి' కనిపించకపోవచ్చు. ●

# పుతిన్ 'అణు' హెచ్చరికలు

రష్యా


**గన్ని మోహన్**

ఏడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధం ఇప్పట్లో ముగిసే ఛాయలు కనిపించడంలేదు. పైగా బెలారస్‌కు రష్యా అణ్వాయుధాలను తరలించడంపైఇపుడు సర్వత్రా భయాందోళనలు నెలకొన్నాయి. హీరోషిమా, నాగసాకి నగరాలపై విడిచిన బాంబుల విషాదం ఇప్పటికీ ప్రపంచం మరువలేకుండా ఉంది. అదే కనుక మళ్లీ రష్యా పునరావృతంచేస్తే మరో భయానక విషాదం నెలకొంటుందన్నది నిర్వివాదాంశం. ఇపుడు బెలారస్‌కు వ్యూహాత్మక అణుసామగ్రిని మొత్తంపంపిణీచేసి అక్కడ మొహరింపచేయడంపైనే అటు బెలారస్ ఇటు రష్యా కేవలం ఉక్రెయిన్ కోసమేనని చెప్పకపోయినా పరోక్షంగా అందుకేనన్నది మాత్రం అందరికీ తెలిసిందే. అణుసంపన్న దేశాల్లో ఒక్కటిగా ఉన్న రష్యా అణుఒప్పందం ఉల్లంఘిస్తే పెనువినాశనమే జరుగుతుంది. అసలు బెలారస్‌లోనే ఎందుకు మొహరించాల్సివస్తోంది అంటేబెలారస్ రష్యాకు అత్యంత కీలకమైన మిత్రదేశంగా ఉంది. రష్యా ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి దండయాత్రను ప్రారంభించేముందు బెలారస్‌ను లాంచ్‌ప్యాడ్‌గా వినియోగించింది. ఇపుడు న్యూక్లియర్ అణుయుద్ధ సామగ్రిని పూర్తిస్థాయిలో బెలారస్‌కు చేర్చడం వెనుక ఆంతర్యం కూడా ఇదేనని చెప్పవచ్చు. వేసవి చివరినాటికే అణుసామాగ్రిని మొత్తం చేరుస్తామని ప్రకటిస్తున్న రష్యా తమ సార్వభౌమత్వానికి భంగంకలిగించే ఏ చర్యనైనా ప్రతిఘటించేందుకు అవసరమైతే అణుదాడులు కూడా చేసేందుకు వెనుకాడబోమని చెపుతున్నారు. కేవలం నియంత్రణకోసమే కాకుండా వ్యూహాత్మకంగా ఓడించే ఆలోచనలో ఉన్న ఎవరికైనాసరే మేమంటే ఏమిటో తెలిసివచ్చేందుకు చేపట్టే చర్యగా కూడా భావిస్తామని సాక్షాత్తూ పుతిన్ చేస్తున్న వ్యాఖ్యలను బట్టిచూస్తుంటే ఏసమయంలో అయినా అణుయుద్ధానికి వెనుకాడబోమని చెపుతున్నట్లుగా ఉంది. రష్యా జాతీయహోదాకు, భద్రతకు తీవ్రమైన ముప్పు వస్తేనే అణుచర్యలకు ప్రాధాన్యతనిస్తామని చెపుతూవస్తున్నారు. వ్యూహాత్మక అణ్వాయుధాలు అనేవి చిన్న చిన్న అణువార్‌హెడ్‌లు యుద్ధరంగంలో పరిమిత దాడులకోసంఉపయోగిస్తారు. రేడియోధార్మికప్రభావం విస్తరించకుండా పరిమిత ప్రాంతానికి మాత్రమే వీటి ప్రభావం ఉంటుంది. అణుధార్మిక ప్రభావంతో ఎంతటి వినాశనాన్ని అయినా కళ్లారా చూడవచ్చు. 1945లో హీరోషిమాపై అమెరికా ప్రయోగించిన అణుబాంబు బరువు 15 వేల టన్నులు అని చెపుతుంటారు. ఓవైపు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంపోసా అధ్యక్షతన మధ్యవర్తిత్వ చర్చలు ప్రారంభమయ్యాయి. ఆదేశ ప్రతినిధి బృందం ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న తరుణంలోనే క్షిపణులు మోతమోగాయి. ఉక్రెయిన్ భౌగోళిక రూపాన్నే ధ్వంసం చేసిన రష్యాతో ఇక చర్చలేమిటని మరోపక్క జెలెన్‌స్కీ చెపుతున్నారు. ఆదేశాలతో దౌత్యబంధాలను కూడా తెగతెంపులు చేసుకుంటేనే రష్యా దారికి వస్తుందని, ముందు ఉక్రెయిన్‌పై దండయాత్రనునిలిపివేసే చర్యలు చేపట్టాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు కోరుతున్నారు. ఏదిఏలా ఉన్నా బెలారస్ స్థావరంగా తరలిస్తున్న అణుసామగ్రి ఎవరిపై ప్రయోగించడానికి? ఉక్రెయిన్‌పైన ప్రయోగిస్తుందా? పాశ్చాత్యదేశాలను హెచ్చరించేందుకు ముందస్తు చర్యలుగా ఈ అణుసామగ్రి తరలిస్తున్నారా? అన్నది ఇపుడు ప్రపంచదేశాలకు అంతుబట్టకుండా ఉంది. ఇప్పటికే ఉక్రెయిన్‌లో సగానికిపైగా భూభాగాలను ఆక్రమించిన రష్యా పూర్తిస్థాయిలో ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడంద్వారా పాశ్చాత్యదేశాలకు ఒక హెచ్చరికలాంటిది పంపించాలన్న లక్ష్యంతో ఉన్నారు. ఓపక్క నాటోదేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తున్నాయి. రక్షణపరంగా ఆయుధసామాగ్రిని సరఫరాచేస్తున్నాయి. వాటిలోఅమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీదేశాలు ముందువరుసలో ఉన్నాయి. కొన్ని దేశాలైతే ఉక్రెయిన్ సైనికులకు తమ ఆయుధాలపై శిక్షణఇచ్చి మరీ రష్యా దాడులను ప్రతిఘటించే దిశగా ఆదేశ సైన్యాన్ని సమాయత్తం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌పై దాడులకు రష్యా అధ్యక్షుడు ప్రైవేటుసైన్యాన్ని సైతం వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో వాగ్నార్ ముఠా ముందువరుసలో ఉంటున్నది. అత్యంత కిరాతకంగా తమకు నచ్చినరీతిలో యుద్ధతంత్రాలను వినియోగించి ప్రత్యర్థులను భీతిల్లేలా చేయడం వీటికి వెన్నతోపెట్టిన విద్య. వీటన్నింటినీ ప్రతిఘటిస్తూ వస్తున్న ఉక్రెయిన్‌ను తమ దారిలోకి తెచ్చుకునేందుకే ఇపుడు రష్యా పరిమిత శక్తిసామర్థ్యం ఉన్నఅణ్వాయుధాలను ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నట్లు నిఘావర్గాలు నివేదికలు అందిస్తున్నాయి. గతంలో టర్కీ మధ్యవర్తిత్వానికి ముందుకువచ్చింది. ఇపుడు బ్రిక్స్ దేశంలో సభ్యదేశం అయిన దక్షిణాఫ్రికా మధ్యవర్తిత్వానికి ముందుకువస్తోంది. అయినా కూడా యుద్ధకాండ ఎక్కడా ఆగుతున్నట్లు లేదు సరికదా మరింతగా విజృంభించి దాడులు జరుగుతున్నాయి. తమ దేశానికి దక్షిణాన అన్నివైపులా తమ బలగాలు రెండుకిలోమీటర్లమేర విస్తరించాయని ఉక్రెయిన్ చెపుతోంది. రష్యా ఆక్రమించుకున్న ప్రాంతాలన్నింటినీ మళ్లీ స్వాధీనం చేసుకున్నామని చెపుతుంటే మరోపక్క పుతిన్ ఉక్రెయిన్‌వద్ద ఆయుధాలు నిండుకున్నాయని, పశ్చిమదేశాలిచ్చే సాయంతో ఎంతోకాలం పోరాడలేదని, ప్రతిదాడులు చేయడం ఇక కల్లఅని పుతిన్ చెపుతున్నారు. ఏదిఏలా ఉన్నా అణువార్‌హెడ్‌లు అంటూ ఉపయోగిస్తే ఆ చుట్టుపక్కల దేశాలన్నింటికీకూడా ఈ విధ్వంసం ఛాయలు అలుముకుంటాయి. వాటిప్రభావం ఆదేశ ప్రజల ఆరోగ్య, మానసికస్థితులపై తీవ్రప్రభావం చూపిస్తుంది. విధ్వంసానికి మారుపేరుగా నిలిచే అణ్వాయుధాలు పరిమిత శక్తివంతమే అయినా రేడియోధార్మికశక్తివల్ల పెనువినాశనమే జరుగుతుంది. అందువల్లరష్యా బెలారస్‌కు చేరవేస్తున్న ఈ ఆయుధాలపై స్పష్టమైన ప్రకటనచేయాలి. అణుప్రయోగాలపై జరిగిన ఒప్పందానికి కట్టుబడి ఉంటుందాలేదా అనేదికూడా తేటతెల్లంకావాలి. లేనిపక్షంలో యుద్ధకాండలో ఆరితేరిన పుతిన్ తనలక్ష్యం నెరవేరేందుకు ఏ స్థాయికైనా వెళ్లిపోగలరన్నది మాత్రంనిర్వివాదాంశం. ●



పుతిన్

# విధ్వంస రచనకు స్వస్తివాక్యం పలకాలి



సుంకవల్లి సత్తిరాజు

స్వేచ్ఛను హరించి, జీవశ్చవాల్లా బతుకీడ్చమనడం, పరులకు పాదాక్రాంతమవడం ఆత్మహత్యా సదృశ్యం. వికృతంగా మారిన మానవ ప్రవృత్తి మానవాళినిమరణ శయ్యపైన పవళించడానికి ఆహ్వానిస్తున్నది. అహంకారం వలన ప్రబలిన నియంతృత్వం ఇతరుల స్వేచ్ఛకు సమాధి కడుతున్నది. ఇతరులను పీడించుకుతిని, ఇతరుల స్వేచ్ఛను హరించి పైశాచికానందం పొందడం విపరీతమైన మానసిక రుగ్మతల వలన ఏర్పడిన ఒక భయంకరమైన ఉన్మాదం. నియంతృత్వం, సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం వంటి లక్షణాలు ఈకోవకు చెందినవే. కనీస మానవత్వాన్ని వదిలేసి, మనుషులను మరబొమ్మలుగా ఆడిస్తూ, పీడిస్తూ చరిత్రలో అధమస్థానం సంపాదించి, భావితరాల దృష్టిలో చులకన కావడంలో ఔచిత్యమేమిటో అవగతం కావడం లేదు. యుద్ధాలతో, ఉన్మాదంతో సాధించేదేమిటి? చరిత్రను రుధిరంతో తడిపి, మానవ జీవితాలను అహంకార జ్వాలలతో భస్మీపటలం చేసి విజేతలు కాగలరా? అలాంటి ఉన్మాదాన్ని ప్రపంచం అంగీకరించగలదా? చరిత్ర క్షమించగలదా? రెండు ప్రపంచ యుద్ధాలు, వాటి ముందు, వెనుక జరిగిన అనేక యుద్ధోన్మాద సంఘటనలు, వాటి పరిణామాలను చరిత్ర కీర్తించిందా? జీవించినంతకాలం నరమేథం కొనసాగించి, అత్యంత క్రూరంగా ప్రవర్తించిన నియంతలను ప్రపంచ గౌరవించిందా? చరిత్ర నేర్పిన పాఠాల నుండి నేటికీ గుణపాఠాలు నేర్చుకోలేక ప్రపంచం భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమని బతుకీడ్చడం ఆధునిక నాగరికతను సవాల్ చేస్తున్నది. ప్రపంచంలో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగాఉన్నాయి. సమస్య పరిష్కారానికి ఎన్నో దారులున్నాయి. సమస్యలను పరిష్కరించుకోకుండా ప్రపంచ దేశాలన్నీ స్వార్థ ప్రయోజనాల కోసం దగ్గరదారులు వెతుక్కుంటున్నాయి. ఎదురించిన దేశాలను బెదిరించడం, ఆంక్షలు విధించడం వంటి చేష్టలతో ఇతర దేశాలపై పెత్తనం చెలాయించాలనే ధోరణితో అగ్రరాజ్యాలు, సామ్రాజ్యవాదంతో మరికొన్ని దేశాలు, తమ వ్యాపార సామ్రాజ్యాల నిర్మాణం కోసం ఇంకొన్ని దేశాలు నిరంతరం తపిస్తున్నాయి. స్వీయ ప్రయోజనార్థం జపిస్తున్నాయి. ప్రపంచాన్ని మింగేసే కాలుష్యం, వాతావరణం, పర్యావరణ సమస్యలను పట్టించుకోకుండా ఆయుధ సంపత్తితో, ఆర్థిక బలిమితో రెచ్చిపోయే అగ్రరాజ్యాల హుంకార స్వరాలు ప్రపంచాన్ని కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వర్తమాన ప్రపంచంలో చాలామంది ప్రజలకు జీవించడానికి సరైన వసతులులేవు. తినడానికి సరైన తిండి, తాగడానికి సరైన నీరు లేక ఈనాటికీ చాలామంది ప్రజలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థ ఇంకా మనుగడలోనే ఉంది. ఆర్థిక అంతరాలు అపరిష్కృతంగా ఉన్నాయి. అందరికీ విద్య గగన కుసుమంలా మారింది. బాలికావిద్య అంతంత మాత్రంగానే ఉంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, అక్రమ మానవ రవాణా, లైంగిక హింస వంటి పలు సమస్యలు ప్రపంచాన్ని వేధిస్తుంటే వీటి పరిష్కారానికి చొరవ చూపకుండా, యుద్ధోన్మాదంతో చెలరేగిపోవడం సామ్రాజ్య విస్తరణ కోసం పావులు కదుపుతూనిరంతరం కొట్లాడుకోవడం అత్యంత దారుణం. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు చిన్న చిన్న గొడవలతోనే ప్రారంభమై, పలు దేశాల మధ్య కార్చిచ్చును రగిలించాయి. మహా సంగ్రామాలకు తెరలేపాయి. గతం కళ్లముందు గోచరిస్తున్నా జరిగిన వినాశనం నుండి గుణపాఠాలు నేర్చుకోకుండా పలు దేశాలు ఇంకా యుద్ధకాంక్షతో పేట్రేగిపోవడం, గత యుద్ధ చరిత్రను పునరావృతం చేయడానికి తపించడం గర్హనీయం. గతంలో జరిగిన రెండు మహాసంగ్రామాల వలన కోట్లాది మంది ప్రజలు, సైనికులు సంహరించబడ్డారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం వెల్లువెత్తిన నేటి తరుణంలో అణ్వస్త్ర ప్రపంచం ఆవిర్భవించిన నేపథ్యంలో మూడో ప్రపంచ సంగ్రామం జరిగితే మానవజాతి ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. విజ్ఞానం పెరిగినా, ప్రపంచంలో నేటికీ అనేక రోగాలతో ప్రజలు జీవశ్చవాలుగా బతుకీడ్చుతున్నారు. జీవించే హక్కును కాపాడలేని ప్రపంచ దేశాలు యుద్ధాల పేరుతో ప్రజలను సంహరించడం ఒక మానసిక ఉన్మాదంగా భావించకతప్పదు. ద్విధృవ ప్రపంచం అంతరించి, ఏకధృవ ప్రపంచం ఆవిర్భవించినా, అమెరికా అగ్రరాజ్య



హోదాను అనుభవిస్తున్నా చైనా లాంటి దేశాలు అమెరికా అగ్రరాజ్యాధిపత్యాన్ని ప్రశ్నిస్తూ తనే ఏకైక అగ్రరాజ్యంగా వెలిగిపోవాలనే తపనతో తన రాజకీయ వ్యాపార వ్యూహాలకు పదును పెడుతూ తమ శత్రుదేశాలను వేధిస్తూ, ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిన పాక్‌వంటి దేశాలకు అన్ని విధాలుగా సహకరిస్తూ భారత్‌కు ఐ.రా.స భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం దక్కకుండా తనకున్న 'వీటో'తో భారతదేశానికి వీటో లేకుండా కొర్రీలు పెడుతున్న డ్రాగన్‌ను కట్టడి చేయడంలో ప్రపంచ దేశాలు విఫలమవుతూనే ఉన్నాయి. జనాభాపరంగా, అణ్వాయుధపరంగా అతి పెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్ వీటో విషయంలో వెనుకబడిపోవడం దారుణం. భారత్ భూభాగంలో కూడా చైనా ఆక్రమణలు మొదలెట్టింది. ప్రపంచమంతా భారత సరిహద్దును అంగీకరించిందని నమ్మిన భారత్‌కు చైనా అతిక్రమణలు బాధించాయి. 'కర్ర ఉన్న వాడిదే బర్రె' అనే సంగతిని భారత్ మరచిపోవడం, చైనాను గుడ్డిగా నమ్మడం వలన భారత్ భారీగా నష్టపోయింది. ప్రజాస్వామ్యబద్ధంగా నైతిక సూత్రాలతో, శాంతి వచనాలతో మనుగడ సాగించే భారత్‌కు, నియంతృత్వపోకడలతో రెచ్చిపోయే చైనాకు మధ్య సారూప్యతను ఊహించుకోవడం హాస్యాస్పదం. బలవంతంగా ఇతర ప్రాంతాలను ఆక్రమించుకున్న చైనాకు, రాజులను అంతం చేయకుండా రాజ్యాలను అంతం చేసిన భారత్ శాంతి యుతవిధానాలకు హస్తిమశకాంతమంత వ్యత్యాసముంది. భారత్, చైనా, మయన్మార్‌లమధ్య కుదిరిన పంచశీల ఒప్పందానికి ఆరున్నర దశాబ్దాలు దాటింది. చైనాతో సత్సంబంధాలు మాత్రం నెలకొనలేదు. భారతదేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసముంది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారతదేశ శాంతివచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు. అయితే క్రమేపీ భారతదేశం కూడా ఈ వాస్తవాన్నిగ్రహించి దూకుడుగా ముందుకు సాగుతున్నమాట వాస్తవం. మనదేశ ప్రయోజనాలను సైతం పక్కనబెట్టి, బలహీన దేశాల పట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏదేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోమని భారత్ స్వీయనియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సాహిస్తూ అడుగడుగునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్థాన్‌తో ఎన్నోశాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది. పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పంజాబ్, కాశ్మీర్‌లలో పాక్ దురాగతాలను చరిత్ర మరవదు. జిహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి ప్రజల ధన, మాన ప్రాణాలతో చెలగాటమాడిన పాక్‌కు భారత ప్రభుత్వం ఇటీవల కాలంలో సరైన గుణపాఠాలే నేర్పింది. భారత్‌తో పాక్ శత్రుత్వం కొనసాగించడం, చైనాతో దాయాది దేశం గాఢమైన స్నేహం పాము పడగనీడలో సేదతీరడం లాంటిది. భారత్‌తో శత్రుత్వం పెట్టుకుని, దశాబ్దాల తరబడి భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ చైనాతో అంటకాగడం వలన పాక్‌కు ఒనగూడిన ప్రయోజనం శూన్యం. తనదేశ ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చలేని దుస్థితిలో పాకిస్థాన్ ఆర్థికసాయం కోసం ప్రపంచం ముందు సాగిలపడింది. పాక్ తను నాశనమైనప్పటికీ భారత్‌ను నాశనం చేయడానికి చైనాతో చేతులు కలిపింది. పాక్-చైనా ఆర్థిక కారిడార్ అందుకు ప్రత్యక్ష నిదర్శనం. కొట్లాటల వలన యుద్ధాల వలన ఎవరికీ ఒనగూడే ప్రయోజనం ఉండదు. ప్రాచీనకాలంలో యుద్ధాలన్నీ సంప్రదాయమైన ఆయుధాలతో జరిగేవి. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. మొదటి ప్రపంచం యుద్ధ ముగిసి శతాబ్దం దాటిపోయింది. 1914-18 మధ్య జరిగిన మొదటి ప్రపంచ యుద్ధంలో సుమారు కోటి మంది వరకూ మరణించారు. 1939-45 సంవత్సరాల మధ్య జరిగిన రెండవ ప్రపంచ యుద్ధంలో 8 కోట్ల మందికిపైగా మరణించారు. ప్రస్తుత ప్రపంచ మనుగడ వివిధ దేశాల ముఖ్యంగా అగ్రరాజ్యాల విజ్ఞతపైనే ఆధారపడి ఉంది. సామ్రాజ్య విస్తరణకు, యుద్ధకాంక్షకు స్వస్తిచెప్పి, శాంతియుతమైన వాతావరణంలో సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతమైన, అరమరికలు లేని, ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలి. యుద్ధతంత్రానికి స్వస్తిచెప్పి శాంతిమంత్రం జపించడమే ప్రస్తుత ప్రపంచ సమస్యలకు, యుద్ధ నివారణకు ఏకైక సూత్రం. ఆ దిశగా అడుగులు వడివడిగాసాగాలి. ఉన్మాదులు గర్జిస్తే అణ్వాయుధ వర్షమే. భూమ్యాకాశాల్లో ప్రళయ ప్రకంపనలే. భూనభోంతరాలు దద్దరిల్లే మరో మహాసంగ్రామం ఆరంభం కాక ముందే అంతంపలకాలి. స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించే పరిస్థితులను కాలరాసే హక్కు ఎవరికీలేదు. వ్యక్తిగతమైన అహంకారంతో ఇతరులను శాసించి ప్రపంచాన్ని ఏలాలనే దుగ్ధతో ప్రజల అభిప్రాయాలకు విరుద్ధమైన భావజాలంతో మానవాళిని భయకంపితులను చేస్తున్న యుద్ధ కాంక్షకు చరమగీతం పాడాలి. ●

# నేతాజీ అక్కడుంటే భారత్ ముక్కలయ్యేది కాదు

## అజిత్ ధోవల్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జూన్17:** భారత స్వాతంత్ర్యో ద్యమం, ఆ తర్వాత అఖండ భారత్ గురించి జాతీయ భద్రతాసలహాదారు అజిత్ ధోవల్ సంచలనవ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇవాళ జరిగిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ధోవల్ స్వాతంత్ర్య పోరాటంతో పాటు, నేతాజీ మహాత్మాగాంధీ వంటి నేతలకు సంబంధించి కీలకవ్యాఖ్యలు చేశారు. ఇందులో దేశ విభజనకు సంబంధించి ధోవల్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. భారత్ స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత నేతాజీ అక్కడే ఉండి ఉంటే దేశ విభజన జరిగేది కాదంటూ జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌ధోవల్ వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ జాతిపితగా పరిగణించే మొహమ్మద్ అలీ జిన్నా కూడా తాను అంగీకరించే ఒకే ఒక్క నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని చెప్పినట్లుగా ధోవల్ వెల్లడించారు. అలాగే మహాత్మాగాంధీ స్థానంలో బోస్ ఉండుంటే బ్రిటిష్ వాళ్లను స్వాతంత్ర్యం కోసం అడుక్కునే వారు కాదన్నారు. దేశచరిత్రను తిరగరాసేలా ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేయడం సంతోషకరమని అజిత్ ధోవల్ ఈ సందర్భంగా వ్యాఖ్యానిం చారు. 1962లో చైనాతో జరిగిన యుద్ధంలో సిద్ధంగా లేనందునే భారత్ ఓడిపో యిందని ధోవల్ పేర్కొన్నారు. 1950 నుండి 1962 వరకు మనకు స్వాతంత్ర్యం వచ్చినందున సైన్యాన్ని రద్దుచేయాలనే ఆలోచన ఉండేదన్నారు. అందుకే సైన్యంతో పాటు తగిన యుద్ధసామగ్రికూడా అందు బాటులోలేదని, అందుకే చైనాతో యుద్ధం ఓడిపో యామన్నారు. భారతదేశంలో ముందునుంచి అన్నీ ఉన్నాయని, నాణ్యతగల ప్రజలు,ఎక్కువ విద్యావంతులు ఉన్నారని, కానీ రక్షణ మాత్రం లేదన్నారు. అందుకే చొరబాటుదారులు హన్స్,మంగోలు, మొఘలులు ప్రతిరోజూ ఒక్కొక్కరుగా ఇక్కడకు వచ్చారని ధోవల్ వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీని సవాలు చేసే ధైర్యం నేతాజీకి ఉండేదని, గౌరవంతో ఆయన మహాత్మాగాంధీకి సహకరించారన్నారు.

## మోడీ రాకకోసం ఆసక్తిగా ఉన్న ప్రవాసులు

### ఎన్‌మోడీ నంబర్ ప్లేట్‌ను ప్రదర్శించిన అభిమాని




**వాసింగ్టన్, జూన్17:** మరికొన్ని రోజుల్లో అమెరికాలో పర్యటించనున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడి ప్రవాస భారతీయులు ఏర్పాట్లు చేస్తు న్నారు. అందుకోసం వారు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో ఓ ప్రవాస భారతీయుడు ప్రధానిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. మేరీలాండ్‌కు చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి కారు నెంబర్ ప్లేట్‌పై ఎన్‌మోడీ అని రాయించారు. నేను 2016లోనే ఈ ప్లేట్‌ను సిద్ధం చేసుకున్నాను. ప్రధాని మోడీ నాకొక స్ఫూర్తి. సమాజం, దేశం, ప్రపంచం కోసం ఏదైనా మంచి చేయాలనే ప్రేరణను ఆయన నుంచి పొందాను. ఇప్పుడు ప్రధాని ఇక్కడికి వస్తున్నారు. ఆయన్ను ఆహ్వానించేందుకు ఎదురుచూస్తున్నాను అని రాఘవేంద్ర అన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ బైడెన్ ఆహ్వానం మేరకు మోడీ జూన్21 నుంచి 24 వరకు అక్కడ పర్యటిం చనున్నారు. ఈ సందర్భంగా అమెరికా కాంగ్రెస్‌లో రెండోసారి ప్రసంగిస్తారు. ఈ క్రమంలో శ్వేతసౌధం వెలుపల త్రివర్ణ పతాకం రెపరెపలాడటం గర్వంగా , గౌరవంగా ఉందని అన్నారు. టైమ్స్ స్క్వేర్, నయాగరా ఫాల్స్ వంటి ప్రసిద్ధ ప్రాంతాల నుంచి ప్రవాస భారతీయులు స్వాగత సందేహాలు పంపుతున్నారు. ఉన్నత విద్య కోసం వెళ్లిన యువత ప్రధానిని ఆహ్వానిస్తూ సామాజిక మాధ్యమాల్లో స్వాగత సందేశాలు పెడుతున్నారు. ఇదిలా ఉంటే ఈ పర్యటన నేపథ్యంలో భారత్, అమెరికా సంబంధాలు మరో స్థాయి చేరు కుంటాయని అమెరికాలోని భారత దౌత్యవేత్త తరణ్ జిత్‌సింగ్ సందు అన్నారు.

## కర్ణాటక సర్కారు చర్యలకు కౌంటర్ తప్పదు

### వీర్‌సావర్కర్ మనవడు రంజిత్ సావర్కర్ కౌంటర్



**పనాజి, జూన్17:** స్కూల్ పాఠ్యాంశాల నుంచి హిందూ సిద్ధాంతకర్త వీర్ సావర్కర్ పాఠం తొలగిస్తూ కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. దీనిపై కాషాయ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ అంశంపై తాజాగా సావర్కర్ మనవడు రంజిత్ సావర్కర్ స్పందిస్తూ న్యూటన్ సిద్ధాంతంతో సిద్ధరా మయ్య సర్కారుకు కౌంటర్ ఇచ్చారు. ఈ చర్యకు ప్రతిచర్య తప్పదని హెచ్చరిం చారు. పాఠ్యాంశాలను తొలగిస్తే విద్యార్థులు సావర్కర్ గురించి తెలుసుకునే అవకాశం ఉండదని కాంగ్రెస్ భావించేదేమో కానీ విద్యార్థులు చాలా తెలివైన వారు. సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్‌లో సావర్కర్‌పై చాలా సమాచారం అందుబాటులో ఉంది. సావర్కర్ స్మారక్ కూడా తమ వెబ్‌సైట్‌లో ఆ సమాచారాన్ని ఉంచింది. అందువల్ల పాఠాలను తొలగించినంత మాత్రాన ఏ తేడా ఉండదు.వాస్తవానికి మీరు దేన్నైనా ఎంత అణచివేయాలనుకుంటే అది అంత బలం గా పుంజుకుంటుందనేది సహజం. మనం చేసే ప్రతి చర్యకు అదే స్థాయిలో ప్రతి చర్యఉంటుంది అని రంజిత్ సావర్కర్ కాంగ్రెస్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. గత బిజెపి ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన అనేక విధానాలను సిద్ధరామయ్య సర్కార్ సవరించే పనిలో పడిన విషయం తెలిసిందే.6 నుంచి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో ఏదేని హిందుత్వ విధానాలను ప్రచారం చేసే అంశాలుంటే వాటిని తొలగించాలనితీర్మానించింది. హిందూ మహాసభ నేత వి.డి.సావర్కర్, ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్,నాయకుడు సొలిబెలె చక్రవర్తిపాఠాలను కూడా తొలగించాలని ఇటీవల కేబినెట్ సమావేశంలో నిర్ణయించగా విమర్శలకు దారితీసింది.

## మాజీ ఎన్ఎస్‌జి అధికారికి చెందిన రూ. 45 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్ చేసిన ఇడి

**న్యూఢిల్లీ, జూన్ 17:** సివిల్ పనుల నిమిత్తం జారీ చేసిన టెండర్ డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసారనే ఆరోపణలున్న కేసులో మాజీ ఎన్ఎస్‌జి అధికారి, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన రూ. 45 కోట్లకుపైగా విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఇడి శనివారం పేర్కొన్నది. గురుగ్రామ్‌లోని మానెసర్‌లో గారిసర్ వద్ద 'బ్లాక్ కాట్స్' కమాండో ఫోర్సుకు సంబంధించి సివిల్ పనులు చేపట్టడానికి జారీ చేసిన టెండర్లలో ఫోర్జరీ జరిగిందనేది ఆరోపణ. మాజీ ఎన్ఎస్‌జి అధికారి ప్రవీణ్‌యాదవ్, ఆయన కుటుంబసభ్యులకు వ్యతిరేకంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం వారికి చెందిన 52 స్థిర, చరాస్తులను అటాచ్ చేసేందుకు తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చినట్లు ఇడి ఒక ప్రకటనలో పేర్కొన్నది. బిఎస్ఎఫ్ నుంచి డిప్యూటేషన్‌పై ప్రవీణ్ యాదవ్ నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జి)లో చేరారు. ఆయనను న్యూఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉన్న గారిసన్‌కు చెందిన కమాండో ఫోర్సులో టీమ్ కమాండర్‌గా విధులు నిర్వర్తించేవారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఎస్‌జి కాంట్రాక్టుల పేరిట జరిగిన మోసం గత యేడాది జనవరిలో వెలుగులోకి రావడంతో గురుగ్రామ్ పోలీసులు కమాండోఫోర్సులో ఐపిఎస్ అధికారి నంటూ మోసగిస్తున్న ఎన్ఎస్‌జి అధికారిని, ఆయన భార్య మమతాయాదవ్, సోదరి రీతురాజ్, మరికొందరని అరెస్టు చేసినట్లు ఇడి తెలిపింది. నిందితులపై పోలీసులు మోసం కేసులో మొత్తం ఐదు ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. నిందితుల్లో దినేశ్ మోహన్ సోర్ఖి, కమల్‌సింగ్, కోషియ ఎంటర్‌ప్రైజెస్ ప్రై. లిమిటెడ్, నవీన్ ఖతోడియా, యాక్సిస్ బ్యాంక్, మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులు కూడా ఉన్నారు. ఇడి ఆ ప్రకటనలో పేర్కొన్నది. గురుగ్రామ్‌లోని యాక్సిస్ బ్యాంక్‌లో మానెసార్‌లోని ఎన్ఎస్‌జి కేంద్ర గోదాముకు సంబంధించి ఇఎండి పేరిట ప్రవీన్‌యాదవ్ నకిలీ బ్యాంక్ ఖాతాను తెరిచినట్లు తమ దర్యాప్తులో కనుగొన్నామని ఇడి తెలిపింది. పనుల నిమిత్తం ఈ నకిలీ డాక్యుమెంట్లను కాంట్రాక్టర్లకు ఇచ్చినట్లు తేలిందన్నారు. మానెసార్‌లో ఎన్ఎస్‌జి కేంద్ర గిడ్డంగి కొరకు ఇఎండి పేరిట ప్రవీన్‌యావద్ నకిలీ బ్యాంక్ ఖాతా తెరిచి సివిల్ పనుల పేరిట కాంట్రాక్టర్ల నుంచి మోసపూరితంగా నగదువసూలు చేసి వారిని మోసగించినట్లు ఇడి ఆరోపించింది. అలాగే భార్య మమతాయాదవ్,సోదరి రీతురాజ్‌యాదవ్, నవీన్, దినేశ్‌కుమార్‌ల సహకారంతో స్థిర, చరాస్తులను కొనుగోలు చేసినట్లు ఇడి వివరించింది.

# భారీ వర్షాలతో అసోం అతలాకుతలం

### 11 జిల్లాలను ముంచెత్తిన వరదలు



**అసోం, జూన్ 17:** వర్షాకాలం పూర్తిగా మొదలు కాకముందే అసోం రాష్ట్రాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు 11 జిల్లాలను ముంచెత్తాయి. దీని కారణంగా 34వేల మంది ప్రభావితులయ్యారు. నదులు పొంగి ప్రవహిస్తుండడంతో అసోంలో ఈ యేడాది తొలి వరదలు అసోం స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎఎస్‌డిఎంఎ) ప్రకారం బ్రహ్మపుత్రతో పాటు పలు నదులు నీటిమట్టం పెరుగుతుండడంతో వరద నీరు వందలాది గ్రామాలను ముంచెత్తింది. అయితే ఏ నది ప్రమాదకర స్థాయికి మించి ప్రవహించడం లేదని పేర్కొంది. అసోం అంతటా 209.67 హెక్టార్ల పంట ప్రాంతాలు దెబ్బతిన్నాయని తెలిపింది. వరదల వల్ల బిశ్వనాథ్, దర్రాంగ్, ధేమాజీ, దిబ్రూగఢ్, లఖింపూర్, తముల్‌పూర్, ఉదల్‌గిరి జిల్లాలు ప్రభావితమయ్యాయని, 34వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 4,675 మంది మహిళలు, 3,787 మంది చిన్నారులు ఉన్నట్లు పేర్కొన్నారు. లఖింపూర్‌లో అత్యధికంగా 23,516 మంది ప్రభావితమయ్యారు. దిబ్రూగర్‌లో 3,857 మంది, దర్రాంగ్‌లో 2,231 మంది, బిశ్వనాథ్‌లో 2,231 మంది, ధేమాజీలో 1,085మంది ఉన్నారు. వరదల బారిన పడిన లఖింపూర్‌లో ఎనిమిది, ఉదల్‌గిరిలో రెండు మొత్తం 11 సహాయ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తంగా 77 గ్రామాలు వరదల వల్ల ప్రభావితమయ్యాయి. లఖింపూర్, ఉదల్‌గిరిలో రెండు చొప్పున నాలుగు చెరువుల కట్టలు తెగిపోయాయి.

బిస్వనాథ్, బొంగైగావ్, దిబ్రాఘర్, గోలాఘాట్, జోర్హాట్, కర్బి అంగ్లాంగ్ వెస్ట్, లఖింపూర్, మోరిగావ్, నల్బరీ, సోనిత్‌పూర్, తముల్‌పూర్ ఉదల్‌గురి జిల్లాల్లో రోడ్లు భారీ కోతకు గురయ్యాయని ఎఎస్ డిఎంఎ తెలిపింది.భారీ వర్షాల కారణంగా దిమా హసావో క్రమూప్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలో కూడా కొండచరియలు విరిగిపడినట్లు పేర్కొంది. కాగా భారతదేశంలో ఎక్కువగా వరదలకు గురయ్యే రాష్ట్రాల్లో అసోం ఒకటి. ఈ రాష్ట్రానికి వరద సమస్య వార్షిక విపత్తుగా మారింది. అత్యధిక జనాభా కలిగిన ఈ ఈశాన్య రాష్ట్ర ప్రజలు భారీ వర్షాలు, వరదలతో ప్రతి వర్షాకాలం ప్రభావితం అవుతుంటారు. వేలాది మంది ప్రజలను నిరాశ్రయులవుతారు. అనేక జంతు వులు ప్రాణాలుకోల్పోతాయి. కోట్లాది రూపాయల ఖరీదైన పంటలకు తీవ్ర నష్టం తెచ్చిపెడుతోంది. ఇక ఆస్తి నష్టం కూడా అదే రేంజ్‌లో వాటిల్లుతోంది.

# రూ.88వేల కోట్ల విలువైన రూ.500 నోట్లేమైనట్లు?

### దరఖాస్తు దాఖలుచేసిన సామాజిక కార్యకర్త



**న్యూఢిల్లీ, జూన్17:** దాదాపు రూ.88.032.5 కోట్ల విలువైన రూ.500 నోట్లకు సంబంధించిన సమాచారం ఆర్‌బిఐ వద్ద లేదని తెలుస్తోంది. సమాచార హక్కు చట్టం ప్రకారం మనోరంజన్‌రాయ్ అనే సామాజిక కార్యకర్త దరఖాస్తు చేయగా ఈ విషయం బయటపడింది. పాతనోట్లను రద్దు చేసి కొత్త రూ.500 నోట్లను తీసుకొచ్చిన సమయంలో దేశంలోని 3 ముద్రణాలయాల నుంచి 8,810.65 మిలియన్ల రూ.500 నోట్లను ముద్రించారు. కానీ అందులో కేవలం 7,260 మిలియన్ల నోట్లు మాత్రమే ఆర్‌బిఐకి చేరినట్లు ఆర్‌టిఐ నివేదిక తెలిపింది. మిగతా 1,760.65 మిలియన్ల నోట్లకు సంబంధించి ఎలాంటి సమాచారం ఆర్‌బిఐ దగ్గర లేదు. భారత్‌లో మూడుచోట్ల కరెన్సీ నోట్లను ముద్రిస్తారు. బెంగుళూరులోని భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణ్ లిమిటెడ్, నాసిక్‌లోని కరెన్సీ నోట్ ప్రెస్, మధ్యప్రదేశ్ దేవస్‌లోని బ్యాంక్ నోట్ ప్రెస్‌లో దేశానికి అవసరమైన కరెన్సీనోట్లను ముద్రిస్తారు. 2016,17 మధ్య కాలంలో 1,662 మిలియన్ల రూ.500ల నోట్లను ముద్రించినట్లు నాసిక్ మింట్ వెల్లడించింది. కాగా ఇదే సమయంలో బెంగళూరులో 5,195.65 మిలియన్లు, దేవస్‌లో 1,953 మిలియన్ల నోట్లను ముద్రించినట్లు ఆర్‌టిఐ ద్వారా వెల్లడయింది. అయితే ఆర్‌బిఐ మాత్రం కేవలం 7260 మిలియన్ల నోట్లే అందినట్లు తెలిపింది. మరో ఆర్‌టిఐ దరఖాస్తు ద్వారా పొందిన వివరాల ప్రకారం ఏప్రిల్ 2015 డిసెంబరు 2016 మధ్య కాలంలో నాసిక్ ముద్రణాలయంలో 375.450 మిలియన్ల కొత్త రూ. 500 నోట్లను ముద్రించారు. కానీ ఆర్‌బిఐ మాత్రం కేవలం 345 మిలియన్ల నోట్లు మాత్రమే వచ్చినట్లు చెబుతోంది. కనిపించకుండా పోయిన మొత్తం 1760.65మిలియన్ల నోట్లలో 210 మిలియన్ల నోట్లు ఏప్రిల్ 2015 నుంచి మార్చి 2016 మధ్యకాలంలో ముద్రించినట్లు తేలింది. అయితే నవంబరు 2016లో కేంద్రంనోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాతే కొత్తనోట్లను తీసుకొచ్చారు. కానీ ఆర్‌టిఐ వివరాల ప్రకారం 2015లోనే ముద్రణాలయాల్లో కొత్త నోట్లను ముద్రించినట్లు తెలుస్తోంది. ఒకవేళ రూ.88.032.5 కోట్ల విలువైన నోట్లు కనిపించకుండా పోయిన విషయం వాస్తమే అయినా దీనిపై మాత్రం స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు గతంతో పోలిస్తే 2022,23 ఆర్థిక సంవత్సరంలో గుర్తించిన రూ.500 నకిలీ నోట్ల సంఖ్య 14.4 శాతం మేర పెరిగినట్లు ఇటీవల విడుదల చేసిన వార్షిక నివేదికలో ఆర్‌బిఐ వెల్లడించింది. మొత్తం 91.110 నోట్లను గుర్తించినట్లు చెప్పింది. కాగా నిలిపివేస్తున్నట్లు మే 19న ఆర్‌బిఐ వెల్లడించిన సంగతి తెలిసిందే. సెప్టెంబరు 30 లోగా ప్రజలు తమ వద్దనున్న రూ.2000 నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవాలని కోరింది.

### పాఠశాలలో మారణహోమం..

## తిరుగుబాటుదారుల దాడిలో 26 మంది మృతి!




**కంపాలా, జూన్ 17:** ఉగాండాలో దారుణం చోటు చేసుకుంది. కాంగో సరిహద్దు సమీపంలో ఉన్న ఎంపాండ్వే పట్టణంలోని ఓ పాఠశాలపై సాయుధ తిరుగుబాటుదారులు జరిపిన దాడిలో 26 మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. అల యిడ్ డెమొక్రటిక్ ఫోర్సెస్‌కు చెందినవారే ఈ దాడులకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడిం చారు. 20 నుంచి 25 మంది తిరుగుబాటుదారులు ఇక్కడి లుబిరిరా సెకండరీ పాఠశాలపై దాడులు జరిపారు. అనంతరం వసతి గృహానికి నిప్పుపెట్టారు. ఇప్పటివరకు 26 మృతదేహాలను వెలికితీశాం. మరో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇక్కడి ఆహార శాలనూ వారు దోచు కున్నారు' అని తెలిపారు. దాడి అనంతరం తిరుగుబాటుదారులు కాంగో దేశంలోని విరుంగా జాతీయపార్కు దిశగా పారిపోయినట్లు గుర్తించామని, వారిని వెంటాడుతున్నామని పోలీసులు చెప్పారు. పరారయ్యే ముందుపలువురిని అపహరించుకుపోయినట్లు వెల్లడయ్యాయి. ఇదిలా ఉండగా, 1986 నుంచి అధికారంలో ఉన్న ఉగాండా అధ్యక్షుడు యోవేరి ముసెవెని పాలనను ఎడిఎఫ్ వ్యతిరేకిస్తోంది. 2001లో ఉగాండా సైన్యం ఎదురుదాడులతో తూర్పు కాంగోలోకి పారిపోయి, అక్కడి నుంచి హింసకు తెగబడు తోంది. ఎడిఎఫ్‌కు ఇస్లామిక్ స్టేట్ గ్రూప్‌తోనూ సంబంధాలు ఉన్నాయి. దీంతో ఎడిఎఫ్ తిరుగుబాటుదారులను అణచివేసేం దుకు ఉగాండా ప్రభుత్వం వైమానిక, ఫిరంగి దాడులు చేపడుతోంది.

## దేశంలో తాజాగా కరోనా కేసులు 108

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 108 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,390 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,514 మంది కోలుకోగా 1983 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,893 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,635కి చేరగా, 80,20,936 మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,843కి చేరింది. అందులో 68,33,750మంది కోలుకున్నారు. 71,936మంది మరణించారు.

# ఒడిశా రైలు ప్రమాదంలో 291కి పెరిగిన మృతులు



**భువనేశ్వర్,జూన్ 17:** ఒడిశాలోని బాలేశ్వర్‌వద్ద జరిగిన మూడు రైళ్లప్రమాదంలో మృతుల సంఖ్య ఇప్పటివకి 291కి పెరిగింది. బీహార్‌కు చెందిన ఒక ప్రయాణీకులు ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ మృతిచెందడంతో మొత్తంమృతుల సంఖ్య 291కి పెరిగిందని రైల్వే అధికారులు తెలిపారు. 32 ఏళ్ల సాహిల్ మన్సూర్ భాగల్పూర్ జిల్లాలోని రోషన్‌పూర్‌కు చెందినవాడు. ప్రస్తుతం ఐసియు ట్రౌమాకేర్‌సెంటర్‌లో చికిత్స పొందుతూ మ1తిచెందినట్లు తెలిపాడు. చికిత్సలో ఉండగానే గుండెపోటు కారణంగా రోగి చనిపోయినట్లు ఎస్‌సిబి మెడికల్‌కళాశాల ఆసుపత్రి సూపరింటెండెట్ డా.సుధాంశు శేఖర్‌మిశ్రా వెల్లడించారు. మొత్తం తమ ఆసుపత్రిలో 205 మందిరోగులు చేరారని, 46 మంది ఇప్పటికీ చికిత్సల్లోనే ఉన్నారని, వారిలో 13 మంది ఐసియుల్లో ఉన్నట్లు తెలిపారు. ఐసియురోగుల్లో ఇద్దరిపరిస్థితి మరింత విషమంగా ఉందని తెలిపారు. ప్రమాదం జరిగినరోజునాటికి 287మంది చనిపోయినట్లు తేల్చారు.1208మంది తీవ్రగాయాలపాలయినట్లు అధికారులు తెలిపారు. షాలిమార్ చెన్నైసెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్, బెంగళూరు హౌరా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్,మరో గూడ్సు రైలు ఒకదానినొకటి ఢీకొనడంతో ప్రమాదానికి లోనయ్యాయి.కోరమాండల్‌ఎక్స్‌ప్రెస్ ట్రాక్‌పైనే నిలిపిన గూడ్స్ ఎక్స్‌ప్రెస్‌ను ఢీకొనడంతో రైలు బోగీలు పక్కట్రాక్‌పై పడ్డాయి. అలాగే ఇప్పటివరకూ 81 మంది మృతదేహాలను ఎవ్వరూ గుర్తించలేదని, భువనేశ్వర్ ఎయిమ్స్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు.70మందివరకూ రక్తనమూనాలు డిఎన్ఎశాంప్లింగ్ కోసం ఇచ్చనట్లు తేలింది. ఢిల్లీకేంద్రంగా ఉన్న సిఎఫ్ఎస్ లేబ్‌కు లేఖరాసి డిఎన్ఎ శాంప్లింగ్ పరీక్షల నివేదికలను కనీసం 15మందికి పంపించాలని దీనివల్ల వారి కుటుం బసభ్యులు మృతదేహాలనుతీసుకెళ్లేందుకు ఆతృతతో ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

## 'కాంగ్రెస్‌లో చేరడం కంటే..బావిలో దూకి చావడం మేలు': నితిన్ గడ్కరీ



**నాగ్‌పూర్, జూన్ 17:** కాంగ్రెస్‌లో చేరడం కంటే బావిలో దూకి చనిపోవడమే మేలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కాంగ్రెస్‌లో చేరవలసిందిగా దివంగత కాంగ్రెస్ నేత శ్రీకాంత్ జిచ్కర్ కోరినప్పుడు తాను ఈ మేరకు ఆఫర్‌ను తిరస్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ 60 యేళ్లలో చేసిన పనికంటే బిజెపి 9యేళ్లలోనే రెండింతల పనిచేసినట్లు చెప్పారు. బిజెపి 9యేళ్ల పాలపై మహారాష్ట్రలోని బాంద్రాలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు. ఈ క్రమంలో తన రాజకీయ జీవితం తొలి నాళ్ల నాటి విషయాలను పంచుకున్నారు. అయితే గడ్కరీ రాజకీయ జీవితం అంతా ఆర్ఎస్ఎస్‌తో ముడిపడి ఉంది. ఎబివిపి నుంచి విద్యార్థి నాయకునిగా మొదలైన ఆయన ప్రస్థానం ఆర్ఎస్ఎస్ విలువలతో రాజకీయ జీవితం ప్రారంభమైంది. పార్టీ కోసం నిజాయితీగా కష్టపడి పని చేసే కార్యకర్తగా నితిన్ గడ్కరీ మంచి పేరు సంపాదించుకున్నారు. మన దేశ ప్రజాస్వామ్య చరిత్రను మర్చిపోవద్దు. గతం నుంచి మనం నేర్చుకోవాలి. కాంగ్రెస్ నేత 60 యేళ్లలో గరీబి హఠావో అనే నినాదాన్ని ఇచ్చింది. కానీ నెరవేర్చలేకపోయింది. స్వప్రయోజనాల కోసం మాత్రమే పని చేసింది అని గడ్కరీ అన్నారు. దేశాన్ని అసలైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో ప్రధాని మోడీ సఫలుడయ్యాడని కొనియాడారు.

# ఢిల్లీ ఎయిర్‌పోర్టులో పట్టుబడిన రూ.26 కోట్ల కొకైన్

### థెర్మోకోల్ బాల్స్‌లో రవాణా చేస్తుండగా పట్టుకొన్న పోలీసులు



**న్యూఢిల్లీ,జూన్ 17:** థెర్మోకోల్ బాల్స్‌లో కొకైన్‌ను ఉంచి రవాణాచేస్తున్న భారీ మొత్తాన్ని డిఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. ఢిల్లీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో సుమారు 26.5 కోట్ల విలువైన కొకైన్‌ను రికవరీ చేసినట్లు డిఆర్ఐ ప్రకటన విడుదలచేసింది. ఢిల్లీజోనల్ యూనిట్ అధికారులు ఒక కొరియర్ కన్సైన్‌మెంట్ వస్తు న్నట్లు సమాచారం అందుకున్నారు. ఢిల్లీ ఎయిర్‌పోర్టులోని కొత్త కొరియర్ టెర్మినల్‌కు ఈ కన్సైన్‌మెంట్ వస్తున్నట్లు తేలింది. దీనితో ఆ టెర్మినల్‌వద్ద విస్తృత పరిశీలనచేసిన అధికారులు 1922 గ్రాముల కొకైన్‌ను పట్టుకున్నారు. మార్కెట్ విలువ 26.5కోట్లుగా ఉంటుందని డిఆర్ఐ ప్రకటించింది. రెండు బాక్సుల్లో బ్రెజిల్ లోని సావోపోలో నగరంనుంచి ఈ కన్సైన్‌మెంట్ వచ్చిందని, అలంకారానికి వినియోగించే సామగ్రిగా కన్సైన్‌మెంట్‌ను పేర్కొంటూ రవాణా చేసారని డిఆర్ తెలిపింది. ఈబాక్సుల్లో రెండు క్రిస్టల్ గ్లాస్ బాక్సులు ఉన్నాయని, ఒక్కొక్క బాక్సులో ఉన్న ఈ గాజు గిన్నెలతోపాటు వందలాది థెర్మోకోల్ బాల్స్ ఉన్నట్లు గుర్తించారు. ఈ బాల్స్‌ను గ్లాస్‌సామగ్రి దెబ్బతినకుండా ఉంచినట్లు డిఆర్ఐ తెలిపారు. అయితే సమగ్రపరిశీలనలో ఈ థెర్మకోల్ బాక్సుల్లోనే కొకైన్‌ను ఉంచి రవాణాచేసారు.ఈ బాల్స్ స్వల్పంగా ఒకటిరెండు గ్రాముల బరువుతో కనిపించాయి. ఒక థెర్మోకోల్ బాల్‌ను పగులకొట్టి పరిశీలించిన అధికారులకు మొత్తం పదివేల థెర్మోబాల్స్‌లో ఈ కొకైన్‌ను ఉంచినట్లు తేలింది. తెల్లటిరంగుతో ఉన్న పౌడర్ ఈ బాల్స్‌లో ప్యాక్‌చేసి ఉంచినట్లు డిఆర్ఐ వివరించింది. పరీక్షల్లో ఈ పౌడర్ కొకైన్‌గా తేలింది. మొత్తం 1922 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**బహనాగా బజార్ (బాలాసోర్) రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులందరికీ/దగ్గరి రక్తసంబంధీకులకు ప్రకటన**

12841 షాలిమార్ -MGR చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మరియు 12864 SMVB హౌరా ఎక్స్‌ప్రెస్ బహనాగా బజార్, జిల్లా-బాలాసోర్ (ఒడిశా) వద్ద ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులు/దగ్గరి రక్తసంబంధీకులను భారతీయ రైల్వే ఇందుమూలంగా అభ్యర్థించడమేమనగా గుర్తించబడని మృతదేహాలను క్లెయిమ్ చేయడానికి మరణించిన వారితో వారి గుర్తింపు మరియు సంబంధాన్ని ధ్రువీకరించడానికి వారి DNA నమూనాలను ఇవ్వగలరు.

**వేదిక**
**అకడమిక్ బ్లాక్ (కమిటీ రూమ్), AIIMS, భువనేశ్వర్**

దయచేసి దిగువ తెలుపబడిన వ్యక్తులను సంప్రదించగలరు.

**139**
భారతీయ రైల్వే హెల్ప్‌లైన్
శ్రీ దిగంబర్ పాధి, అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్,
మొబైల్ - 8455887604
శ్రీ బిస్వనాథ్ పాధి, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్,
మొబైల్ - 8455885967
శ్రీ బి. తపన్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,
మొబైల్ - 8455885040
శ్రీ వికాస్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,
మొబైల్ - 8455885041
భువనేశ్వర్ రైల్వే స్టేషన్‌లో సహాయం కొరకు: 0674-2534027
ఈస్ట్ కోస్ట్ రైల్వే కంట్రోల్ రూమ్ వద్ద సహాయం కొరకు,
భువనేశ్వర్ 8455885999
మరియు ఖుర్దా రోడ్ వద్ద- 8455887999

PUB/0656 A0927

భారతీయ రైల్వేలు

# 100 రోజుల్లో 1.61 కోట్ల మందికి కంటిపరీక్షలు

## 22.51 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ

## సచివాలయంలో ఘనంగా వేడుకల నిర్వహణ



**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ 100 రోజుల కంటి వెలుగు సంబురాలు సచివాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తోపాటు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు రిజ్వీ, శ్వేతామహంతి, శ్రీనివాస రావు, డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్యులు, సిబ్బంది ప్రతిఒక్కరికి మంత్రి హరీశ్‌రావు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో 1,61 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి చేశామన్నారు.

ఇందులో దృష్టి లోపం ఉన్న వారు 40.59 లక్షల మంది ఉన్నారని తెలిపారు. పరీక్షలు నిర్వహించిన వారిలో 25.1 శాతం మందికి గ్లాసెస్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో 22.51 లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్ అందించామన్నారు. 18.08 లక్షల మందికి ప్రిస్కప్షన్ గ్లాసెస్ కూడా ఉచితంగా పంపిణీ చేశామన్నారు.

మొత్తంగా ఇప్పటి వరకు 24 జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమం పూర్తయిందని మంత్రి తెలిపారు. మిగిలిన 9 జిల్లాల్లో కూడా ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తూ కంటి వెలుగు పరీక్షలను పూర్తి చేయాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కూడా కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మారిన జీవిన విధానం మూలంగా వివిధ రకాల పనిఒత్తిడుల మూలంగా కంటి సమస్యలపై ప్రజలు దృష్టిపెట్టడం లేదని,, అవగాహనా లోపంతో ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున సీఎం కేసీఆర్ మార్గదర్శనంలో కంటి వెలుగు రెండోవిడత కార్యక్రమంగా రాష్ట్రవ్యాప్తంగా జనవరి 18 నుంచి ప్రారంభించినట్టు తెలిపారు.

# 22న అమరవీరుల సంస్మరణ ర్యాలీ

## సిఎం కెసిఆర్ ఆదేశాలతో హైదరాబాద్‌లో నిర్వహణ : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 22న హైదరాబాద్‌లో ఘనంగా ర్యాలీని నిర్వహించనున్నట్టు క్రీడలు, సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. 5వేల మందికిపైగా జానపద, గిరిజన, దక్కనీ కళాకారులు, శాస్త్రీయ కళాకారులు ఈ ర్యాలీలో పాల్గొనాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. 125 అడుగుల ఎత్తయిన భారతరత్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి అమరజ్యోతి వేదిక వరకు అమరవీరుల సంస్కరణ ర్యాలీని నిర్వహించనున్నట్టు మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మరుగునపడిన తెలంగాణ ప్రాచీనకళలకు పూర్వవైభవాన్ని తెచ్చామన్నారు. ఈ కళలను, కళాకారులను గుర్తించి వారికి అమరవీరుల సంస్మరణ ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ర్యాలీలో తెలం గాణకు చెందిన డప్పుల కళాకారులు, ఒగ్గుడోలు, బోనాలు, కోలాటం, గుస్సాడి, కొమ్ముకోయ, లంబాడీ, రాజన్న డోలు, చిందు యక్షగానం, బోనాలు, పోతురాజుల విన్యాసాలు, బతుకమ్మలు, షేరి బాజా, మర్ఫాలతో పాటు పేరిణి, కూచిపూడి, భరతనాట్యం, కథక్‌వంటి శాస్త్రీయ నృత్యకళాకారులు శకటాలపై తమ కళా ప్రదర్శ నలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.



బిసి డిక్లరేషన్ తీర్మానాలను చైర్మన్ వకుళాభరణంకు అందజేస్తున్న కన్వీనర్ సమ్మయ్య, ప్రొఫెసర్ మురళీమనోహార్, సతీష్‌కొట్టే తదితరులు

# బిసిల అభ్యున్నతికి తోడ్పాటు అందించండి

## కమిషన్ చైర్మన్‌కు బిసి డిక్లరేషన్ ప్రోగ్రాం కమిటీ వినతి

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బిసిల అభ్యున్నతికి అన్ని విధాలా తోడ్పాటు అందించాలని బిసి డిక్లరేషన్ ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ దేవల్ల సమ్మయ్య బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌ను విన్నవించారు. శనివారం బిసి కమిషన్ కార్యాలయంలో ఇటీవల ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించిన బిసి డిక్లరేషన్ కార్యక్రమంలో రూపొందించిన బిసి డిక్లరేషన్ 2023 తీర్మాణాలను కమిషన్ చైర్మన్‌కు అలాగే సభ్యులు కిశోర్‌గౌడ్‌కు అందజేశారు. ఈసందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్ల పూర్తయినా బిసిల పరిస్థితిలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి మధ్యతరగతిలో కొనసాగుతూ ఎలాంటి ముందడుగు లేకుండా జీవితాలను వెల్లదీస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థల్లో సైతం పనిచేసే బిసి ఉద్యోగుల పట్ల తీవ్ర వివక్ష కొనసాగుతుందని విద్యుత్ సంస్థల్లో సుమారు తొమ్మిదేళ్లగా డైరెక్టర్‌గా ఉన్నత వర్గాలకు చెందిన వారు కొనసాగుతూ బిసి ఇంజనీర్లు, ఉద్యోగులతో మాట్లాడేందుకు సైతం ఇష్టపడటం లేదని అన్నారు. విద్యుత్ సంస్థలే కాకుండా ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న అన్ని శాఖలల్లో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికీ కుల వృత్తులు నమ్ముకుని జీవిస్తున్న వారి పరిస్థితి మరింత అగమ్య గోచరంగా ఉందన్నారు. ఎంతోమంది బిసికులాలవారు వ్యవసాయ కూలీలుగా కొనసాగుతూ కడు పేదరికం అనుభిస్తున్నారని వారికి వ్యవసాయ భూమి అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బిసి కమిషన్ ప్రొఫెసర్ మురళీ మనోహార్, సతీష్ కొట్టే, చక్రపాణి, శ్రీనివాస్, జ్యోతిరాణి, రాజేశ్వరి, శ్వేత తదితరులుపాల్గొన్నారు.

# హరగోపాల్‌పై 'ఉపా' కేసు ఎత్తివేయడాన్ని స్వాగతించిన వామపక్షాలు

## సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసును ఎత్తివేస్తూ ఆదేశించడాన్ని వామపక్షాలు స్వాగతిస్తున్నాయి. ప్రజా సమస్యలపై పోరాడే వాళ్ళ గొంతులు నొక్కడానికి ప్రభుత్వాలు ఉపా చట్టాన్ని ప్రయోగిస్తున్నాయని.. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే ఈ చట్టాన్ని ఎత్తివేయాలని సీపీఐఎంతోపాటు వామపక్షాలు, ప్రజాతంత్రవాదులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసును ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం డీజీపీని ఆదేశించడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ స్వాగతిస్తుందని తమ్మినేని తెలిపారు. ఇతరులపై పెట్టిన కేసులను కూడా ఎత్తివేయాలని సీపీఎం కోరుతుందన్నారు. భవిష్యత్‌లోనూ తెలంగాణ రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయరాదని కోరుతున్నట్టు ప్రకటనలో తమ్మినేని పేర్కొన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పద్మజాషాతో సహా 152 మందిపై పెట్టిన ఉపా కేసును ఎత్తివేస్తున్నట్టు తీసుకున్న నిర్ణయం సంతోషదాయకమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీఎం కేసీఆర్ సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ ఉపా చట్టాన్ని దేశవ్యాప్తంగా ఎత్తివేయడానికి ప్రజాతంత్ర వాదులు, ప్రజాస్వామ్యాన్ని కోరేవారు, ప్రజాస్వామ్య పాలకులు ఈ ఉపా చట్టాన్ని ఎత్తివేయడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# బిసిలకు లక్ష సాయం నిరంతర ప్రక్రియ

- ప్రతి నెలా 15న పథకం గ్రౌండింగ్
- మంత్రి గంగుల అధ్యక్షతన

## సమావేశమైన కేబినెట్ సబ్‌కమిటీ

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనుకబడినవర్గాల కుల వృత్తుల్లోని చేతివృత్తుల వారి జీవన ప్రమాణాలు పెంచడానికి కేసీఆర్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బీసీలకు రూ. లక్ష పథకంపై శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమయింది. సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. పథకం తొలిదశ అమలును బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం కేబినెట్ సబ్ కమిటీకి వివరించారు. అమలు తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కేబినెట్ సబ్‌కమిటీలోని మంత్రులు అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ నిరంతరం తపిస్తారని, కుల వృత్తుల్లోని చేతివృత్తుల వారికి చేయూతనిచ్చేందుకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రత్యేకంగా రూ. లక్ష సాయాన్ని ప్రకటించారని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. శనివారం వరకు 2,70,000 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదైనట్టు మంత్రి తెలిపారు. ముందుగా అర్హత కలిగిన వారిలో అత్యంత పేదవారికి అందజేస్తూ ప్రతినెలా 5వ తేదీలోపు కలెక్టర్లు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి పంపించాలని.. ఇన్‌ఛార్జి మంత్రులు ధ్రువీకరించిన జాబితాలోని లబ్ధిదారులకు ప్రతినెలా 15వ తేదీన స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేస్తామన్నారు. దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఏ అధికారికి గానీ, ఏ ఆఫీసులో గానీ దరఖాస్తులను ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎంపికైన లబ్ధిదారులు నెలరోజుల్లోపే తమకు వచ్చిన, కావల్సిన పనిముట్లను సామాగ్రిని కొనుక్కోవాలని సూచించారు.

# డిజిపిని కలిసిన కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రైతులకు బేడీలు వేసిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. శనివారం కాంగ్రెస్ సీని యర్ నేతల బృందం డిజిపి అంజనీకుమార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. టిపిసిసి వర్కింగ్ మహేష్‌కుమార్ గౌడ్ సీనియర్ నేతలు వి.హనుమంతరావు, కోదండరెడ్డిల ఆధ్వర్యంలోని బృందం డిజిపిని కలిసారు. ఈ సందర్భంగా రైతులకు బేడిలు వేసిన విషయాలను డిజిపి దృష్టికి తీసుకుని వచ్చారు. రీజినల్ రింగ్‌రోడ్డులో భూములు కోల్పోయిన రైతులపై పెట్టిన కేసులు కొట్టేయాలని కాంగ్రెస్ నేతలు కోరారు. అదేవిధంగా రైతులకు బేడీలు వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నకిలీ కేబుల్‌వైర్ అమ్ముతున్న వ్యాపారి అరెస్టు




టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన నకిలీ కేబుల్ వైర్ బండిళ్లు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** కేబుల్ వైర్ సరఫరాలో పేరున్న ఫినోలెక్స్ కేబుల్ వైర్స్ సంస్థ పేరిట నకిలీ వైర్‌ను అమ్ముతున్న ఓ వ్యాపారిని టాస్క్‌ఫోర్స్ పోలీ సులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి లక్షా 75 వేల రూపాయల నకిలీ వైర్ బండిళ్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. కాచిగూడ కు చెందిన ముకుల్ దుగర్ (24) చిరు వ్యాపారి. కోఠిలోని జైన్ మార్కెట్‌లో ఇతను శ్రీ బాలాజి ఎంటర్‌ప్రైజెస్ పేరిట ఓ దుకాణం వుంది. ఇందులో కరెంటు వైర్‌లను అమ్ముతుంటాడు. అయితే కొంతకాలంగా ఇతను ఫినోలెక్స్ కేబుల్ వైర్స్ సంస్థ పేరిట నకిలీ వైర్ ను అమ్ముతున్నాడు. ఢిల్లీకి చెందిన అనిల్ అనే వ్యక్తి ఇతనికి ఈ నకిలీ వైర్‌ను అమ్ముతున్నాడు. కాగా ఫినోలెక్స్ కంపెనీ తమ ఉత్పత్తులకు నకిలీ సరుకును విక్రయించే వారిపై నిఘా వుంచగా ముకుల్ దుగర్ నడుపుతున్న దుకాణం సంగతి వెలుగు చూసింది. దీనిపై ఆ సంస్థ నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులతో పాటు సుల్తాన్‌బజార్ పోలీసులు శుక్రవారం రాత్రి దాడిచేయగా ముకుల్ దుగర్ గోల్‌మాల్ వ్యవహారం బట్టబయలయ్యింది. ఈ సందర్భం గా ఇతని దుకాణంలో లక్షా 50 వేల రూపాయల విలువచేసే నకిలీ ఫినోలెక్స్ వైర్ బండిళ్లు పెద్ద మొత్తంలో పట్టుబడ్డాయి. దీంతో నిందితుడు ముకుల్ దుగర్‌ను అరెస్టు చేసి, తదుపరి విచారణ నిమిత్తం సుల్తాన్ బజార్ పోలీసులకు అప్పగించారు. సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం ఈ దా డులు నిర్వహించింది.

## తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలపై

# కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎస్ టెలీకాన్ఫరెన్సు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న తాగునీటి పండగ, హరిత దినోత్సవం, విద్యాదినోత్సవం, అధ్యాత్మిక దినోత్సవాలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్షించారు. శనివారం జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 25 నియోజకవర్గాల్లో జలమండలి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జలమండలి ఎండి దానకిషోర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలను ఒక నోడల్ అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా స్థానికులతో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మిషన్ భగీరథకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో వాటర్ బోర్డు కార్మికులు, ఆయా స్వచ్ఛంద సంస్థలకు సన్మానం కూడా జరుగుతుందని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలు కూడా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్‌ల వద్ద సిస్టమ్ పనితీరు గురించి ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈఎస్‌సి కృపాకర్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలోనప్రతి గ్రామంలో దాదాపు 100 మందిని ఫిల్టర్ బెడ్‌ల వద్దకు తీసుకుని వెళ్లి ఫిల్టర్ బెడ్ ప్రక్రియను వెల్లడిస్తామన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్లతో సంప్రదింపులు జరిపి అన్ని గ్రామపంచాయితీల్లోని ఓహెచ్ఎస్ఆర్‌ల దగ్గర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు సైతం పాల్గొంటారన్నారు. సోమవారం జరిగే హరిత దినోత్సవం కార్యక్రమం వివరాలను పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ జిల్లా కలెక్టర్లకు వివరించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పట్టణాలు, గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం విరివిగా చేపట్టాలన్నారు. అందులో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రైవేటు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో జరిగే హరితహారంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రదర్శించాలన్నారు. మండల స్థాయి కార్యక్రమాలకు ప్రచార సామాగ్రిని కూడా తరలించాలసి సిఎస్ అధికారులకు సూచించారు. హరిత దినోత్సవంలో అన్ని అర్బన్ పార్కులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, వాటిని సందర్శించేలా ప్రజలను ప్రోత్సాహించాలన్నారు. మొక్కల పెంపకం ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగే విధంగా చూడాలన్నారు. విద్యాదినోత్సవం సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి కరుణ మాట్లాడుతూ అన్ని గ్రామల్లో ప్రభుత్వ పాఠశాలలో చేర్పుల ప్రాధాన్యతను తెలియజేస్తూ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఆ రోజున పాఠశాలలోన జాతీయ జెండాను ఎగురవేసి, తొమ్మిది సంవత్సరాల విద్యారంగంలో పాఠశాల ప్రగతి, విద్యారంగంలో సాధించిన విజయాలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. పాఠశాలల్లో యూనిఫాం, ట్యాబ్‌లు, డిజిటల్ క్లాస్ రూంల ప్రారంభోత్సవం, అనుబంధ పోషకాహారం కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రవలు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బందికి సన్మానం ఉంటుందన్నారు.

ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో దీపాలంకరణ, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అధివృద్ధికి ప్రత్యేక పూజలు, చండీహోమాలు, వేదపారాయణం, ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమిషనర్ అనిల్‌కుమార్ తెలిపారు. చర్చీలు, మసీదులలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్‌లను, అధికారులను, సిబ్బందిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వివిధ కార్యక్రమాలను అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయన్నారు.




మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్‌పి ఉమేందర్

# కిలాడీ లేడీ ఘరానా మోసం

## రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ రూ. 50 లక్షలు వసూలు

### ఆదిలాబాద్ అడ్డాగా మోసానికి తెరలేపిన నిందితురాలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ అడ్డగా మోసపూరిత కార్యకలాపాలు కొనసాగిస్తున్న, బొక్కల గూడానికి చెందిన కిలాడీ లేడి తోట రజితను పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లో ఉండే ఆమె అన్న వరసైన శేషగిరి రావుతో కలిసి నిరుద్యోగులే టార్గెట్‌గా రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ, నిరుద్యోగుల నుండి 5లక్షల నుండి 8 లక్షల వరకు ఖర్చు అవుతుందని మాయ మాటలు చెప్పి, 50లక్షల రూపాయల వరకు మోసపూరితంగా వసూలు చేసినట్లు డి.ఎస్.పి ఉమేందర్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ మోసాలకి పాల్పడిన తోట రజిత అనే యువతిని బాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. ఈమె వలలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉండడం గమనార్హం. సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో ఉండి, సమాజానికి హితువు చేసే ప్రభుత్వ ఉపాధ్యాయులు, లెక్చరర్లు ఇలాంటి వారి మోసపూరిత మాటలు నమ్మి వారి పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించడం కోసం అక్రమ మార్గం ఎంచుకోవడం దురదృష్టకరమని, ఇలాంటి వారి మాటలు నమ్మి ఎలాంటి పరీక్షలు లేకుండా సులభంగా ఉద్యోగాలు పొందాలనే వారు ఇప్పటికైనా కళ్ళు తెరవాలని ఆయన కోరారు.

# ఉద్యమకారులపై అక్రమ కేసులతో కుట్ర

## ప్రజాసంఘాల నేతలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులపై అక్రమకేసులు పెట్టి ప్రజా ఉద్యమాలను నిర్మూలించాలని కుట్రలు పన్నుతోందని వక్తలు విమర్శించారు. ప్రజాసంఘాల నేతలపై పెడుతున్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయడంతో పాటు' ఉపా' చట్టాన్ని రద్దు చేయాలని వక్తలు డిమాండ్ చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రజాసంఘాల నేతలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఉపా చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్బంధ వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరామ్, గాయనీ విమలక్క, ప్రొఫెసర్ పద్మజ, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ వ్యాప్తంగా హక్కుల రక్షణ కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకంగా రూపొందించబడ్డ ఉపా' చట్టాన్ని సమీక్షించాలని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అనేక వ్యాజ్యాలు కనీసం విచారణకు కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఈ చట్టాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో దేశ వ్యాప్తంగా ఉద్యమించాలని, అత్యంత పాశవికంగా సెక్షన్‌లు 43డి బెయిల్ పొందడానికి వీలులేని విధంగా కఠినతరంగా రూపొందించారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజాస్వామిక వాతావరణం నేడు కనిపిస్తోందని, నిజానికి ఉమ్మడి రాష్ట్రంలో కూడా అమలు కానీ నిర్బంధ విధానాలు నేడు అమలుచేస్తున్నారని అన్నారు. వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మేధావులు తక్షణం స్పందించి నిర్దిష్ట కార్యాచరణలోకి వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

# ప్రజా సమస్యలను వింటూ ముందుకుసాగిన భట్టి పాదయాత్ర



**ప్రభాతవార్త, నల్లగొండ :** సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం నియోజకవర్గంలోని జి. చెన్నారం, కొత్తపల్లి, కొతాల్‌గూడ, నల్లగొండ క్లాక్ టవర్ మీదుగా పానగల్ వరకు కొనసాగింది. భట్టి పాదయాత్రకు దారి పొడవునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ భట్టి పాదయాత్రను ముందుకు కొనసాగించారు. ఆయా గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులు, వృద్ధులు, దివ్యాంగులు, ధరణి, భూబాధితులు, రైతులు భట్టి విక్రమార్కను కలిసి వారి సమస్యలను ఏకరువు పెట్టారు. కొత్తపల్లి గ్రామంలో డిగ్రీ చదివి ఉద్యోగం లేక ఉపాధి కోసం టైర్లు పంచర్లు వేసుకుంటున్న అశోక్ తన కన్నీటి గాథను ఆయనకు చెప్పుకున్నారు. వచ్చే ఇందిరమ్మ రాజ్యంలో తప్పకుండా రెండు గదుల ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి అక్కడి నుండి కదిలారు.

### బిఆర్ఎస్, బిజెపి అసలు స్వరూపం బయటపడింది

ఈ సమాజానికి అత్యంత ప్రమాదకారిగా మారిన ప్రధాని మోదీ నాయకత్వంలో ఉన్న బిజెపి ఈ సమాజానికి చీడ అని నిన్నటి వరకు ప్రతి సందర్భంలో మాట్లాడిన సీఎం కెసిఆర్ గవర్నర్‌తో కలిసి వెళ్లి వారి అసలు స్వరూపాన్ని బయటపెట్టారని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇద్దరు కలిసి ఆడుతున్న నాటకంలో రాష్ట్రంలో ఇతర పార్టీల ఉనికి లేకుండా చేయాలన్న వారి కుట్రపూరిత అవలక్షణాలను కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బయటపెట్టిందన్నారు. నిన్నటితో అది మరోసారి నిజమని తేలిపోయిందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఆడుతున్న రాజకీయ క్రీడ గురించి తెలంగాణ సమాజానికి అర్థమైందని తెలియజేశారు.

# బిఆర్ఎస్ పాలనలో పోలీసుల రాజ్యం

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత పోలీసుల రాజ్యం నడుస్తుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మండిపడ్డారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ కార్యక్రమాకు ముఖ్యమంత్రులు,మంత్రులు వచ్చినప్పుడు ప్రతిపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేస్తున్నారన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకు మేధావులు, విద్యావేత్తలపై తెలంగాణ ఉద్యమ కారులపై రాజద్రోహం కేసు పెట్టారు. ప్రొ.హరగోపాల్ ప్రభుత్వానికి, నక్సలైట్ల మధ్య అనేక సార్లు శాంతి చర్చలు జరిపారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై హరగోపాల్ తన గళం వినిపించారన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులపై హరగోపాల్ తన గళం వినిపించారన్నారు. రాజద్రోహం కేసులపై ప్రజా వ్యతిరేకతకు భయపడి కెసిఆర్ వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాజద్రోహం కేసులు పెట్టిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు నక్సలైట్ల అజెండా మా అజెండా అని కెసిఆర్ అన్నారు.

రాజ్యాంగంలోని హక్కుల కోసం పోరాటం చేయాలని ఉంది. ప్రజల తరుపున ప్రశ్నించే వారు ఉండవద్దని కెసిఆర్ భావిస్తున్నారు. ఉపా చట్టం తీసుకురావడం, కేసులు పెట్టడం వేరు అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపా చట్టాన్ని తీసివేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అనేకమంది ధర్నాలు చేయలేదా అంటూ ప్రశ్నించారు.



దీక్షనుద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ రాజేశ్వరరావు


# క్రైస్తవులు, చర్చిలపై దాడులను అరికట్టాలి

## ఎమ్మెల్సీ రాజేశ్వరరావు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జూన్ 17, ప్రభాతవార్త:** మణిపూర్, నాగాలాండ్, అసోం, మిజోరాంలలో క్రైస్తవులపై, చర్చిలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఎమ్మెల్సీ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో హైదరాబాద్ ఉనను ట్రైబల్‌ఫోరం ఆధ్వర్యంలో ఆయా రాష్ట్రాల ప్రజలు శాంతి యుతంగా నిరసన మౌనదీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మద్దతు తెలిపిన అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు మాట్లాడుతూ మణిపూర్‌లో అధికారంలో ఉన్న బీజేపీ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మణిపూర్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పర్యటించి గొడవలకు కారణమైన ఆయుధాలను, వ్యక్తులను గుర్తించకపోగా, అల్లరి మూకలను ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటకలో మైనారిటీలు అందరూ కలసి బిజెపికి బుద్ధి చెప్పారని, రాబోయే రోజుల్లో దేశంలో కూడా బీజేపీ నామరూపాలు లేకుండా పోవటం ఖాయమని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని వీలైనంత త్వరగా పరిస్థితులు అదుపుచేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో హైదరాబాద్ ఉన్న ట్రైబల్‌ఫోరం ప్రతినిధులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి కన్ఫ్యూషన్ ఎక్కువ.. కాన్‌సన్‌ట్రేషన్ తక్కువ!

- పట్టపగలు పచ్చి అబద్ధాలతో పవర్‌పాయింట్ ప్రెజంటేషన్
- మంత్రి హరీశ్‌రావు మండిపాటు



**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ పన్నుల పంపిణీ అనేది రాష్ట్రాల రాజ్యాంగ హక్కని.. పన్నుల పంపిణీ భారతదేశం యొక్క కన్సాలిటేటెడ్ ఫండ్‌లో భాగం కాదని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఫైనాన్స్ కమిషన్ సిఫారసు చేసిన కేంద్ర పన్నుల్లో అన్ని రాష్ట్రాల వాటా 41 శాతం ఉన్నప్పటికీ రాష్ట్రాలు కేంద్ర పన్నుల్లో దాదాపు 30 శాతం మాత్రమే పొందుతున్నాయన్నారు. ఎందుకంటే కేంద్రం పన్నుల భాగస్వామ్య పూల్‌లో భాగం కాని సెస్సులు మరియు సర్‌ఛార్జీలు విధిస్తోంది. పన్నుల పంపిణీలో తెలంగాణ వాటా 2014-15లో 2.8993 శాతం ఉండగా 2021-22 నాటికి 2.102 శాతానికి తగ్గిందన్నారు. కేంద్ర వాటాగా రూ. 1588.08 కోట్లతో తెలంగాణలో 100 శాతం ఇళ్లలకు నల్లాల ద్వారా నీటి సరఫరా చేశామని కిషన్‌రెడ్డి అన్నారు.. నిజామానికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు మిషన్ భగీరథ కింద రూ. 36,000 కోట్లఉ వెచ్చించి 100 శాతం గృహాలకు నీటి సరఫరా చేసిందన్నారు. కేంద్రం ఇస్తున్న మొత్తం మిషన్ భగీరథ నిర్వహణకు కూడా సరిపోదన్నారు. ఇంత పచ్చిగా కిషన్‌రెడ్డి అబద్దాలు ప్రచారం చేస్తారా? అని హరీశ్‌రావు మండిపడ్డారు. రాబడి, వ్యయ ప్రవాహాల మధ్య అసమతుల్యతలను అధిగమించడానికి భారతీయ రిజర్వు బ్యాంక్ ద్వారా అన్ని రాష్ట్రాలకు అందించబడిన స్వల్పకాలిక సదుపాయమే మార్గాలు మరియు సాధనాలు. ఇది రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్పించే సదుపాయమన్నారు. ఈ అడ్వాన్సులపై రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 6 శాతం వడ్డీ రేటును చెల్లించాలి. కేవలం తెలంగాణకే ప్రత్యేకంగా ఆర్‌బీఐ ఏదో చేస్తున్నట్టు కిషన్ రెడ్డి చెప్పడం విడ్డూరమన్నారు. తెలంగాణ నుంచి 2017-18 నుంచి 2022-23 వరకు జీఎస్‌టీ పరిహారం సెస్‌గా రూ. 34,737 కోట్లు వసూలు చేయబడ్డాయి. కానీ తెలంగాణకు దక్కింది కేవలం రూ. 8927 కోట్లే అన్నారు. జీఎస్‌టీ ప్రవేశ పెట్టిన మొదటి రెండేళ్లలో పరిహారంగా వచ్చింది రూ. 169 కోట్లు. ఈ రెండేళ్లలో తెలంగాణ నుంచి వసూలైన జీఎస్‌టీ సెస్ రూ. 10,285 కోట్లు. పరిహారం మొత్తం భారత కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి రాలేదు కానీ జీఎస్‌టీ పరిహార నిధి నుంచి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ పరిహారం చెల్లించిందన్న వాదన సరికాదన్నారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 94(2) ప్రకారం 5 సంవత్సరాల కాలానికి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి రూ. 2250 కోట్లు విడుదల చేయబడ్డాయి. చట్టం ప్రకారం 2019-20, 2020-21, మరియు 2022-23 సంవత్సరాలకు ఎటువంటి మొత్తం విడుదల కాలేదు. కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించి మా పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ ఈ మూడేళ్లకు రూ. 1350 కోట్లు ఎలాంటి కారణం లేకుండా నిలుపుదల చేశారని దీనికి కిషన్ రెడ్డి ఏమీ చెబుతారని మంత్రిహరీష్ రావు ప్రశ్నించారు. రాష్ట్రానికి ఎరువలు సబ్సిడీ రూ. 33వేల కోట్లు ఇస్తున్నట్టు కిషన్‌రెడ్డి చెబుతున్నారని గత ప్రభుత్వాలు ఈ సబ్సిడీ ఇవ్వలేదా.. ఈ రాయితీని తెలంగాణలోని రైతులకు కాకుండా తెలంగాణలో ఉన్న ఎరువుల కంపెనీలకు ఇస్తున్నారని తెలిపారు. ఎరువుల కంపెనీకి ఇచ్చే సబ్సిడీని తెలంగాణ రైతులకు ఇచ్చే సబ్సిడీగా ఎలా పరిగణిస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ఆర్‌బీఐ అనేది స్వతంత్ర సంస్థ కాదని.. కేంద్రం చెప్పు చేతుల్లో ఉండే సంస్థ అని కిషన్‌రెడ్డి చెప్పదలచుకున్నారా అని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ పౌరులకు బ్యాంకులు లోన్లు ఇవ్వాలా వద్దా అనేది బీజేపీ చెబితే జరుగుతుందా.. రకరకాల నిబంధనల ప్రకారమే బ్యాంకులు రుణాలు ఇస్తాయన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ గొప్పతనం ఏముందని కిషన్‌రెడ్డి లేని గొప్పలు చెప్పుకోవడానికి తిప్పలు పడుతున్నారని ఎద్దేవా చేశారు. విభజన చట్టం హామీలు ఎందుకు నెరవేర్చరో కిషన్‌రెడ్డి ఎందుకు చెప్పరని హరీష్ రావు ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వరరూ.. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏమైందన్నారు. బీబీనగర్ ఎయిమ్స్‌కు నామమాత్రంగా నిధులు విడుదల చేసి సత్తా కూడా సిగ్గు పడేలా పనులు జరుగుతుంటే కిషన్‌రెడ్డి కేంద్రం గొప్పతనమని చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. ఆయుష్మాన్ కింద ఇచ్చేది గోరంత ఆరోగ్యశ్రీ కింద మేమిచ్చేది కొండంత రాష్ట్రానికి రావల్సిన బకాయిలపై కేంద్రానికి లేఖలు రాసి అలసిపోయామని మంత్రి హరీష్ రావు అన్నారు. ముందు వాటిని ఇప్పించాలని కిషన్‌రెడ్డిని కోరారు. అసెంబ్లీలో చెప్పాం.. అంతటా చెబుతున్నాం.. చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్టే ఉంది తప్ప జరిగింది లేదు. పన్నుల వాటా సక్రమంగా అమలు చేసి ఉంటే రూ. 33,712 కోట్ల బకాయిలు రాష్ట్రానికి అదనంగా వచ్చేవి ఇలా అన్ని కలిసి తెలంగాణకు న్యాయంగా రావల్సిన లక్షా 35,812 కోట్ల రూపాయలను కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదో కిషన్‌రెడ్డి దగ్గర సమాధానం చెప్పాలన్నారు. ముందు కిషన్‌రెడ్డి ఈ మొత్తాన్ని రాష్ట్రానికి సాధించి పెట్టి మిగతా విషయాలు మాట్లాడాలన్నారు. గుజరాత్‌తో పోలిస్తే తెలంగాణకు ఏమిచ్చారో అది చెప్పాలన్నారు. కిషన్‌రెడ్డి మాట్లాడిన కొన్ని అబద్దాలకు మాత్రమే నేడు సమాధానం ఇస్తున్నామన్నారు. కిషన్‌రెడ్డి అబద్దాల పుట్టను త్వరలోనే పూర్తి ఆధారాలతో కూడిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో బద్దలు చేస్తామని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు.



గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు పంపిణీ చేసిన దృశ్యం

## కెసిఆర్ పాలనలో గిరిజన విద్యార్థులకు స్వర్ణయుగం

### మంత్రి సత్యవతి రాథోడ్

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 17, ప్రభాతవార్త :** గిరిజన విద్యార్థులకు ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో సువర్ణ యుగం అమలవుతున్నదని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్‌లోని గిరిజన ఐఐటి స్టడీ సెటర్ ఆవరణలో గిరిజనోత్సవం నిర్వహించారు. గిరిజన గురుకుల ఐఐటి స్టడీ సెంటర్‌లలో చదువుకుని 2021-22లో ఐఐటి, ఎన్ఐటి, మెడికల్, డెంటల్ కళాశాలలో సీట్లు పొందిన 214 విద్యార్ధులకు ల్యాప్‌టాప్‌లతోపాటు యాభై వేల రూపాయల నగదు చెక్కులను మంత్రి సత్యవతి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో గిరిజన విద్యార్థులకు, ప్రజలకు విద్యా, సంక్షేమ రంగాలలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణ ఏర్పడక ముందు 91 గురు కులాలు ఉండేవని, తెలంగాణ ఏర్పడిన తర్వాత తొమ్మిది సంవత్సరాల్లో అదనంగా మరో 94 గురు కులాలను ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కు దక్కుతుందని తెలిపారు. రాజేంద్రనగర్ ఐఐటి స్టడీ మాదిరిగానే వరంగల్, బపరిగి, హయత్‌నగర్, యాకుత్ పుర ప్రాంతాల్లో నూతనంగా ఐఐటి స్టడీ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి జీవో విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, అదనపు కార్యదర్శి సర్వేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.



శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

## సొంత వ్యవహారంలాగా దశాబ్ది ఉత్సవాలు

### అవి దశాబ్ది దగా ఉత్సవాలు.. 22న నిరసన ర్యాలీలు

### ఖమ్మంలో భారీ సభ నిర్వహిస్తాం

### టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాలను బిఆర్ఎస్ సొంత వ్యవహారంలా చేస్తుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఇది ప్రజలకు అసౌకర్యంగా ఉందని, దీన్ని ఖండించాలన్నారు. గ్రామస్థాయి నుంచి అధికారులందరూ బిఆర్ఎస్ సేవలో మునిగిపోయారన్నారు. పది సంవత్సరాల్లో కెసిఆర్ అటకెక్కించిన హామీలను ప్రజల్లోకి తీవ్రంగా తీవ్రంగా తీసుకెళ్లాలని నేతలకు, కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేసేలా కాంగ్రెస్ నిరసనలు ఉంటాయని స్పష్టం చేశారు. చేరికలపై ఊహాగానాలు వద్దని, చాలా అంశాలు చర్చల దశలోనే ఉన్నాయన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్న తరువాత అధికారికంగా ప్రకటిస్తామన్నారు. శనివారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పొలిటికల్ ఎఫైర్ కమిటీ కన్వినర్‌గా షబ్బీర్ అలీ బాధ్యత వహిస్తారన్నారు. మండల కమిటీలకు సంబంధించిన చాలా ప్రతిపాదనలు వచ్చాయని, 10 రోజుల్లో అన్ని మండల కమిటీలు పూర్తిచేస్తామన్నారు. దశాబ్ది ఉత్సవాలను బిఆర్ఎస్ సొంత వ్యవహారంగా చేస్తుందన్నారు. ఇవి దశాబ్ది ఉత్సవాలు కాదని, దశాబ్ది దగా ఉత్సవాలని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. ఈనెల 22న 119 నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ర్యాలీలు తీయాలన్నారు. గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో పలువురు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరారు.

**పొంగులేటితో రేవంత్‌రెడ్డి భేటీ**

కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నేతలు భారీగానే చేరుతున్నారు. ఇప్పటికే సీనియర్ నేతలు ఇతర పార్టీలకు సంబంధించిన నేతలతో టచ్‌లో ఉండడంతో పాటు పార్టీలోకి చేరే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగానే ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి భేటి అయ్యారు. పొంగులేటి కాంగ్రెస్ పార్టీలో చేరడం దాదాపు ఖాయమని తెలుస్తుంది. ఇందుకు అనుగుణంగా శనివారం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు.

## తెలంగాణలో ఏ పార్టీకి ఎన్ని సీట్లంటే?

### కాంగ్రెస్ సర్వే వివరాలివే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 17:** తెలంగాణ పార్టీల వారీగా ఇటీవల నిర్వహించిన సర్వే వివరాలను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. బిఆర్ఎస్‌కు 37శాతం, కాంగ్రెస్‌కు 34శాతం, బిజెపికి 14శాత ఓట్లు వస్తాయన్నారు. బిఆర్ఎస్‌కు 45 సీట్లు, కాంగ్రెస్‌కు 45 సీట్లు, బిజెపికి 7 సీటగ్లు,ఎంఐఎంకు 7 సీట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరో 15 స్థానాల్లో గట్టి పోటీ ఉంటుందని వివరించారు. గతంలో 24శాతం ఉన్న బిజెపి ఓట్ల శాతం ప్రస్తుతం 14శాతానికి పడిపోయిందని పేర్కొన్నారు. ఎన్నికల నాటికి ఈ పరిస్థితులు మరింత మెరుగుపడతాయని భావిస్తున్నట్లు చెప్పారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరుతారని రేవంత్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్ణయాలను రేవంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.

## 'దళిత బంధు' పథకాన్ని పరిశీలించిన పంజాబ్ మంత్రి బాల్జిత్‌కౌర్

**తుర్కపల్లి ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసలమర్రిలో శనివారం దళిత బంధు పథకాన్ని పజాంబ్ రాష్ట్ర సామాజిక న్యాయం, అల్పసంఖ్యాక వర్గాల శాఖ మంత్రి బాల్జిత్‌కౌర్, పంజాబ్ బృందం సభ్యులు అమలుతీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వాసాలమర్రి గ్రామంలో 'దళిత బంధు' పథకం తీసుకున్న గ్యార అందాలు తీసుకున్న డోజర్ యూనిట్‌ను, చిన్నూరి లక్ష్మి తీసుకున్న ఆటో ట్రాలీ, కూరగాయల వ్యాపారంను, చిన్నూరి కైలాస్ గూడ్స్ వాహనమును, చిన్నూర మల్లేశ్వరి కారు, దుబ్బాసి లక్ష్మి కిరాణము, బుర్ర కాయల బాలమణి కిరాణ దుకాణం, బొల్లారం రాములు గొర్రెల యూనిట్ను, చిన్నూరి చంద్రమ్మ కారం గిండీని, యూనిట్లను పరిశీలించారు. వారితో ఈ పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ముందు లబ్ధిదారుల గతి స్థితిలు ఏ విధంగా ఉన్నాయని, దళిత బంధు పథఖం వచ్చిన తర్వాత గతిస్థితులు ఏ విధంగా మారాయి అని అడిగి తెలుసుకున్నారు. ఈ పథకంపై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## బిపర్జాయ్ తుపాన్ నేపథ్యంలో ఎల్ఐసి నిబంధనల సడలింపు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** బిపర్జాయ్ తుపాను సందర్భంగా జీవిత బీమా సంస్థ పాలసీ క్లైముల విషయంలో నిబంధనలు సడలించింది. ఈ మేరకు జీవిత బీమా సంస్థ ఛైర్‌పర్సన్ సిద్దార్థ మహంతి శనివారం సంబంధిత ప్రకటన చేశారు. ప్రధాన మంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పథకం పాలసీ విషయంలో బిపర్జాయ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో క్లైముల పరిష్కారంలో నిబంధనలు సడలింపు ఉంటుందని తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన వారి క్లైములను త్వరితగతిన పరిష్కారం చేయబడతాయని వివరించారు. డివిజనల్ స్థాయిలో నామినేట్ కాబడిన నోడల్ అధికారులు ఈ క్లైములను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

## అన్ని గ్రామాలు, పట్టణాలకు 100 శాతం మంచినీటి సరఫరా

### ఫ్లోరోసిస్‌రహిత రాష్ట్రంగా తెలంగాణను గుర్తించిన కేంద్రం



**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ఒకప్పుడు ఎండకాలం వస్తుందటే చాలు తాగునీటి కోసం మహిలలు పడే ఇబ్బందులు వర్ణనాతీతం. బిందెలు పట్టుకుని ఎండలో కిలోమీటర్లు నడిచి తాగునీరు తెచ్చుకునే వారు. పట్టణాల్లో నల్లాల వద్ద బిందెలతో కొట్లాటలు నిత్యకృత్యం. కృష్ణమ్మ చెంతనే పరవళ్లు తొక్కుతున్నప్పటికీ తాగేందుకు గుక్కెడు నీళ్లు దొరకలేదు. వందల అడుగుల లోతునుండే భూగర్బ జలాలు లో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండేది. పాలకుల నిర్లక్ష్యానికి ఫ్లోరోసిస్‌తో ప్రజలు నడి వయస్సులోనే కాళ్లు వంకరపోయి వృద్దులు అయ్యేవారు. చెంతనే గోదావరి ఉన్నప్పటికీ సురక్షిత తాగునీరు అందక ఏజెన్సీ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. దశాబ్దాల పాటు ప్రభుత్వాలను వేడుకున్నప్పటికీ ఫ్లోరోసిస్ సమస్య పరిష్కారం కాలేదు. నాడు చట్ట సభల్లో తాగునీటి సమస్య చర్చనీయాశంమైంది. రహదారులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నాలు, ఆందోళనలు జరిగేవి కానీ ఇప్పుడు కనిపించడం లేదు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం, ఉద్యమనేత కెసిఆర్ ముఖ్యమంత్రి కావడంతో మహిళలకు నీటి కష్టాలు తీరాయి. సిద్దిపేటలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు శ్రీకారం చుట్టిన మంచినీటి పథకాన్ని రాష్ట్రమంతా అమలు చేశారు. రూ.45వేల కోట్ల రూపాయల మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా నీటి సరఫరా జరుగుతుంది. గ్రామాల్లో 100 లీటర్లు, పట్టణాల్ల 135, నగరాల్లో 150 లీటర్ల శుద్ధి చేసిన నీటిని సరఫరాచేస్తుంది. ప్రతి సంవత్సరం 68 టిఎంసిల తాగునీటి సరఫరా చేస్తుంది. 2048 సంవత్సరానికి అనుగుణంగా 86.11 టిఎంసిల నీటిని సరఫరా చేసే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. కృష్ణా, గోదావరి జలాలను మిషన్ భగీరథ ద్వారా తెలంగాణలోని ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తుంది. మిషన్ భగీరథ అనేక అవార్డులు వచ్చాయి. తెలంగాణ ప్రభుత్వ కృషిని ప్రధాని నరేంద్రమోడి మన్ కీ బాత్‌లోనప్రశంసించారు. నీతి అయోగ్, జలశక్తి మంత్రిత్వశాఖ, 15వ ఆర్థిక సంఘంతో పాటు ఏపి, ఉత్తరప్రదేశ్, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడు, మద్యప్రదేశ్, కర్ణాటక, ఒడిషా రాష్ట్రాలు ప్రశంసించాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సురక్షిత తాఉనీటిని నల్లాల అందిస్తున్న రాష్ట్ర తెలంగాణ మాత్రమే. మిషన్ భగీరథ ప్రాజెక్టును 26 సెగ్మెంట్‌లు, 34 సబ్ సెగ్మెంట్‌లుగా విభజించారు.

## గిరిజన విద్యార్థులకు గురుకులాలతోపాటు డిగ్రీ కళాశాలలు

### గిరిజన, మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్

### ఆదివాసీ గిరిజన కళాకారుల నృత్యప్రదర్శనలతో హోరెత్తిన గిరిజనోత్సవం



సభలో ప్రసంగిస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్, క్రిస్టినా జెడ్.చొంగ్తు, శ్రీధర్, సర్వేస్వర్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (రవీంద్ర భారతి), జూన్ 17, ప్రభాతవార్త :** విద్య ఉంటేనే ఎదుగుదల ఉంటుందని ప్రగాఢ నమ్మకంతో ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అన్నివర్గాల వారికి అత్యున్నత నాణ్యమైన విద్యను అందించడానికి శాయశక్తులా కృషిచేస్తున్నారని, అందులో భాగంగా ఆదివాసీ, గిరిజన విద్యార్థులను ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి సర్వతోముఖాభివృద్ధికై గురుకుల పాఠశాలలతోపాటు డిగ్రీ కళాశాలలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని, ప్రస్తుతం రెండు లక్షలకుపైగా గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్యను వీటిలో అభ్యసిస్తున్నారని, ఎస్టీ గురుకులాల్లో చదివిన విద్యార్థుల్లో ఐఐటి, ఎన్ఐటి, ఐఎఎం, ఇంజనీరింగ్, వైద్య కళాశాలలో, కేంద్ర విశ్వవిద్యాలయాల్లో మొత్తం 1310 మంది విద్యార్థులు ప్రవేశం పొందారని తెలిపిన తెలంగాణ రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమశాఖల మంత్రి సత్యవతి రాథోడ్ రాష్ట్రంలో 6శాతమున్న గిరిజన రిజర్వేషన్లను కెసిఆర్ 10శాతానికి పెంచడం వల్ల గిరిజన విద్యార్థులు అత్యధికంగా ఉన్నతవిద్యను అభ్యసిస్తున్నారని, అలాగే రాష్ట్రంలోని 500మంది జనాభా ఉన్న అన్ని గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించి ప్రతీ జీపిలో పంచాయతీ భవనానికి 20లక్షలు మంజూరు, తండాలకు బీటి సీసీ రోడ్లు, గిరిజనుల వికాసానికి ఐటిడిఏ, గిరిజన సంక్షేమశాఖ నుండి వేలాది కోట్లు వెచ్చిస్తున్న ఘనత రాష్ట్రానికి, ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథాకాలు ప్రవేశపెట్టిందని, ప్రతీఒక్క గిరిజనుడు ఆయా పథకాలపై అవ గాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్య దర్శి-కమిషనర్ డా. క్రిస్టినా జెడ్.చొంగ్తు సూచించారు. తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మూడువారాల తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో పలువురు ఆదివాసీ, గిరిజన కళాకారుల పలు సంప్రదాయ, జానపద నృత్యాల ధూంధాం ప్రదర్శనలతో తెలంగాణ గిరిజనోత్సవం హోరెత్తిపోయింది. ఈ ఉత్సవం ముందుగా గిరిజన సాంస్కృతిక బృందాల స్వాగత నృత్యాలతో నేత్రపర్వంగా ప్రారంభమైంది. చివరిగా ముఖ్యఅతిథి మంత్రి సత్యవతి రాథోడ్ తదితర అతిథుల చేతులమీదుగా ఐఐటి/ఎన్ఐటి ప్రవేశాలలో విజయం సాధించిన విద్యార్థులను; పదవ, ఇంటర్ పరీక్షలలో విజయం సాధించిన ఉత్తమ విద్యార్థులు, సిబ్బంది; క్రీడలలో ఉత్తమ విజేతలను జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు.

## నందిగామలో బీహార్ వలసకూలీ కిరాతకం

- కిరాయికి వచ్చి గొంతు కోసి చంపాడు!
- జంటహత్యల హంతకుడిని పట్టుకున్న పోలీసులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి



నందిగామలో జంట హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి

**నందిగామ, జూన్ 17, ప్రభాతవార్త :** ఇంట్లో కిరాయికి దిగిన బీహారు వలసకూలీ దంపతులను ఇల్లు ఖాళీ చేయించినందుకు యజమానిపై కక్ష పెంచుకొని కిరాతకంగా గొంతుకోసి ఇద్దరిని హతమార్చిన సంఘటన రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం వెలుగుచూసింది. ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు 5 గంటలలోపు నిందితుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి శనివారం నందిగామ పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. నందిగామ గ్రామానికి చెందిన ఎర్రగారి పార్వ తమ్మ (60) భర్త ఏడేళ్ల క్రితం చనిపోయాడు. బండకుంట తండాలో అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తూ ఒంటరిగానే జీవిస్తున్నది. ఎవరు తోడులేకపోవడంతో తన చెల్లి కొడుకు కూతురు భానుప్రియ (9)ను తనకు తోడుగా రాత్రి పూట పడుకోబెట్టుకునేది. గత ఏప్రిల్‌లో బీహారు రాష్ట్రం నుండి వచ్చిన దివాకర్ సాహు తన భార్య అంజలితో పార్వతమ్మ ఇంట్లో కిరాయికి దిగాడు. ప్రతిరోజూ భార్య భర్తలిద్దరూ గొడవ పడుతుండడంతో ఇల్లు ఖాళీ చేయమని చెప్పింది. దీంతో దివాకర్ పార్వతమ్మపై కోపం పెంచుకున్నాడు. పథకం ప్రకారం.. ఇల్లు ఖాళీచేసి మరో ఇంట్లోకి అద్దెకు దిగా డు. ఈ నెల 16న అర్ధరాత్రి ఒకటిన్నర గంటల సమయంలో బహిర్భూమికి వెళ్తున్నానని భార్యకు చెప్పి వెళ్లి కంపౌండ్ గోడదూకి గది ఆవరణలో నిద్రిస్తున్న పార్వతమ్మను గొంతు పట్టుకొని ఇటుకతో తలపై బలంగా కొట్టగా ఆమె స్పృహ కోల్పో యింది. ఇది చూసిన భానుప్రియ గట్టిగా అరవగా ఆ బాలికను సైతం కత్తితో గొంతు కోసి చంపాడు. అనంతరం బీరువా తాళంతీసి బంగారు పుస్తెలతాడు, వంకు, వెండి కాలిపట్టి వెయి రూపాయల నగదుతో పారిపోయాడు. ఈ ఘటనపై శశికళ ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టినట్లు తెలిపారు. క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్‌తో విచారించడమే కాకుండా ప్రత్యేక బృం దాలను ఏర్పాటుచేసి శనివారం తెల్లవారుజామున నిందితుని పట్టుకొని, దొంగిలించిన ఆభరణాలు నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. శంషాబాద్ ఎసిపి భాస్కర్ ఆధ్వర్యంలో నిందితుని పట్టుకోవడానికి కృషిచేసిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యను, ఎస్ఓటి బృందాన్ని, నందిగామ పోలీసు సిబ్బందిని డిసిపి అభినందించారు.

## వచ్చే వారంలోనే తెలంగాణలోకి నైరుతి

### రాష్ట్రంలో తగ్గని ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రుతుపవనాల విస్తరణకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 18 నుండి 21 తేదీల మధ్య రుతుపవనాలు విస్తరించేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ఈ నెల 19వ తేదీ నుండి రాయలసీమలో తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని, క్రమంగా కోస్తాంధ్రలోనూ వర్షాలు కురిసే వీలుందని వాతావరణ శాఖ పేర్కొంది. కోస్తాంధ్రలో కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలకు ఆస్కారం ఉందని వివరించింది. అంతేకాకుండా గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించింది. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్‌లో రుతుపవనాలు విస్తరించిన నేపథ్యంలో తెలంగాణలోకి 22 తర్వాత నైరుతి రుతుపవనాలు ప్రవేశించనున్నాయి. తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో విస్తరించేందుకు మరో వారం రోజుల పట్టే అవకాశం ఉందని తెలిపింది. వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు రాయలసీమలోని పుటపర్తి, శ్రీహరికోటలకు చేరుకుని అక్కడే తటస్థంగా ఉండిపోయాయి. దీంతో రుతుపవనాల విస్తరణ జరగక వర్షాలు కురవడం లేదు. ఉష్ణోగ్రతలు కూడా తగ్గింది లేదు. కానీ ఉష్ణోగ్రతలు ఇంతలా అట్టడికిపోవడానికి వాయువ్య గాలులే కారణమని భారత వాతావరణ శాఖ తెలిపింది.

## వ్యవసాయాభివృద్ధి కోసం సహకారం

### వివిధ దేశాలతో ద్వైపాక్షిక సమావేశాలు

### వ్యవసాయ పరిశోధన కోసం అమెరికాతో ఒప్పందాలు

### ముగిసిన జి-20 దేశాల వ్యవసాయ సమావేశాలు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త :** వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా వివిధ దేశాలతో కేంద్రం ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించింది. అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, ఇటలీ, యూరోపియన్ యూనియన్ తదితర దేశాల నేతలు, మంత్రులు, అధికారులతో వ్యవసాయాభివృద్ధిలో ఆయా దేశాల సహకారంపై కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాక మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ చర్చలు జరిపారు. హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు జరుగుతున్న జీ-20 దేశాల సమావేశాలు శనివారంతో ముగిశాయి. ఇందులో వ్యవసాయ, ఆహార భద్రతపై పలు దేశాల ప్రతినిధులతో కేంద్ర మంత్రి ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, జపాన్, ఇటలీ దేశాల వ్యవసాయ మంత్రులు, యూరోపియన్ యూనియన్ వ్యవసాయ కమిషనర్‌తో దేశంలో వ్యవసాయ రంగం యొక్క సమగ్ర అభివృద్ధికి సహకారాన్ని పెంచడం గురించి సంప్రదింపులు జరిపారు. ఈ సందర్భంగా శ్రీ అన్నను ప్రోత్సహించడానికి భారత్ తీసుకుంటున్న చొరవను యూరోపియన్ యూనియన్ కమిషనర్ ప్రత్యేకంగా ప్రసావించారు. వ్యవసాయ సంబంధిత అంశాలపై భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అమెరికా వ్యవసాయ మంత్రి స్మాల్‌తో జరిగిన చర్చల్లో రెండు దేశాలు దాదాపు అన్ని రంగాలను కవర్ చేస్తూ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయన్నారు. అలాగే ప్రజాస్వామ్య విలువలను భారత్‌తో తమ దేశం పంచుకుందని, అనేక సమస్యలపై స్పందిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి తోమర్ మాట్లాడుతూ కోట్లాది మంది రైతులు, వారి కుటుంబాలకు జీవనోపాధిగా ఉన్న వ్యవసాయం భార్ ప్రభుత్వానికి పద్ద ఫోకస్ అన్నారు. కాగా వ్యవసాయ పరిశోధనలో సహకారం కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్‌తో అమెరికా రెండు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ సందర్భంగా తోమర్ మాట్లాడుతూ వ్యవసాయంలో పరస్పర ప్రయోజనకరమైన ఇతర రంగాలకు సహకార పరిధిని విస్తరించే విషయమై పరిశీలనలో ఉందన్నారు.

## ప్రజా సంక్షేమానికి ఎన్నో గొప్పగొప్ప పథకాలు

### ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌దే

### అర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు

**బెజ్జంకి, జూన్ 17, ప్రభాతవార్త :** దేశంలో ప్రజా సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సిఎం కెసిఅర్‌కే దక్కుతుందని రాష్ట్ర అరిథ్క, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అయన పాల్గొని మాట్లాడారు.రైతులకు రైతు బంధు, ఉచితంగా 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించడం జరుగుతుందన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరాతో ఎటు చూసిన పచ్చని పంట పొలాలు కనబడుతున్నాయన్నారు. కరెంటు కోతలతో పక్క రాష్ట్రాలు చేతులెత్తేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం 24 గంటలు ఉచిత కరెంటును సిఎం కెసిఅర్ అందిస్తున్నారని తెలిపారు. తోటపల్లి అన్‌లైన్ రిజర్వాయర్‌తో చుట్టూ పక్కల గ్రామాలకు నీటి ఎద్దడి తీరిందన్నారు. తెలంగాణలో ప్రతి మూల తెలిసిన వ్యక్తి కెసిఅర్ అన్నారు. మహిళల అరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో అరోగ్య మహిళ అనే పథకంతో మహిళల్లో ఎలాంటి వ్యాదులకైనా ఉచితంగా వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## వ్యవసాయ, అనుబంధ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వెటర్నరీ యూనివర్సిటీ, హార్టికల్చరల్ యూనివర్సిటీలతో పాటు, వాటి అనుబంధ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను బైపీసీ స్ట్రీమ్‌లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. నాలుగేళ్ల కోర్సులకు సంబంధించి బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్‌లో 720, బీఎస్సీ (ఆనర్స్) కమ్యూనిటీ సైన్స్‌లో 43, బీఎఫ్ఎస్సీలో 39, బీఎస్సీ (ఆనర్స్) హార్టికల్చర్‌లో 204 సీట్లు, ఐదున్నరేళ్లకు గాను బీవీఎస్సీ అండ్ ఏహెచ్‌లో 174 సీట్లు కేటాయించారు.

## పుట్టబోయే బిడ్డకోసం తొలి కానుక అందింది

టాలీవుడ్ స్టార్ కపుల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, ఉపాసన.. ప్రస్తుతం ఉపాసన నిండు గర్భిణీ.త్వరలోనే వీరికి బిడ్డ జన్మించనుంది.. మెగా ఫ్యామిలీకీ వారసుడు రాబోతున్నాడని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే వీరికి బిడ్డ జన్మించకముందే ఈ జంటకు ఓ అద్భుతమైన బహుమతి వచ్చిందట.. ప్రజల్వ ఫౌండేషన్ తరపు ఈ జంటకు మొదటి కానుక అందింది. వారు పుట్టబోయే బిడ్డ కోసం స్పెషల్‌గా ఓ ఉయ్యాల తయారు చేసి వారికి అందజే



యటం విశేషం.. ఈ విషయాన్ని ఉపాసన స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. ఈ కానుక తమకు ఎంతో బాగా నచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా విడుదల చేసిన వీడియోలో ఉయ్యాల తయారు చేస్తున్న ఫొటోలను కూడ ఆమె షేర్ చేశారు. దీనికి ఉపాసన రాసిన క్యాప్షన్ ఇపుడు అభిమానులను ఆకట్టుకుంటోంది.. ఈ ఉయ్యాల ధైర్యం ఆత్మగౌరవం ఆశకు ప్రతీకగా తన బిడ్డకు గుర్తుండిపోతుందని . ఈ కానుక అందుకున్నందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. తమకు ఉయ్యాల పంపినందుకు స్పెషల్‌గా థాంక్స్ అని అన్నారు.

## వరల్డ్‌వైడ్‌గా అత్యధిక థియేటర్లలో 'స్పై'

యంగ్ టాలెంటెడ్ పాన్‌ఇండియా హీరో నిఖిల్ సిద్ధార్థ్ కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత మరోపాన్‌ఇండియా సినిమా 'స్పై'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. గ్యారీ బిహెచ్ దర్శకత్వం వహించారు. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటిస్తున్న ఈచిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై రాజశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఇండియన్‌ఫ్రీడమ్ ఫైటర్ సుభాష్ చంద్రబోస్ డెత్ మిస్టరీ ఆధారంగా తెరకెక్కుతోంది.. రెండో ప్రపంచ యుద్ధంలో అజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి, లక్షలాది మంది సామాన్యులను సైనికులుగా తయారుచేసి వారిలో యుద్ధ స్ఫూర్తిని నింపిన సుభాష్ చంద్రబోస్,.. యుద్ధసమయంలో 1945లో ప్లేనన క్రాష్‌కు గురయ్యారు. ఆ ఘటనతో భారతీయ



చరిత్ర సుభాష్ చంద్రబోస్ ఆచూకీ కోల్పోయింది.. ఇప్పటికే ఆయన మరణం మిస్టరీగానే మిగిలి పోయింది.. అలాంటి పవర్‌ఫుల్ స్టోరీలో దాగిఉన్న అనే రహస్యాలను ఎంతో రీసెర్చ్ చేసి స్పై చిత్ర కథను నిర్మాత రాజశేఖర్‌రెడ్డి అందించారు. ఈచిత్రం చరిత్రలో నిలిచిపోతుందని మేకర్స్ భావి స్తున్నారు.. పాన్‌ఇండియా రేంజ్‌లో తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో జూన్ 29న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది.. శ్రీచరణ్ పాకాల, విశాల్‌చంద్రశేఖర్ ఇద్దరు కలిసి నేపథ్యసంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ కచ్చితంగా ఇండియన్ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో చరిత్ర సృష్టిస్తుందని మేకర్స్ పేర్కొన్నారు. నిఖిల్ సిద్ధార్థ్, ఆర్యన్ రాజేష్, ఐశ్వర్యమీనన్, సన్యా ఠాకూర్, అభినవ్ గోమటం, మకరంద్ దేశ్‌పాండే, జిషు సేన్ గుప్తా, నితిన్ మెహతా రవివర్మ,కృష్ణతేజ, ప్రిషాసింగ్, సోనియా నరేష్ తదితరులు నటిస్తున్నారు.



## జోరు పెంచేసిన బ్యూటీ !

**అందాల భామ మీరా జాస్మిన్ టాలీవుడ్ తెరను ఒక ఊపుఊపేసింది.. స్టార్ హీరోల సరసన నటించిన మంచి నటిగా పేరుతెచ్చుకుంది.. ఆమె నటించిన చిత్రాలన్నీ దాదాపుగా హిట్‌లుగా నిలిచాయి.. తాజాగా ఆమె మళ్లీ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేయాలని ఫోకస్ చేస్తుం దని తెలు స్తోంది.. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ భామ సోషల్‌మీడియాలో చాలా చురుగ్గా కన్పి స్తోంది. ఎప్పటికపుడు తన ఫొటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇటీవల ఆమె స్విమ్మింగ్ పూల్‌లో తడిసిన అందాలతో దిగిన ఫొటోలు ఆకట్టు కున్నాయి. సమ్మర్‌కు సెట్ క్యూట్ ఫ్రాక్‌లో కన్పించింది. ఈ ఫొటో లకు అభి మాను లు ఫిదా అవుతున్నారు.మళ్లీ మిమ్మల్ని హీరోయిన్‌గా చూడాలని అనుకుం టున్నా మంటూ కామెంట్లు చేస్తున్నారు.**




## అల్లు అర్జున్, శ్రీలీలతో క్యాంపెయిన్

ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' అన్నివర్గాల ప్రేక్షకులకు తిరుగులేని ఎంటర్‌టైన్‌మెంట్‌ను అంది స్తోంది.. ఒరిజినల్స్, బ్లాక్‌బస్టర్ మూవీస్, రియాలిటీ షోస్, టాక్‌షోస్, కొరియన్ డ్రామాస్, హాలీవుడ్ మూవీస్, డెయిలీ సీరియల్స్, పిల్లల కోసం ఆహా కిడ్స్, న్యూస్ అండ్ గేమింగ్ ఇలా అందరినీ మెప్పిస్తూ ముందుకు సాగుతోంది.. కుటుంబం, స్నేహితులతో కలిసి ఎంజాయ్ చేసి మధుర క్షణాలను ఈ మాధ్యమం మనముందుకు తీసుకొస్తోంది.. విభిన్నమైన భావోద్వేగాలను ఈ ప్రపంచానికి అందిస్తున్న ఆహా ఇపుడు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, చార్మింగ్ బ్యూటీ శ్రీలీలతో తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ క్యాంపెయినింగ్‌ప్రారంభించింది.. ఈసందర్భంగా ఆహాకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహారిస్తున్న అల్లు అర్జున్ మాట్లాడారు. ఆహాతో మరోసారి కలిసి పనిచేయటం ఆనందంగా



ఉందన్నారు. మూడేళ్ల ప్రయాణంలో ఆహా ఎందరో ప్రేక్షకుల హృదయాలను గెల్చుకుందన్నారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రేక్షకుల సాధారణ జీవితాల్లో భాగం కావటానికి ఆహా ఎల్లపుడూ ప్రయత్నిస్తూనే ఉంటుందన్నారు. వారి కంటెంట్‌కు 6 ఏళ్ల వయసు నుంచి 65 ఏళ్ల వయసున్నవారి వరకు వీక్షించవచ్చన్నారు. తాజాగా ఆహా ప్రారంభించిన 100శాతం వెరైటీ, 100శాతం తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ క్యాంపెయినింగ్ ఆడియెన్స్ జీవితాల్లోకి మరింత ఆనందాల ను తీసుకొస్తుందన్నారు. ఆహా సిఇఒ రవికాంత్ సబ్నవిష్ మాట్లాడుతూ, మేం ఇదివరకే అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తామని చెప్పామని, ఇపుడు ప్రారంభించిన 100 శాతం వెరైటీ, 100శాతం తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ క్యాంపెయినింగ్ అనేది మా కమిట్‌మెంట్‌ను మరింత పెంచిందనాన్రు. దాన్ని మేం ఇంకో గొప్పగా నిలబెట్టుకుంటామన్నారు. టాలీవుడ్ ప్రముఖ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, ప్రముఖ మై హోం గ్రూప్ సంయక్తంగా 2020లో ఆహాను ప్రారంభించిన సంగతి తెలిసిందే.

## తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా సునీల్‌నారంగ్

తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలక మండలిని ప్రకటించింది. అధ్యక్షునిగా సునీల్ నారంగ్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్స్‌గా విఎల్ శ్రీధర్,వాసుదేవరావు చౌదరి ఎన్నికయ్యారు. సెక్రటరీగా కె.అనుపమ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బాలగోవింద్ రాజ్ తడ్ల, ట్రెజరర్‌గా చంద్రశేఖర్‌రావుతోపాటు 15 మంది సభ్యులతో కూడిన కార్యనిర్వహణ వర్గాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. సునీల్‌నారంగ్ మాట్లాడుతూ, తనను ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు అని తెలపారు. గత ఏడాది కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల పూర్తిసమయం కేటాయించటం సాధ్యపడలేదన్నారు. నాన్న గారు గతించారని, బ్రదర్ అనారోగ్యానికి గురయ్యారని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న నాలుగైదు ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ నేను అందించాల్సిన సహకారం అందించినట్టు తెలిపారు. ఈ ఏడాది కచ్చితంగా సమయం కేటాయించి అందరితో కలిసి సమస్యలు ఉంటే పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికైన విఎల్ శ్రీధర్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామోదర్ ప్రసాద్, తెలుగు ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ తదితరులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడ కలిసి కట్టుగా ముందుకు వెళ్తామన్నారు.



## 'బాగ్ సాలే' రిలీజ్‌కు రెడీ



ప్రేక్షకులకు వినూత్నమైన కథలతో ఆకట్టుకుంటూ తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న యంగ్ హీరోల్లో తనకంటూ ఒక పేరు తెచ్చుకున్నారు శ్రీ సింహా కోడూరి, ప్రణీత్ బ్రహ్మాండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న బాగ్ సాలే సినిమా షూటింగ్ పూర్తిచేఉకుంది. విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రేక్షకుల్లో ఎన్నో అంచనాలను పెంచిన ఈ సినిమా జూలై 7న థియేటర్ల లో విడుదల కాబోతోంది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ వారి అసోసియేషన్‌తో అర్జున్ ధాస్యన్, యష్ గంగినేని, కళ్యాణ్ సింగనమల నిర్మిస్తు న్నారు. అనుకున్నది సాధించాలనుకునే ఒక యువకుడి పాత్ర చుట్టూ తిరిగే ఈ కథ ఆద్యంతం థ్రిల్లింగ్ గా ఉంటుంది. నేహాసోలంకి, రాజీవ్ కనకాల, వైవా హర్ష, సత్య, సుదర్శన్, వర్షిణి తదితరులు నటించారు. ఇప్పటిఏ ఈసినిమా నుంచి విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.. ఈసినిమాకు కాలభైరవ సంగీతం ఒదిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.

## 23న రాబోతున్న 'భారీ తారాగణం'

సదన్, దీపికారెడ్డి,రేఖ నిరోషి కీలకపాత్రలు పోషించిన చిత్రం 'భారీ తారాగణం'. శేఖర్ ముత్యాల దర్శకత్వంలో వివిఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై బివిరెడ్డి నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఈనెల 23న ప్రేక్షకులకు ముందుకు రానుంది.. ఈసందర్భంగా శనివారం దర్శకుడు మీడియాతో మాట్లాడారు. నేను రాసిన కథను నమ్మి నిర్మాత అవకాశం ఇచ్చారన్నారు. సినిమా మీదున్న నమ్మకంతో విడుదలకు నెల రోజుల ముందే నేను డిస్ట్రిబ్యూటర్లు, సన్నిహితులకు షో వేసి చూపించామన్నారు. మంచి స్పందన వచ్చిందన్నారు. పివీఆర్ ఉదయ్‌గారు సినిమాను విడుదల చేయటానికి ముందుకు వచ్చారన్నారు. ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, ఆస్ట్రేలియాలో బిజినెస్‌లో ఉన్న నాకు దర్శకుడు శేఖర్ పరిచయం అయ్యారని, ఆయన చెప్పిన కథ నాకు కనెక్ట్ అయ్యిందన్నారు. వెంటనే ఓకే చేసి షూటింగ్ ప్రారంభించినట్టు తెలిపారు. లవ్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఉంటుందన్నారు. అన్నివర్గాలను అలరించే చిత్రమని తెలిపారు.. వచ్చే ఏడాది ఇలాంటి చిత్రాలెన్నో మా బ్యానర్‌లో నిర్మిస్తామని తెలిపారు.



## ప్రపంచ వ్యాప్తంగా రూ.140 కోట్లు వసూలు

ప్రభాస్,కృతిసనన్, సైఫ్ ఆలీఖాన్ నటించిన 'ఆదిపురుష్' సినిమాప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది.. అడ్వాన్స్ బుకింగ్ కలెక్షన్లతోనే బాక్సాఫీసు వద్ద భారీతుఫాన్ సృష్టించిన ఈసినిమా గ్లోబల్ బాక్సఆఫీస్ వద్ద రూ.140 కోట్లతో అద్భుతమైన ఓపెనింగ్ డే స్పందనను అందుకుంది.. బిజినెస్ పరంగా కూడ ఆదిపురుష్ మొదటి రోజు బాక్సాఫీసును షేక్ చేసింది. టాప్5లో నిలిచిన ఏకైక హిందీ చిత్రంగా రికార్డు సృష్టించింది.. అన్ని షోస్ హౌస్‌ఫుల్‌గా నడుస్తుండటంతో ఈచిత్రం



అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అద్భుతమైన కథాంశం,కథను మన ముందుకు తెచ్చిన విధానంగా అందరినీ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రికార్డులను క్రియేట్ చేస్తుందని మేకర్స్ తెలిపారు. ఓంరౌత్ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని టిసిరీస్, భూషణ్ కుమార్,క్రిషన్ కుమార్, ఓంరౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్‌కు చెందిన రాజేష్‌నాయర్ మరియు యువి క్రియేషన్స్‌పై వంశీ, ప్రమోద్ సంయుక్తంగా నిర్మించారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

## 'తిరగబడర సామీ' ఫస్ట్‌లుక్

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం 'తిరగబడర సామీ' సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మాల్వీ మల్హోత్రా, మన్నా రా చోప్రా కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది.. బ్లాక్‌బస్టర్ దర్శకుడు వివి వినాయక్ తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ ను విడుదల చేశారు. హీరోయిన్, రాజ్‌తరుణ్‌ను ఎత్తుకున్నట్టు ఉన్న ఈపోస్టర్ ఆకట్టు కుంటోంది.. మకరంద్ దేశ్‌పాండేతో పాటు, రఘుబాబు, జాన్ విజయ్, పృధ్వీ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. జెబి సంగీతం అంది స్తున్నారు.



## సంతాన సామర్థ్యాన్ని పెంచే జామ !

పచ్చగా నవనవలాడే జామ పండుని చూసి మనసు పారేసుకోనివారెవరో చెప్పండి. అయితే, ఇది రుచిలోనే కాదు.. పోషకాలను శరీరానికి అందించడంలోనూ మేటే, మరి ఈ పోషకాల ప్రయోజనాలు తెలుసుకుందామా !

- జామపండులో పీచు ఎక్కువ. గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువ. అందువల్లే మనకు ఆకస్మాత్తుగా చక్కెర నిల్వలు పడిపోకుండా చేసి సమతుల్యంగా ఉంచుతుంది. అలాగే రక్తపోటునూ అదుపులో ఉంచుతుంది. ఇందులోని ట్రైగ్లిజరాయిడ్లు చెడు కొవ్వుని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.
- జామలో విటమిన్ సి, లైకోపీన్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. ఇక ఈ పండులో ఉండే



మెగ్నీషియం. శరీరం ఇతర పోషకాలను సరిగా స్వీకరించేలా చేస్తుంది.

- జామ శరీరం నుంచి హానికారక ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపి. శరీరంలో క్యాన్సర్ కణాలు వృద్ధికాకుండా అడ్డుకుంటుంది. బ్రెస్ట్ క్యాన్సర్ నిరోధకంగానూ పనిచేస్తుంది.
- ఫైబర్ ఎక్కువగా ఉండే జామపండు జీర్ణ ప్రక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది. ఇక ఇందులోని ఫోలేట్ సంతాన సామర్థ్యాన్ని పెంచితే. ఫోలిక్ యాసిడ్ గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. ❑








## నాన్నకు ప్రేమతో ..

ఓ నాన్న.. నీ మనస్సే వెన్న, అమృతం కన్న అది ఎంతో మిన్న.. జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణరెడ్డి అన్నట్లు నాన్న గురించి ఎన్ని ఉపమానాలు చెప్పినా అవి తక్కువే. జన్మకు కారకుడై, అభివృద్ధికి బాటలు వేసి అహర్నిశలు కుటుంబానికి అండగా నిలిచే నాన్నను గౌరవించుకోవలనే సంకల్పంతో ఏర్పడించే పితృదినోత్సవం. ప్రతిసంవత్సరం జూన్ మూడో ఆదివారం రోజున ఫాదర్స్‌డే జరుపుకోవటం అనేది సాంప్రదాయంగా మారుతోంది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 52 దేశాలు తండ్రుల గౌరవార్థం ఈ దినోత్సవాన్ని జరుపుతున్నాయి. బాధ్యతకు మారుపేరుగా నిలిచే తండ్రులకు కూడా ఒక రోజును కేటాయించాలని అమెరికాకు చెందిన 'సొనోరాస్మార్ట్‌డాడ్' అనే మహిళ ప్రచారానికి అనుగుణంగా 1910లో మొదటి సారిగా ఫాదర్స్‌డేను జరుపుకున్నారు. దీనికి ఆదరణ పెరిగి 1972 నుంచి ప్రపంచదేశాలు పితృదినోత్సం ఘనంగా జరుపుకుంటున్నాయి. పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుతూ అనునిత్యం వారి అభివృద్ధి గురించే ఆలోచిస్తూ ఉండే తండ్రికి మనం ఏమిచ్చినా రుణం తీరదు. తండ్రి సేవల్ని గుర్తుచేసుకుని ఆయన్ని గౌరవించుకోవడానికి ఈ ఫాదర్స్ డే ఒక అద్భుత అవకాశంగా మలుచుకోవచ్చు. అమ్మ ప్రేమ ప్రత్యక్షమయితే నాన్న ప్రేమ పరోక్షం అని చెప్పవచ్చు. పిల్లల అవసరాలను తీర్చడం కోసం ఎంత కష్టమైనా భరిస్తాడు. పిల్లల కళ్ళలో ఆనందం చూడాలని తహతహలాడతాడు. వాళ్లకి ఒక మంచి జీవితాన్ని అందించాలని ఆశిస్తాడు. వారి సంతోషమే తన ఆనందంగా భావిస్తాడు. అందుకే నాన్నంటే ఒక బలం ఒక బాధ్యత నాన్నంటే అనంత శక్తి, అఖండస్ఫూర్తి. అందుకే ఫామ్ బ్రౌన్ ఈ విధంగా అంటాడు 'తండ్రులు సాధారణమైనవారు. వాళ్ళు ప్రేమ ద్వారా హీరోలు, సాహిసికులు, స్టోరీ టెల్లర్లు, పాటల గాయకులుగా మారతారు.' నాన్నంటే లోకాన్ని చూపించే మార్గదర్శి, తప్పటడుగులు సరిదిద్ది బిడ్డల భవిష్యత్తు కోసం తపన పడే నిస్వార్థపు మనిషి. నాన్నంటే ఒక ధైర్యం.. ఓ భరోసా భద్రత. పైకి గంభీరంగా కనిపించినా మనస్సులో అనంత ప్రేమానురాగార్ని నిక్షిప్తం చేసుకుంటాడు. ఓర్పుకి, సహనానికి, నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం నాన్న.

నాన్న మాటల్లో ప్రేమ, చేష్టల్లో బాధ్యత గోచరిస్తాయి. ఆయన కష్టం అంతా తెర వెనుకే ఉండిపోతుంది. కష్టఫలితం మాత్రం బిడ్డలు ఆనందంగా అనుభవిస్తుంటే అది చూసి నాన్న మనస్సు ఆనందంతో నిండిపోతుంది.

బాల్యం నుంచి మనల్ని పెంచి, పోషించి అభివృద్ధి పథంలో నడిపించిన అమ్మనాన్నల్ని మనం పెద్దయ్యే సరికి వాళ్ళు వృద్ధులవుతారు. వాళ్ల పనులు వాళ్ళు చేసుకోలేనంత బలహీనులవుతారు. వాళ్ల పనులు వాళ్ళు చేసుకోలేనంత బలహీనులవుతారు. అటువంటప్పుడు వాళ్లను కనిపెట్టుకుని ఉండి వారి అవసరాలు తీరుస్తూ వాళ్లకు కష్టం కల్గకుండా చూసుకోవడం మన బాధ్యత ధర్మం అంటాడు శ్రవణకుమారుడు అదే స్ఫూర్తిగా తీసుకుని గాంధీజీ కూడా తన తండ్రి కరంగాంధీని అపురూపంగా చూసుకుంటూ సేవచేశాడు. సమాజంలో తండ్రి పాత్రను గుర్తించేందుకు



ఫాదర్స్ డే జరుపుకోవడం అంటే నాన్నను గౌరవించుకోవడమే. నాన్నల్ని వారి త్యాగాలను స్మరించు కోవడం మనందరి బాధ్యత. పిల్లలను ఎలాంటి లోటూ లేకుండా వారి బాగోగులు చూసే తండ్రుల త్యాగనిరతికి కొలమానాలు లేవు. ఉండవుకూడా. మరి ముసలివారైనా తండ్రులను వృద్ధాశ్రమాల్లో చేర్పించే కొడుకులు రూపు వారు ముసలి వారైన తర్వాత తమ బిడ్డలు తమని కూడా అలానే చూస్తారనే సంగతి గ్రహిస్తే తండ్రుల మనస్సు ఎలా ఉంటుందో బిడ్డలు ఆలోచించాలి. అసలు మన భారతీయ సాంప్రదాయం ప్రకారం, మాతృదేవోభవ, పితృదేవోభవ అంటూ నిత్యం వారిని స్మరించుకోవటం ఆనవాయితీగా వస్తుంది ఆ సాంప్రదాయాన్ని నేటి తరంవారు అర్థం చేసుకుని ఆచరిస్తే ఎంతో మంచిది. తల్లిదండ్రులకు మించిన దైవంలేదని, ప్రపంచానికి నిన్ను పరిచయం చేసింది అమ్మ అయితే, ప్రపంచాన్ని నీకు పరిచయం చేసేది నాన్న అని బిడ్డలు గ్రహించగల్గితే నాన్నలు ఎంతో సంతోషిస్తారు. తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవడం ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలి. తల్లిదండ్రుల రుణం తీర్చడం అసాధ్యం అయినప్పటికి బిడ్డలు కనీసం శ్రద్ధ వహించి వారికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వాలి.

**యస్మాత్పార్థివ దేహః ప్రామర భూద్యేన భగవతా గురుణా** ఎవరివల్ల ఈ భౌతిక శరీరం జన్మించిందో అలాంటి భగవత్ స్వరూపుడు, సర్వజ్ఞుడు అయిన తండ్రికి సహస్రనమస్సులు' అని అర్థం.

**- రేపాక రఘునందన్**

## శిరోజాల ఆరోగ్యానికి స్క్రబ్బింగ్

వేడి చర్మంపైనే కాదు, మాడుపైనా ప్రభావం చూపిస్తుంది. చర్మం పెళుసుబారి చుండ్రు సమస్య మొదలవుతుంది. దురదతోపాటు జుట్టు రాలే సమస్యకు ఇది దారి తీస్తుంది. దీన్ని నిరోధించాలంటే మాడును ఆరోగ్యంగా ఉంచుకోవాలంటున్నారు నిపుణులు.

**కాఫీపొడితో..** తల స్నానానికి అరగంట ముందు గోరువెచ్చని కొబ్బరి నూనెతో తలకు మర్దనా చేసుకోవాలి. చెంచా కాఫీపొడికి రెండు చెంచాల ఆలివ్‌నూనె కలిపిన మిశ్రమాన్ని మాడుకు పట్టించాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి గోరువెచ్చని నీటిని తలపై చిలకరించి ముని వేళ్లతో మృదువుగా రుద్దాలి. దీంతో మాడుపై మృత కణాలు దూరమై, చర్మంలో రక్తప్రసరణ మెరుగవుతుంది. శిరోజాలనూ రాలనివ్వదు.

**దాల్చినచెక్కతో..** చెంచా వంటసోడాలో అరచెంచా దాల్చిన చెక్కపొడి, రెండు చెంచాల ఆలివ్‌నూనె వేసి బాగా కలపాలి. జుట్టును చిన్నచిన్న పాయలుగా విడదీసి మాడుకు మాత్రం పట్టేలా ఈ మిశ్రమాన్ని రాయాలి. అరగంట ఆరనిచ్చి, తలస్నానం చేస్తే మృతకణాలు దూరమవుతాయి. మాడు మృదువుగా మారి, చర్మ రంధ్రాలు శుభ్రపడి శిరోజాలకు తగిన రక్తప్రసరణ జరుగుతుంది. చుండ్రు, దురద వంటి సమస్యలన్నీ మాయమవుతాయి.



**చక్కెరతో..** మూడు చెంచాల చక్కెరకు రెండు చెంచాల కొబ్బరినూనె, రెండు మూడు చుక్కల టీ ట్రీ ఆయిల్ లేదా లావెండర్‌నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మృదువుగా రుద్దాలి. పావుగంట తర్వాత రసాయనాల్లేని షాంపుతో తలస్నానం చేస్తే, మృత కణాలు తొలగి మృదువుగా మారుతుంది. ❑

### చెలి చిట్కా



దుస్తులపై పడే పరిమళాల మరకల్ని తొలగించా లంటే.. ఆప్రాంతంపై వెనిగర్, నీళ్లు కలిపి చల్లండి. కాసేపయ్యాక రుద్ది ఉత్తికితే సరిపోతుంది. ❑

## పచ్చిపులుసు రుచులు

పచ్చి పులుసు క్షణాల్లో వండేయొచ్చు. నూనెలు, మసాలాల గోల ఉండదు. రుచిలో రాజీలేదు. దేని గురించి అనుకుంటున్నారా? తేలిగ్గా చేసుకునే పచ్చిపులుసు గురించి. అలాగని అలుసొద్దండోయ్! వేర్వేరు పదార్థాలతో చేసుకొనే ఈ పచ్చిపులుసులని మీరూ ప్రయత్నించండి..

### పచ్చి మామిడితో..

**కావాల్సినవి :** పచ్చి మామిడికాయలు-2, నీళ్లు-2 కప్పులు, ఉల్లిపాయ-1 , ఎండుమిర్చి-2, పచ్చిమిర్చి-రెండు, నూనె-చెంచా, ఆవాలు-పావు చెంచా, జీలకర్ర-పావు చెంచా, కరివేపాకు-రెండు రెబ్బలు, కొత్తమీర తరుగు-చెంచాన్నర, ఉప్పు-రుచికి తగినంత బెల్లం-2 చెంచాలు.



**తయారీ :** కుక్కర్‌లో మామిడికాయలని తగినన్ని నీళ్లుపోసి మెత్తగా ఉడికించుకోవాలి. చల్లారిన తర్వాత తొక్క టెంక తీసేసి గుజ్జుని వేరుచేసి పెట్టుకోవాలి. స్టౌ వెలిగించి కడాయి పెట్టుకొని నూనెపోసి వేడి చేసుకోవాలి. ఆవాలు, జీలకర్ర చిటపటలాడనివ్వాలి. తర్వాత ఎండుమిర్చి, సన్నగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు, కరివేపాకు వేసి ఒక నిమిషం వేయించి స్టౌ కట్టేయాలి. ఒక గిన్నెలోకి మామిడికాయ గుజ్జు, తగినంత నీరు, ఉప్పు, బెల్లం, ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర తరుగు వేసి కలిపి, దీనికి తాలింపుకలుపుకోవడమే వేడి అన్నంలోకి బాగుంటుంది. పోషకాలపరంగానూ మంచిది.

### పల్లీ పచ్చిపులుసు



**కావాల్సినవి :**పల్లీలు-అరకప్పు, నల్ల నువ్వులు-చెంచా, బెల్లం-చెంచాన్నర, వెలుల్లి రెబ్బలు-నాలుగు, కారం-చెంచాన్నర, పసుపు-అరచెంచా, ధనియాలు పొడి-2 చెంచాలు, చింతపండు గుజ్జు-రెండు చెంచాలు, నీళ్లు 2 కప్పులు, ఉప్పు-రుచికి తగినంత, నూనె-చెంచా, ఉల్లిపాయ-ఒకటి, ఎండు మిరపకాయ-1, ఆవాలు-జీలకర్ర-అరచెంచా, కరివేపాకు-2 రెబ్బలు, కొత్తిమీర తరుగు-చెంచాన్నర.

**తయారీ :** బాణలిలో పల్లీలని తక్కువ మంట మీద బాగా వేయించి చల్లారాక పొట్టు తీసుకోవాలి. వేయించిన పల్లీలు, నువ్వులు, బెల్లం, వెల్లుల్లి, కారం, పసుపు, ధనియాలపొడి అన్నీ కలిపి మిక్సీలో మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసి తగినంత నీరు కలిపి ఒక గిన్నెలోకి తీసుకోవాలి. తర్వాత చింతపండు రసం కూడా కలపాలి. కడాయిలో నూనె వేసి వేడెక్కాక జీలకర్ర, ఆవాలు, ఎండుమిర్చి కరివేపాకు వేసి వేగాక ఉల్లిపాయ ముక్కల్ని వేయించుకోవాలి. ఇందులోకి గ్రైండ్ చేసిన మిశ్రమం, తగినంత ఉప్పువేసి రెండు మూడు నిమిషాలు ఉలికించుకుంటే చాలు చివరిగా కొత్తిమీర తరుగు వేసుకుంటే వేడి అన్నంలోకి పల్లీ పులుసు బాగుంటుంది.

### టొమాటోతో ..

**కావాల్సినవి :** టొమాటోలు-నాలుగు, వెల్లుల్లి రెబ్బలు-ఆరు, ఉల్లిపాయ-ఒకటి, పిచ్చిమిర్చి-2, కొత్తిమీర తరుగు-చెంచాన్నర, ఉడికించిన బంగాళాదుంప-ఒకటి, ఉప్పు-రుచికి తగినంత.

**తయారీ :** టొమాటోలని ఫోర్క్‌తో గుచ్చి గ్రిల్‌పైన ఉంచి స్టౌమీద పెట్టి అన్నివైపులా కాల్చుకోవాలి. ఇలా వెల్లుల్లిరెబ్బలు, ఉల్లిపాయ, పచ్చిమర్చి, ఆలుగడ్డని కూడా కాల్చాలి. ఒక గిన్నెలోకి తీసుకుని బాగా కాలిన నల్లని పొరని చేత్తో తీసుకోవాలి. కొత్తిమీర తరుగుతోపాటు ఒక గిన్నెలోని వీటిని తీసుకుని తగినంత ఉప్పువేసి మెత్తగా మెదుపుకోవాలి. కొద్దిగా నీళ్లు కూడా కలుపుకోవచ్చు. ఈ పచ్చిటొమాటో పులుసుని పకాలీబాత్‌తో అంటే చద్దన్నంతో కలిపి తింటారు. రోటీల్లోకి కూడా బాగుంటుంది. ఆరోగ్యప్రదం కూడా.



### నువ్వులు పచ్చిపులుసు..

**కావాల్సినవి :** నువ్వులు-50గ్రా, పల్లీలు-50గ్రా, జీలకర్ర-అరచెంచా, కరివేపాకు-రెండు రెబ్బలు, పచ్చి మిరపకాయలు-రెండు, ఉల్లిపాయ-ఒకటి, కొత్తిమీర తరుగు-చెంచాన్నర, ఉప్పు-తగినంత, కారం-చెంచా, బెల్లం-చెంచాన్నర, చింతపండు, గుజ్జు-2 చెంచాలు.



**తయారీ :** ముందుగా నువ్వులు, పల్లీలు, జీలకర్రని విడివిడిగా వేయించుకొని అన్నింటినీ కలిపి పొడి చేసుకోవాలి. ఈ పొడిలో కావలసినంత చింతపండు గుజ్జు వేసుకుని, కావాల్సిన పరిమాణంలో నీళ్ల కలుపుకోవాలి. సన్నగా తరిగిన పచ్చిమిర్చి, ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర, ఉప్పు, బెల్లం వేసుకుంటే నువ్వుల పచ్చిపులుసు సిద్ధం. నోటికి రుచిగా చాలా బాగుంటుంది.

### వంకాయతో..

**కావాల్సినవి :** నూనె-2 చెంచాలు, వంకాయలు-రెండు, పచ్చిమిర్చి-4, నీళ్లు-తగినన్ని, ఆవాలు-అరచెంచా, జీలకర్ర-అరచెంచా, కరివేపాకు-రెబ్బ, పసుపు-పావుచెంచా, చింతపండు రసి-కప్పు, నువ్వులు -చెంచా, ఉల్లిపాయ-1, ఉప్పు-రుఇకి తగినంత.

**తయారీ :** వంకాయలని కాల్చడానికి గ్రిల్‌లాంటిదాన్ని తీసుకోవాలి. వంకాయలకి కొద్దిగా నూనెరాసి, పచ్చిమిర్చి కూడా తీసుకుని గ్రిల్‌పై ఉంచి అన్ని వైపులా కాల్చుకోవాలి. ఇవి చల్లారాక పొట్టు తీసేసి మెత్తగా మెదిపి పెట్టుకోవాలి. బాణలిలో కొద్దిగా నూనె పోసి వేడెక్కాక ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, పసుపు వేసి స్టౌ కట్టేయాలి. ఒక గిన్నెలో చింతపండు రసం, తగినన్ని నీళ్ళు, మెదిపిన వంకాయ, పచ్చిమిర్చి మిశ్రమం, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు వేసి కలిపి చివరిగా తాలింపు వేసి కలుపుకోవాలి. నువ్వులను వేయించి, చల్లారాక పొడికొట్టి దాన్ని పచ్చి పులుసులో వేసి కలపాలి. ఈ వంకాయ పచ్చిపులుసు అన్నంలోకి బాగుంటుంది. ❑



## ఇతరులకు మేలు చేద్దాం

'యెహోవా, నీ గుడారములో అతిథిగా ఉండదగిన వాడెవడు? నీ పరిశుద్ధ పర్వతముమీద నివసింపదగినవాడెవడు?' యథార్థమైన ప్రవర్తన గలిగి నీతి ననుసరించుచు హృదయపూర్వకముగా నిజము పలుకువాడే. అట్టివాడు నాలుకతో కొండెములాడడు, తన చెలికానికి కీడు చేయడు, తన పొరుగువానిమీద నింద మోపడు' (కీర్తన 15:1,2). ఈ కీర్తన దావీదు మహారాజు రాశాడు. ఇందులో మనం నేర్చుకోవాల్సినవి, తెలుసుకోవాల్సినవి చాలా ఉన్నాయి. అసలు దేవుడి సన్నిధిలో ఎవరు ఉండగలరు? ఆయనను ఎవరు సేవించగలరు? నీతి, నిజాయితీ అనేవి చాలా ముఖ్యం. మన స్వనీతిని పెంచుకోవడం కాదు, ఎదుటివారికి కీడు చేయకుండా చూసుకోవడం కూడా ముఖ్యమైనదే. మొదట మన ప్రవర్తన నిజాయితీగా ఉండాలి. నటించే భక్తిజీవితం మనకుండకూడదు.



అంతేకాదు అబద్దాలు చెప్పకూడదు, మన పొరుగువారికి కీడు చేయకూడదు. వారిపై లేనిపోని నిందల్ని మోపకూడదు. లంచాలు అసలు తీసుకోకూడదు. ఈవిధంగా జీవించేవారు ఎన్నడు కదల్చబడరని దావీదు తన అనుభవాని న్న చెబుతున్నాడు. అవును దేవుడు ప్రేమ అయి ఉన్నాడు. ప్రేమ ఎప్పుడూ ఇతరులను ప్రేమిస్తూనే ఉంటుంది. వారికి కీడు చేయాలని అనుకోదు. మనల్ని ప్రేమించే వారినే మనం ప్రేమిస్తాం. కానీ మనల్ని ద్వేషించేవారిని ప్రేమించడం చాలా కష్టం. అదే యేసుక్రీస్తు తనని ద్వేషించేవారిని సైతం ప్రేమించి, పరలోకరాజ్యం, మారమనసు గురించి ప్రకటించాడు. తనను వదిలేసి పారిపోయిన 11మంది శిష్యులను ప్రభువు ప్రేమించి, తాను పునరుత్థానం అయిన తర్వాత వారికి ప్రత్యక్షమై, వారికి ప్రేమతో కౌన్సెలింగ్ ఇచ్చి, తన మహిమగల సువార్తను బోధించే ధన్యతను ఇచ్చాడు. ఆ సువార్తే నేడు మన వరకు వచ్చి, దేవాదిదేవుడైన యేసుక్రీస్తును ఆరాధించే గొప్ప ధన్యత మనకు లభించింది. కాబట్టి మనం దేవుడి మందిరంలో, ఆయన గుడారంలో ఎప్పుడు నివసించగలం అంటే నీతి, నిజాయితీని అనుసరిస్తూ, ఇతరులకు కీడు చేయకుండా ఉన్నప్పుడు మాత్రమే సుమా! చేతనైతే ప్రతివారికీ మేలు చేద్దాం. లేకపోతే మౌనంగా ఉందాం. దేవుడు మనల్ని మనం చేసింది ఏమిటి అని అడుగుతాడే తప్ప, ఎందుకు చేయలేదని అడగడు. కాబట్టి మనం జీవించే ఈ కొద్ది జీవితం ప్రభువు కోసం జీవిద్దాం.

అంతర్వాణి

**-పి.వాణిపుష్ప**

## ఏ బ్యాగు ఎంచుకుందాం..

ఒకప్పుడు హ్యాండ్ బ్యాగ్ అంటే.. అలంకరణలో ఓ భాగం. ఇప్పుడు గడపదాటి బయటికెళ్లే ప్రతి అమ్మాయి నిత్యావసరం. అందుకే ఇది ట్రెండీగా ఉండాల నుకుంటోంది ఈ తరం. అయితే. దీన్ని సౌకర్యంగానూ ఎంఛుకోవాలంటారు నిపుణులు. అదెలాగంటే..

- బ్యాగుని ఎంచుకునేటప్పుడు కంటికింపుగా కనిపించడమే కాదు దాని నాణ్యతా చూసుకోవాలి. మీ అవసరాన్నీ దృష్టిలో పెట్టుకుని ఎంచుకోవాలి.



- అందరికీ ఒకే తరహా బ్యాగులు నప్పకపోవచ్చు. మీ శరీరాకృతికి సరిపోయే రకాన్ని ఎంచుకోవడం మేలు. ఉదాహరణకు మీరు సన్నగా, పొడవుగా ఉంటే పెద్ద పెద్ద స్ట్రాప్‌లు, స్లింగ్ రకాల జోలికి పోవద్దు. టోటే, బెర్యుడా హోబో, క్లచ్ రకాలు బాగుంటాయి.
- ఎత్తు తక్కువగా ఉన్నవారికి ఓవర్ సైజ్ బ్యాగులు అంతగా నప్పవు. మీడియం రకాల్ని ఎంచుకోవాలి. సాచెల్, టోటే, క్రాస్‌బాడీ రకాలు నప్పుతాయి. ❑

# టీమ్ బంగ్లాదేశ్ ప్రపంచ రికార్డు



## 546 పరుగులతో అఫ్ఘానిస్థాన్ ఓటమి

**ఢాకా:** టెస్టుక్రికెట్‌లో బంగ్లాదేశ్‌ప్రపంచ రికార్డుసృష్టించింది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో ఏకంగా 546 పరుగుల తేడాతో విజయం సాధించింది. 21వ శతాబ్దంలో టెస్టుక్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగుల తేడాతోగెలిచిన జట్టుగాప్రపంచ రికార్డు సృష్టించింది. ఓవరాల్‌గా చూసుకుంటే ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ 675 పరుగుల తేడాతో 1928లో విజయంసాధించి అగ్రస్థానంలో ఉండ గా ఇంగ్లండ్‌పై ఆసీస్ 562 పరుగుల తేడాతో 1934లో గెలిచి రెండోస్థానంలో నిలిచింది. ఇక బంగ్లాదేశ్ ఆఫ్ఘన్ మ్యాచ్‌పరంగాచూస్తే తొలి ఇన్నింగ్స్‌లో ఆరుపరుగులకే మొదటి వికెట్ నష్టపోయిన బంగ్లాదేశ్, నజ్ముల్‌హుస్సేన్ షాంటో 146పరుగులుచేసాడు. ఆతడికి తోడుగా మహ్మదుల్లా హసన్ 76, ముష్ఫీకర్ రహీమ్ 47, హసన్‌మిరాజ్ 48 పరుగులతో రాణించడంతో జట్టు 382 పరుగులుచేసింది. బంగ్లా బౌలర్ల ధాటికి ఆఫ్ఘనిస్తాన్ 146 పరుగులకే కుప్పకూలింది. అఫ్సర్ జాజయ్ 36 టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 236 పరుగుల ఆధిక్యం సంపాదించిన బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లోను భారీస్కోరుచేసింది. నజ్ముల్ హుస్సేన్ వాంటో 124 మరోసారి శతకంతో విరుచుకుపడ్డాడు. మోమినుల్ హక్ 121పరుగులతో సెంచరీ చేయడంతో 425/4 వద్ద బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే కుప్పకూలిన ఆఫ్ఘనిస్తాన్ రెండో ఇన్నింగ్స్‌లో అంతకంటే తక్కువ స్కోరుకే చేతులెత్తేసింది. తస్కిన్ అహ్మద్ 4/37, షారిపుల్ ఇస్లాం 3/28 చెలరేగడంతో ఆఫ్ఘన్ జట్టు 115పరుగులకే కుప్పకూలింది. దీనితో బంగ్లాదేశ్ రికార్డు స్థాయి విజయం సొంతంచేసుకోగలిగింది.

## ఫైనల్స్‌కు దూసుకువెళ్లిన

# సాత్విక్‌చిరాగ్ జోడీ



**జకార్తా:** ఇండోనేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీలో సాత్విక్‌చిరాగ్ జోడీ సంచలన ఆటతో ఫైనల్‌కు దూసుకువెళ్లింది. పురుషుల డబుల్స్‌లో హోరాహోరీగా సాగిన సెమీస్‌లో ఎంహెచ్ కాంగ్ ఎస్‌జే సియో(దక్షిణకొరియా) జోడీపై 17-21, 21-19,21-18 తేడాతో గెలిచి టైటిల్ పోరుకు అర్హత సాధించారు. ఈక్రమంలో సూపర్ 1000 టోర్నమెంట్‌ఫైనల్‌కు చేరిన మొదటి భారత జోడీగా రికార్డు సృష్టించారు. శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో సాత్విక్ చిరాగ్ జోడీ 21-13, 21-13 తేడాతో టాప్‌సీడ్ ఇండోనేసియా జోడీ ఫజర్ ఆల్ఫియాన్, మహ్మద్‌రియాన్‌లపై విజయం సాధించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిరాశపరిచాడు. టాప్ సీడ్ అక్సెలెన్స (డెన్మార్క)తో జరిగిన సెమీస్‌లో 21-15, 21-15 తేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించాడు. అక్సెల్సెన్ ఫైనల్‌లో లీషిపెంగ్(చైనా)లేదా ఇండోనేసియాకు చెందిన సినిసుకా గింటింగ్‌తో తలపడతారు.

# నేను కెప్టెన్ అయి ఉంటే డిక్లేర్‌చేయను

## ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో బజ్‌బాల్ వ్యూహం అమలుచేస్తూ ధనాధన్ బ్యాటింగ్‌తో తొలిరోజే తొలి ఇన్నింగ్స్‌ను 393/8వద్ద ఇంగ్లండ్ డిక్లేర్‌చేసింది. అయితే కెప్టెన్ బెన్‌స్టోక్స్ తీసుకున్న నిర్ణయాన్ని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ తప్పుపట్టాడు. నేను కెప్టెన్ అయి ఉంటే డిక్లేర్‌చేసేవాడిని కాదని, ఏంజరుగుతుందో మీకు తెలియదు. ఇంతకుముందు ఏజట్టుచేయని సాహసాన్ని చేయడానికి ఇంగ్లండ్ ప్రయత్నిస్తోందని, నేను కెప్టెన్‌గా ఉంటే జోరూట్‌క్రీజులో ఉన్నం దున జట్టుకు మరిన్ని పరుగులు కావాలని భావించేవాడినని అన్నాడు. బెన్‌స్టోక్స్ నిర్ణయం చాలామంది క్రికెట్‌పండితులను షాక్‌కు గురిచేసినప్పటికీ తనకు మాత్రం ఎలాంటి ఆశ్చర్యం లేదన్నాడు. అలాగే మాజీ కెప్టెన్‌కెవిన్‌పీటర్సన్‌కూడా స్టోక్స్ నిర్ణ యాన్నితప్పుపట్టాడు. పిచ్‌కండిషన్ బ్యాటింగ్‌కుఇంకా అను కూలంగా మారుతుందన్నాడు. తొలిరోజు ఆటలో అలిసిపోయిన ఆసీస్ ఆటగాళ్లను బ్యాటింగ్‌కు ఆహ్వానించి వికెట్ తీయాలన్న ఆలోచనతో ఇంగ్లండ్ డిక్లేర్‌చేసింది. అయితే బ్యాడ్‌లైట్‌కారణంగా నాలుగు ఓవర్ల ఆటకే సాధ్యం కావడంతో ఆసీస్ 14/0తో తొలిరోజు ఆటను ముగించింది. రెండోరోజు ఆట ప్రారంభంలోనే డేవిడ్ వార్నర్ తొమ్మిదిపరుగులు,మార్నస్ లబుషేన్‌పరుగులు లేకుండానే ఔట్‌అయ్యారు. స్టువర్ట్‌బ్రాడ్ దెబ్బకు మార్నస్ లబుషేన్ గోల్డెన్ డకౌట్ కాగా వార్నర్ 18వ సారి ఆతని బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

# అహ్మదాబాద్ మ్యాచ్‌పై మీకేమిటి అభ్యంతరం?

## పిసిబి ఛైర్మన్‌పై షాహిద్ ఆఫ్రిదీ ఫైర్

**కరాచి:** వన్డేప్రపంచకప్‌కోసం తమ ప్రభుత్వం అనుమతిస్తేనే భారత్‌కువెళతామని పాక్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్‌నజంసేథి ప్రకటించాడు. అలాగే అహ్మదాబాద్‌లో ఆడతామోలేదో కూడా ఇప్పుడే చెప్పలేమ న్నాడు. అక్టోబరు15న ప్రపంచకప్‌లో భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌ఉంది. ఈక్రమంలో పిసిబి తీరుపై పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిది తీవ్ర అసహనం వ్యక్తంచేసాడు. అహ్మదాబాద్ పిచ్‌పై ఎందుకు ఆడ కూడదని అనుకుంటున్నారో మీరు చెపుతారా అదేమైనా నిప్పులు కురిపిస్తుందా లేకపోతే వేటాడుతుందా మీరువెళ్లి అక్కడ ఆడాలి విజయంసాధించాలి ఇవి మీరు ఊహించిన సవాళ్లు అయితే అక్కడికి వెళ్లి అద్భుతమైన విజయంసాధించి వాటిని అధిగమించాలి. భారత్‌ను వారి సొంతమైదానంలో ఓడించడానికి వచ్చిన అవకాశా లపై పిసిబి దృష్టిపెట్టాలి. అంతేకానీ వెనకడుగు వేయకూడదన్నాడు.




## యాషెస్ సిరీస్‌లో తొలిరోజే

# ఇంగ్లండ్ ఇన్నింగ్స్ డిక్లేర్!

**లండన్:** ఇంగ్లండ్‌క్రికెట్ టీమ్ టెస్టుల్లో బజ్‌బాల్ అంటూ తెగ హడావిడిచేస్తోంది. ఈ వైఖరితో ఆజట్టు చాలా మ ఆ్యచ్‌ల్లో గెలిచి భారీ విజయం సాధించింది. తాజాగా ఆజట్టు యాషెస్‌సిరీస్ తొలిటెస్టులోనూ బజ్‌బాల్ ఫార్ములానే ఉపయోగించి తొలి ఇన్నింగ్స్‌ను తొలిరోజే డిక్లేర్‌చేసి సాహసనిర్ణయం ప్రకటించింది. ఈ ఇనర్ణయం ఇంగ్లండ్‌కు మరో విజయం సాధించి పెడుతుందో లేక ఆజట్టు కొంపముంచుతుందో తేలాలంటే మరికొద్ది గంటలు వేచిచూడాల్సిందే. లంచ్ విరామం సమయానికి 78/3తో ఉన్న ఇంగ్లండ్ వైపై ఆట మొగ్గుఉతన్నా మరికొంది గంటలు గడచేవరకూ ఏమి చెప్పలేనిపరిస్థితి ఏర్పడింది. లంచ్ తర్వాత ఆసీస్ గేర్‌మార్చి వేగంగాపరుగులుసాధిస్తుండటంతో మ్యాచ్‌ఫలితం ఎలా ఉండబోతున్నదోనని అభిమానులు ఆతృతగా వెయిట్‌చేస్తున్నారు. 45 ఓవర్లుముగిసేసమయానికి ఆసీస్ మూడు వికెట్లు కోల్పోయి 148 పరుగులవద్ద ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. ఉస్మాన్‌ఖ్వాజా 66, ట్రావిస్ హెడ్ 50 పరుగులతోక్రీజ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఆసీస్ ఇంకా 245 పరుగులు వెనకంజలో ఉంది. ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి తొలతుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ జోరూట్ 118 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. జాక్‌క్రాలే 61, బెయిర్‌స్టో 78 పరుగులతోరాణించారు. 393/8 పరుగులవద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయోన్ నాలుగుహేజిల్ వుడ్ రెండు, బోలండ్, గ్రీన్ తలో వికెట్‌తీసారు. అనంతరం తొలిరోజే తొలి ఇన్నింగ్స్‌ప్రారంభించిన ఆసీస్ ఆటముగిసేసమయానికి వికెట్‌నష్టపోకుండా 14పరుగులుచేసింది.

# ఆసియా కప్ టోర్నీపై ప్రోమో విడియో విడుదల!




**దుబాయ్:** ఆసియాకప్ 2023నిర్వహణకు మొత్తం సిద్ధం అయింది. ఆగస్టు 31నుంచి సెప్టెంబరు 17వరకూ ఆసియకప్ జరుగుతుంది. ఆరుదేశాలు పాల్గొనే ఈమినీ టోర్నీకి పాకిస్థాన్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి.పాకిస్థాన్‌లో నాలుగు మ్యాచ్‌లు, శ్రీలంకలో తొమ్మిదిమ్యాయచ్‌లు చొప్పున హైబ్రిడ్‌మోడల్‌లో ఆసియా క్రికెట్‌మండలి నిర్వహిస్తోంది. టోర్నీ ప్రసారహక్కులు స్టార్‌స్పోర్ట్స్‌కు దక్కాఇ. ఆసియాకప్ థీమ్‌ను వివరిస్తూ ఇక విడియోప్రోమోనుకూడా ఎసిసి విడుదల చేసింది. ఈ ప్రోమో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. టీమిండియా ప్రయాణంతోపాటు ఆసియా దేశాల మినీ టోర్నీగురించి విడియోలో వివరించింది. ప్రపంచకప్‌కంటే ముందుజరిగే ఆసియాకప్‌ను కొట్టండి అంటూ భారత జట్టునుప్రోత్సహించింది. భారత్ పాకిస్థాన్ జట్లమధ్య పోరు ఆసక్తికరంగా ఉంటుందని ఎంజాయ్‌చేయండంటూ విడియోలో తెరవెనుక ఆడియోతో విడియోను ముగించింది.

# నేపాల్ సుంకంతో భారత్ దిగుమతులు నిలిపివేత



**న్యూఢిల్లీ, జూన్ 17:** పొరుగు దేశం నేపాల్ ప్రభుత్వం తీసు కున్న ఓ నిర్ణయం అక్కడి వ్యాపారుల ఆగ్రహానికి కారణమైంది. దిగుమతులపై 13శాతం విలువ ఆధారిత పన్ను విధిస్తూ సర్కారు తీర్మానించింది. దీంతో భారత్ నుంచి ఉల్లి పాయలు, బంగాళ దుం పలు, ఇతర కూరగాయల దిగుమతులు నిలిపి వేస్తున్న ట్లు నేపాల్ ట్రేడర్స్ తెలి పారు. నేపాల్ ప్రభుత్వ చర్యను అక్కడి ప్రతిపక్షాలు విమర్శించాయి. తక్కువ ఆదాయ వర్గాల ఆహార భద్రతను ఇది ప్రశ్నార్థకంగా మార్చిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికే భారీగా పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో తీవ్రంగా దెబ్బ తిన్న ప్రజల వేదనను ఈ చర్య మరింత పెంచు తుందని వాదిస్తున్నారు. మే 29న పార్లమెంటులో ఇందుకు సంబంధించి బిల్లు ప్రవేశపెట్టడంతో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆర్థిక మంత్రి ప్రకాశ్ శరణ్ మహత్ ఈ చర్యను సమర్థించారు. స్థానిక రైతులను ఆదుకోవ డానికి, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతేడాది భారత్ నుంచి దాదాపు 1,74,000 టన్నుల ఉల్లిపాయలను నేపాల్ దిగుమతి చేసుకుంది. స్థానిక డిమాండ్‌లో 60శాతం బంగాళా దుంపలను అక్కడే పండిస్తుండగా, మిగిలినవి భారత్ నుంచి దిగుమతి చేసుకుం టోంది.

# భారతీయ ఐటి సంస్థలకు జెపి మోర్గాన్ రివర్స్ రేటింగ్




**ముంబై, జూన్ 17:** ఐటి రంగంలో వెలుగొందుతున్న భారతీయ దిగ్గజ కంపెనీలు అతి త్వరలో గడ్డు పరిస్థితిని ఎదుర్కోబోతున్నాయని విశ్లేషణలు వెలువడుతున్నాయి. గ్లోబల్ ఎకానమీలో మందగమనం వల్ల కొత్త వ్యాపారాలను చేజిక్కించుకోవడంలో ఇండియన్ ఐటి సేవల కంపెనీలకు ఎదురుదెబ్బ తప్పదంటూ షాక్ ఇచ్చింది. భారతీయ ఐటి సేవల కంపెనీలకు తగ్గుతున్న డిమాండ్ కారణంగా, జూన్‌లో ఆయా సంస్థలపై ప్రతికూల అభిప్రాయాన్ని కొనసాగించాలని అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ నిర్ణయించింది. తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రాజెక్టులను కస్టమర్లు పునఃప్రారంభించేందుకు చాలా తక్కువ అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. తద్వారా రాబోయే 9నెలల్లో వృద్ధిని ఆశించడం కష్టమేనని వెల్లడించింది. జెపి మోర్గాన్ ప్రతికూల వాచ్ లిస్ట్‌లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, ఎంఫసిస్‌లు ఉన్నాయి. అందువల్ల 2024 మొదటి త్రైమాసికంలో ఈ 3 కంపెనీల ఆదాయాలు, మార్జిన్లు పెట్టుబడిదారులను నిరాశపరుస్తాయని భావిస్తున్నారు. టిసిఎస్ 3శాతం, ఇన్ఫోసిస్ మరియు ఎంఫసిస్ 4శాతం మేర రాబడి కోల్పోవచ్చని అంచనా. దీనిని బట్టి చూస్తే రాబోయే 9 నెలల వరకు ఐటి ఉద్యోగార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అర్థం చేసుకోవాలి. ఆయా కంపెనీల వ్యాపారం మందకొడిగా సాగుతున్న వేళ ఖర్చులను తగ్గించుకోవడానికి అవి ప్రయత్నిస్తాయి.

# మణప్పురం ఫైనాన్స్‌కు ఆర్‌బిఐ రూ.20 లక్షల పెనాల్టీ

MANAPPURAM FINANCE LIMITED Make Life Easy

**న్యూఢిల్లీ, జూన్ 17:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మణప్పురం ఫైనాన్స్‌కు షాకి చ్చింది. మణప్పురం ఫైనాన్స్‌కు భారీ జరిమానా విధించింది. ప్రజలకు రుణా లు అందించేందుకు ఈ సంస్థ పని చేస్తోంది. నిబంధనలను ఉల్లంఘించినందుకు రిజర్వ్ బ్యాంకు ఈ జరిమానా విధించింది. గోల్డ్ లోన్ కంపెనీకి రెగ్యులేటరీ సమ్మతి లోపాల కారణంగా మణప్పురం ఫైనాన్స్‌పై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.20 లక్షల జరిమానా విధించింది. ఎన్‌బిఎఫ్‌సి నిబంధనలలోని కొన్ని నిబంధన లను పాటించనందుకు ఆర్‌బిఐ రూ.20 లక్షల జరిమానా విధిం చింది. ఈ సందర్భంగా ఎలాంటి లావాదేవీలను ప్రభావితం చేయకూడదని రిజర్వ్ బ్యాంకు స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంకు మార్చి 2021లో మణప్పురం ఫైనాన్స్ తనిఖీని నిర్వహించింది. దీని తర్వాత కంపెనీ స్థితిగతులపై పూర్తి నివేదికను రూపొందించి ఆదేశాలు ఇచ్చారు. ఈ తనిఖీ లో కంపెనీనిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించిం ది. దీని కారణంగా సెంట్రల్‌బ్యాంకు కంపెనీపై జరి మానా విధించింది. అదే సమయంలో 90 రోజుల కుపైగా బకాయి ఉన్న గోల్డ్‌లోన్ ఖాతాను వేరు చేయాలని కంపెనీకి ఆర్‌బిఐ స్పష్టం చేసింది. 2011 నుంచి కొన్ని ఖాతాలల్లోని మొత్తానికి తప్పనిసరి రుణ నిర్వహణను కూడా కంపెనీ నిర్ధారించ లేదని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. దీనితోపాటు రిజర్వ్ బ్యాంకు అనేక ఇతర సమస్యలనుగుర్తించింది. దీనిపై కంపెనీ సరైన సమాధానం ఇవ్వక పోవడంతో ఈచర్య తీసుకున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. భారతీయ రిజర్వ్ బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీల ఆర్థిక పరిస్థితిని, నిబంధనల ఉల్లంఘనలను ఎప్పటి కప్పుడు తనిఖీచేస్తూనే ఉంటుంది. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థ ల్లో ఏదైనా సమస్యను గుర్తిస్తే, జరిమానా లేదా నిషేధానికి సంబంధించిన చర్య తీసు కునే అధికారం ఆర్‌బిఐకి ఉంది.

# బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులపై సిబిఐ వేటు

వాణిజ్యం

**న్యూఢిల్లీ, జూన్ 17:** ప్రభుత్వ రంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్‌ను మోసం చేసినందుకు బిఎస్‌ఎన్‌ఎల్ మాజీ జనరల్ మేనేజర్ సహా 21 మంది అధికారులపై సిబిఐ ఇటీవల ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ఈ నేపథ్యంలో అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, హర్యానాలోని నిందితుల కార్యా లయాలు, నివాసాలతో పాటు 25 చోట్ల సిబిఐ సోదాలు నిర్వహిం చిందని అధికారులు తెలిపారు. బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులు ఒక కాంట్రాక్టర్‌తో కలిసి కుట్ర పన్ని సంస్థను మోసం చేయాలని చూసి నట్లు సిబిఐ ప్రాథమిక ఆరోపణ. జోర్హాట్, సిబ్‌సాగర్, గౌహతి, ఇతర ప్రాంతా లలో మాజీ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌తో సహా బిఎస్‌ఎన్‌ఎల్ అస్సాంసర్కిల్ అధికారులపై సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది.

# అదానీ చేతికి ట్రైన్‌మ్యాన్

**న్యూఢిల్లీ, జూన్ 17:** ఆన్‌లైన్ ట్రైన్ బుకింగ్, ఇన్ఫర్మేషన్ పోర్టల్ ట్రైన్‌మ్యాన్‌ను అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కు చెందిన అనుబంధ సంస్థ అదానీ డిజిటల్ ల్యాబ్స్ ఈ స్టార్టప్‌ను దక్కించు కుంది. ఈ మేరకు అదానీ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 100శాతం వాటా కొనుగోలుకు షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు తెలిపింది. అయితే ఎంతకు కొనుగోలు చేసిందీ వెల్లడించలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.